WWW.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం, ఏప్రిల్ 6, 2025 | సంపుటి - 21 | సంచిక 199 | వెల - 7 | పేజీలు -12 + 8

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam


మోదీకి శ్రీలంక అత్యున్నత

## పురస్కారం

మిత్ర విభూషణ్ ఇచ్చి సత్కరించిన అనుర కుమార దిసనాయకే




2

TV3 CHANNEL

## సమసమాజ దార్శనికుడు బాబుజగ్జీవన్‌రామ్

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

## నేటి భద్రాద్రి కళ్యాణోత్సవానికి సర్వం సిద్ధం



శ్రీరామం

ఉత్సాహం మధ్య కళ్యాణోత్సవాలు

# సర్వ శ్రేయస్కరం

శ్రీరామనవమి పండుగ రోజే సీతారామ కళ్యాణం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. భద్రాచలంలో ప్రత్యేకంగా కళ్యాణం జరగడం ఆనవాయితీగా వస్తోంది. కడప జిల్లా ఒంటిమిట్ట, రామ తీర్థంలో కూడా కళ్యాణాలు జరుగబోతున్నాయి. శ్రీరామనవమి తొమ్మిది రోజుల పండుగగా కొందరు జరుపుకొంటారు. కొంతమంది పాడ్యమి నుంచి శ్రీరామనవమి వరకూ మరికొంత మంది శ్రీరామనవమి నుంచి వరుసగా తొమ్మిది రోజులు జరపటం కూడా కనిపిస్తుంది. నవమి ఉత్సవాల సందర్భంగా పెద్ద పెద్ద పందిళ్లు వేసి సీతారాముల కళ్యాణాన్ని శాస్త్రబద్ధంగా జరిపించి ఎంతో వైభవంగా అనేక ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలను పట్టణాలు, నగరాలలో, పల్లెల్లో కూడా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.

- సీతారామ కళ్యాణోత్సవ వేడుకలు
- పర్ణశాల రాముడి వనవాస క్షేత్రం
- ఆనాటి ఆనవాళ్లపై ప్రజల్లో నమ్మకం

**భద్రాచలం, (నినాదం):** శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా భద్రాద్రిలో శ్రీరామనవమి వేడుకలకు సర్వం సిద్ధం అయ్యింది. ఇక్కడ ఆదివారం జరిగే కళ్యాణోత్సవానికి ప్రముఖులు హాజరువుతన్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రం భద్రాచలం రాముల వారి ఆలయంలో వసంత పక్ష ప్రయుక్త శ్రీ రామ నవమి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. గురువారం గరుడ ధ్వజ పట లేఖనం కార్యక్రమంతో ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు గరుడ ధ్వజ పటావిష్కరణ చేసారు. అనంతరం గరుడ ధ్వజాధివాసం

వివరాలు 2లో..

శ్రీరామనవమి వేడుకలకు

## అయోధ్య ముస్తాబు



- నేడు బాలరాముడికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు
- నాలుగు నిమిషాలపాటు బాల రాముడికి సూర్య తిలకం

శ్రీరామ నవమి వేడుకలకు ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య ముస్తాబవుతోంది. అక్కడ నూతనంగా నిర్మించిన రామ మందిరాన్ని ఆలయ అధికారులు సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఆదివారం నవమి సందర్భంగా ఆలయంలో బాల రాముడికి ప్రత్యేకంగా అభిషేకాలు, పూజలు నిర్వహించనున్నారు.

ఈసారి ఎంఐఎం కోటలు

## బద్దలు కొడతాం

- అభివృద్ధిని కాంక్షించే వారు బీజేపీకి ఓటెయ్యండి
- ఎంఐఎంను పెంచిపోషించిన కాంగ్రెస్, బీఆర్ఎస్
- బీజేపీ అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



వివరాలు 2లో..

క్రికెట్ ఆడుతూ

## కుప్పకూలిన విద్యార్థి

మేడ్చల్ సీఎంఆర్ కాలేజ్‌లో ఘటన




**హైదరాబాద్, (నినాదం):** "హార్ట్ ఎటాక్" ఒకప్పుడు వయస్సు మళ్లిన వారికే ఎక్కువగా వచ్చేది..కానీ ఇటీవల కాలంలో వయస్సుతో సంబంధం లేకుండా..పిల్లల నుంచి పెద్దల వరకు

హెచ్‌ఆర్‌సీ, లోకాయుక్త, సమాచార

# కమిషన్‌ల ఎంపిక


సిఎం రేవంత్ అధ్యక్షతన కీలక భేటీ - విపక్ష నేత కెసిఆర్ గైర్హాజరు



2లో..

**హైదరాబాద్, (నినాదం):** హెచ్‌ఆర్‌సీ, లోకాయుక్త, సమాచార కమిషన్ సెలెక్షన్ కమిటీ శనివారం సమావేశమైంది. సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరుగుతున్న ఈ సమావేశంలో కమిషన్ల నియామకంపై చర్చించారు. ప్రతిపక్షనేతగా ఉన్న మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మాత్రం సమావేశానికి డుమ్మాకొట్టారు. చర్చించి ప్రతిపాదించిన పేర్లను రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు తెలంగాణ ప్రభుత్వం పంపనుంది. ఇక ప్రధాన సమాచార కమిషనర్ రేసులో సీఎస్ శాంతి కుమారి ఉన్నట్లు తెలుస్తోంది. అందుకోసం సీఎస్‌గా శాంతి కుమారి

మాజీ ఉప ప్రధాన మంత్రి డా.బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతిని పురస్కరించుకొని సిఎం రేవంత్ తదితరులు ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు. ఆయన సేవలను కొనియాడారు. బషీర్ బాగ్‌లోని ఆయన విగ్రహానికి ముఖ్యమంత్రి నివాళులర్పించారు. అలాగే డిప్యూటీ సీఎం భట్టి , వేం నరేందర్ రెడ్డి, ఎంపీ మల్లు రవి, తదితరులు నివాళి అర్పించారు.



బాబూ జగ్జీవన్ రామ్‌కు ఘనంగా నివాళి...

పారిశ్రామికవేత్తలను

## తయారు చేస్తాం

- కొత్తగా 20 వేల జీవనోపాధి యూనిట్ల ఏర్పాటు
- మెప్మా వెబ్ సైట్, మొబైల్ యాప్ ప్రారంభించిన మంత్రి




2

## మైనార్టీలపై గాంధీలది కపట ప్రేమ

- వక్ఫ్ చట్టం సందర్భంగా నోరుమెదపని రాహుల్
- సభకు ఎందుకు రాలేదో ప్రియాంక చెప్పాలి
- బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత విమర్శలు



2

## కాంగ్రెస్, బిఆర్ఎస్‌లది ఫెవికాల్ బంధం

- అనేక సందర్భాల్లో బట్టబయలైన దోస్తీ
- బిజెపి ఎంపి లక్ష్మణ్



2

**హైదరాబాద్, (నినాదం):** తెలంగాణలో బీజేపీ ఒక్కటే ప్రజా సమస్యలపై పోరాటం చేస్తోందని, మిగతా పార్టీ లన్నీ కాంగ్రెస్‌తో చేతులు కలిపాయని బీజేపీ ఎంపీ డాక్టర్ లక్ష్మణ్ అన్నారు. పార్లమెంట్ వేదికగా ఆయా పార్టీల బంధం బయటపడిరదని ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్

హెపాటైటిస్

## పరీక్షల నిర్ధారణ

205మందికి పాజిటివ్ రిజల్ట్స్



వివరాలు 2లో..

పిఠాపురం నియోజకవర్గంలో

## వేడెక్కిన వాతావరణం

- టీడీపీ, జనసేన కార్యకర్తల పోటాపోటీ నినాదాలు
- ఒకానొక సమయంలో నాగబాబును అడ్డగించిన టీడీపీ కార్యకర్తలు



మంచి నాయకుడితో

# రాష్ట్రం అభివృద్ధి

**అమరావతి (నినాదం):** మంచి చేసే నాయకుడు ఉంటే ఆ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఎపి ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. రాష్ట్రాభివృద్ధికి ఎప్పటి కప్పుడు కొత్త ఆలోచనలు చేస్తున్నామని, మొట్టమొదట దీపం పథకం తీసుకొచ్చిన పార్టీ తెలుగుదేశం అని అన్నారు. మహిళల కోసం డ్వాక్రా సంఘాలు తీసుకొచ్చామని, ఆలోచన విధా నంలో మార్పు రావాలని సిఎం కోరారు. దూరదృష్టితో ఆలోచిస్తే మంచి జరుగుతుందని అన్నారు. ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు మండలం ముప్పాళ్లలో చంద్రబా బు పర్యటించారు.ముప్పాళ్లలో నిర్వహిం చిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పాల్గొని నివాళి అర్పించారు. పీ-4 కార్యక్రమంలో భాగంగా బంగారు కుటుంబాలతో సీఎం మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... నాయకుడు విధ్వంసం వైపు ఆలోచిస్తే చెడు

### అభివృద్ధే సరికొత్త ఆలోచనలు చేస్తున్నాం

- విధ్వంసం వైపు ఆలోచిస్తే చెడు ఫలితాలు
- ముప్పాళ్లలో బంగారు కుటుంబాలతో బాబు ముఖాముఖి
- జగ్జీవన్‌రామ్ సేవలు ఎప్పటికీ అజరామరం
- ఆయన జీవితం అందరికీ ఆదర్శనం


2లో..



తొలిసారి హిందూ గ్రామ

## నిర్మాణానికి శంకుస్థాపన

హిందూ గ్రామం పునాది రాయి వేసిన పండిట్ ధీరేంద్ర శాస్త్రి



బాగేశ్వర్ ధామ్ పీఠ్ అధిపతి పండిట్ ధీరేంద్ర శాస్త్రి హిందూ గ్రామ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. దేశంలోని మొట్టమొదటి హిందూ గ్రామ నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. రెండేళ్ల తర్వాత దేశంలోనే తొలి

వివరాలు 2లో..

పారిశ్రామిక చూపు

# తెలంగాణ వైపు

- రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహం
- పారిశ్రామికవేత్తల సదస్సులో మంత్రి శ్రీధర్ బాబు

వివరాలు 2లో..



**హైదరాబాద్, (నినాదం):** రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటు కు ఎన్నో అనుకూలతలు ఉన్నాయని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఇండియా, లాటిన్ అమెరికా, కరేబియన్ ప్రతినిధుల సదస్సులో పార్క్ హయత్‌లో పలువురు పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు. వీరితో పాటు శ్రీధర్ బాబు కూడా హాజరయ్యారు. ప్రభుత్వం తరపున పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి అన్నారు. వివిధ దేశాల ఉత్పత్తులపై అమెరికా సుంకాలు విధిస్తోందని చెప్పారు. పలు దేశాల పారిశ్రామికవేత్తలు భారత్ వైపు చూస్తున్నారని, పెట్టుబడులను ఆకర్షించేందుకు రాష్ట్ర ప్రభు త్వం కృషి చేస్తోందని వెల్లడిరచారు. తెలంగాణ ఎంఎస్ఎం ఈలు ప్రపంచ స్థాయిలో సత్తా చాటేలా ప్రత్యేక పాలసీ ఉందని పేర్కొన్నారు. జహీరాబాద్ నిమ్జ్‌లో పెట్టుబడులకు 6 అంతర్జాతీయ కంపెనీలు ముందుకొచ్చాయని, ఫుడ్ ప్రాసెసింగ్ ప్రోత్సహించి రైతులను వ్యాపారవేత్తలుగా

## పారిశ్రామిక చూపు తెలంగాణ వైపు

మార్చుతామని శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. పరిశ్రమల ఏర్పాటు-కు తెలంగాణలో ఉన్న అనుకూలతలను వివరించి, ఇక్కడ పెట్టుబడులు పెట్టేలా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని లాటిన్ అమెరికా, కరీబియన్ దేశాల అధికార ప్రతినిధులను ఐటీ-, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కోరారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటు-కున్న అనుకూలతలు, ప్రభుత్వం తరపున పారిశ్రామికవేత్తలకు అందించే ప్రోత్సాహకాలను వివరించారు. వివిధ దేశాల ఉత్పత్తులపై సుంకాలను విధిస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకున్న నిర్ణయం ఒక రకంగా మనకు మేలే చేస్తుందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో పెట్టు-బడులు పెట్టాలనుకునే పారిశ్రామికవేత్తలు భారత్ వైపే చూస్తున్నార న్నారు. ఈ పరిణామాన్ని అనుకూలంగా మార్చుకుని ఎక్కువ పెట్టు-బడులను ఆకర్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాబోయే రోజుల్లో దేశ ఆర్థిక వ్యవస్థలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. తెలంగాణ ఎంఎస్ఎంఈలు ప్రపంచవ్యాప్తంగా సత్తా చాటేలా ప్రత్యేక పాలసీని తీసుకొచ్చామన్నారు. తెలంగాణలో పెట్టు-బడులు పెట్టేందుకు ముందుకొచ్చే పారిశ్రామికవేత్తలకు అన్ని రకాలుగా అండగా ఉంటామన్నారు. జహీరాబాద్ నిమ్జ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు 6 అంతర్జాతీయ స్థాయి సంస్థలు ముందుకొచ్చాయని, వీటిలో మూడు కొరియా కంపెనీలున్నాయని చెప్పారు. రాష్ట్రంలోని ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలు, పట్టణాల్లోనూ పరిశ్రమలు ఏర్పాటు- చేసేలా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తున్నట్లు- తెలిపారు. ఆగ్రో ప్రాసెసింగ్ రంగాన్ని ప్రోత్సహించి అన్నదాతలను వ్యాపారవేత్తలుగా తీర్చి దిద్దుతామని శ్రీధర్‌బాబు పేర్కొన్నారు.

## మోదీకి శ్రీలంక అత్యున్నత పురస్కారం

శ్రీలంక అత్యున్నత పురస్కారం మిత్ర విభూషణ్‌ను ప్రధాని మోదీ అందుకున్నారు. ఆ దేశ అధ్యక్షుడు అనుర కుమార దిసనాయక.. ఆ అవార్డుతో శనివారం మోదీని సన్మానించారు. ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడంలో మోదీ కీలక పాత్ర పోషించినట్లు శ్రీలంక అధ్యక్షుడు తెలిపారు. శ్రీలంకలో అత్యున్నత పౌర పురస్కారం అయిన మిత్ర విభూషణ్ అవార్డును 2008లో ప్రారంభించారు. ఆ నాటి అధ్యక్షుడు మహింద రాజపక్స ఈ అవార్డును నెలకొల్పారు. గతంలో మాల్దీవుల అధ్యక్షుడు మౌమూన్ అబ్దుల్ గయూమ్, పాలస్తీనా నేత యాసర్ అరాఫత్ అందుకున్నారు. లంక అధ్యక్షుడు దిసనాయకే తనకు మిత్ర విభూషణ్ అవార్డును అందజేయడం గౌరవంగా భావిస్తున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. ఇది 140 కోట్ల మంది భారతీయులకు కూడా గర్వకారణమన్నారు. కొలంబోలోని ప్రెసిడెన్షియల్ సెక్రటేరియేట్‌లో జరిగిన కార్యక్రమంలో అవార్డు ప్రదానోత్సవం జరిగింది. ప్రశంసా పత్రంతో పాటు రజత పతకాన్ని అందజేస్తారు. ఆ సిల్వర్ మెడల్‌లో 9 రకాల లంక ముత్యాలు ఉంటాయి. కమలం, విశ్వం, సూర్యుడు, చంద్రుడు, వరి కంకి గుర్తులు ఉన్నాయి. మెడల్‌పై ధర్మచక్రం.. బౌద్ధ సంప్రదాయాన్ని ప్రతిబింబిస్తుంది.

## సమసమాజ దార్శనికుడు బాబుజగ్జీవన్‌రామ్

హైదరాబాద్: స్వాతంత్ర్య సమరయోధునిగా, భారత ఉప ప్రధానిగా, సామాజిక వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన సమ సమాజ దార్శనికుడిగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ దేశానికి అందించిన సేవలు మహోన్నతమైనవని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కొనియాడారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించుకున్నారు. చిన్ననాటి నుంచే సామాజిక వివక్షను ఎదుర్కొన్న ఆయన, వర్ణ కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాటాలు చేశారని తెలిపారు. దేశ స్వాతంత్ర పోరాటంలో క్రియాశీలకంగా పాల్గొన్న బాబు జగ్జీవన్ రామ్, అనంతర స్వయంపాలనలో కేబినెట్ మంత్రిగా కార్మిక శాఖలో అనేక సంస్కరణలు తీసుకొచ్చారని, టెలి కమ్యూనికేషన్స్, వ్యవసాయం, దేశ రక్షణ వంటి శాఖలకు వారు చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. దేశ ఉప ప్రధానిగా సేవలందించిన వారి సేవలు ఆదర్శనీయమని కొనియాడారు.

## హెపాటైటిస్ పరీక్షల నిర్ధారణ

కోనసీమ: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని కాట్రేనికోన మండలం పల్లం గ్రామంలో హెపాటైటిస్ బీ, సీ వైరస్ నిర్ధారణ పరీక్షలు కొనసాగుతున్నాయి. ఇప్పటి వరకు ర్యాండమ్ గా 2, 197 మందికి పరీక్షలు చేయగా.. 205 మందికి పాజిటివ్ వచ్చింది. అయితే, ర్యాండమ్ టెస్ట్ లో పాజిటివ్ వచ్చిన వారికి అమలాపురంలోని ప్రభుత్వ హాస్పిటల్ లో ఎలిసా పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఇక నుంచి ర్యాండమ్ గా కాకుండా గ్రామంలో అందరికి టెస్ట్ లు చేయాలని అధికారులు నిర్ణయం తీసుకున్నారు. కాగా, గ్రామంలో దాదాపు 15 వేల జనాభా ఉంది. ఇక, హెపా-టైటిస్ బీ, సీ వైరస్ ప్రభావం ఎక్కువగా ఉంటే కాలేయంపై ప్రభావం చూపిస్తుందని వైద్యులు తెలిపారు. లైంగిక సంపర్కం, బ్లడ్ ట్రాన్స్ ఫర్, సూదులు, సిరంజీల ద్వారా హైపాటీ-స్ వైరస్ వ్యాప్తి చెందుతుందని వెల్లడిరచారు. ఈ కేసులు విస్తరించకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

## పిఠాపురం నియోజకవర్గంలో వేడెక్కిన వాతావరణం

అమరావతి : పిఠాపురం నియోజకవర్గంలో ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు పర్యటనలో టీడీపీ, జనసేన కార్యకర్తలు పోటాపోటీ బల ప్రదర్శనతో వాతావరణం వేడెక్కింది. ఎమ్మెల్సీ నాగబాబు పర్యటనను టీడీపీ కార్యకర్తలు అడుగడుగునా అడ్డుకుంటున్నారు. కుమారపురంలో సీసీ రోడ్ల ప్రారంభోత్సవ కార్యక్రమానికి నాగబాబు వెళ్లగా.. టీడీపీ కార్యకర్తలు జైవర్మ, జై టీడీపీ అంటూ నినాదాలు చేశారు. దానికి ప్రతిగా జై జనసేన, జై పవన్ కళ్యాణ్ అంటూ జనసేన కార్యకర్తలు ప్రతి నినాదాలు చేశారు. అంతేకాకుండా ఒకరునొకరు నెట్టుకున్న పరిస్థితి. అయితే నాగబాబు చేస్తున్న ప్రారంభోత్సవాలకు టీడీపీ ఇన్‌ఛార్జ్ వర్మకు ఆహ్వానం లేకపోవడంతో ఈ రగడ చెలరేగినట్లు తెలుస్తోంది. గడిచిన రెండు రోజులుగా కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో జనసేన, టీడీపీ పార్టీలు పోటాపోటీగా నినాదాలు చేసుకోవడం చర్చనీయాంశంగా మారింది. ఎమ్మెల్సీగా నాగబాబు పదవీ బాధ్యతలు చేపట్టాక శుక్రవారం తొలిసారి పిఠాపురం నియోజకవర్గంలో ఎమ్మెల్సీ హోదాలో పర్యటించారు. అందులో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ క్రమంలో కార్యక్రమానికి హాజరైన టీడీపీ కార్యకర్తలు జై వర్మ అంటూ నినాదాలు చేశారు. దీంతో అక్కడే ఉన్న జనసేన కార్యకర్తలందరూ జై పవన్ అంటూ నినాదాలు చేశారు. ఇరుపార్టీలు తమ నేత గురించి పొగుడుతూ నినాదాలు చేయడంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది.

## పారిశ్రామికవేత్తలను తయారు చేస్తాం

**విజయవాడ, (నినాదం):**
ఈ ఆర్థిక సంవత్సరంలో 30వేల మంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారుచేయడమే లక్ష్యంగా మెప్మా ప్రణాళిక రూపొందించింది. ప్రస్తుతం ఉన్న పదివేల జీవనోపాధి యూనిట్లతో పాటు కొత్తగా 20 వేల జీవనోపాధి యూనిట్లను ఏర్పాటు చేసేందుకు మెప్మా ప్రణాళిక రూపొందించింది. తొమ్మిది రకాల జీవనోపాధి యూనిట్లను రూపొందించింది. విజయవాడలో మెప్మా వన్ డే వర్క్ షాప్ నిర్వహించారు. మహిళాకాశం పేరిట మెప్మా వెబ్ సైట్, మెప్మా మొబైల్ యాప్ ను మంత్రి నారాయణ ప్రారంభించారు. మహిళా వ్యాపారుల అభివృద్ధి కార్యాచరణ ప్రణాళిక లక్ష్యంతో వర్క్ షాప్ నిర్వహించారు. వన్ డే వర్క్ షాప్ కి మెప్మా డైరెక్టర్ తేజ భరత్, మంత్రి నారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ.. ఇన్ని సంవత్సరాల తరువాత కూడా డ్వాక్రా సంఘాలు, మెప్మా డేటాను పర్ఫెక్ట్ గా ఉంచుకున్నారు.. ప్రభుత్వం నుంచి ఏం ఇవ్వాలన్నా డేటా పర్ఫెక్ట్ గా ఉండాలి.. ఈ రోజు ఐదు వెబ్‌సైట్ లు ప్రారంభించాం.. 2047 నాటికి ప్రతి ఇంట్లో ఒక వ్యాపారవేత్త వుండాలని సీఎం చంద్రబాబు లక్ష్యం.. గతంలో ఇసుక కాంట్రాక్టులు డ్వాక్రా గ్రూపులకు ఇచ్చారు.. కొన్ని అనివార్య కారణాలవల్ల అది అమలు జరుగలేదు.. 80 వేల సంఘాలకు 8 కోట్లు ఇవ్వాలనే ఆలోచనతో ఉన్నాం.. 26 జిల్లాలలో మీటింగ్‌లు పెట్టాలని అనుకుంటున్నాం.. 2029 నాటికి సాధ్యమైనంత మేరకు మహిళా పారిశ్రామికవేత్తలను తయారుచేస్తామని మంత్రి నారాయణ వెల్లడిరచారు. 2029 నాటికి సాధ్యమైనంత మేరకు పారిశ్రామిక వేత్తలను చేస్తామని ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా మెప్మా అధికారులు ఏపీ సచివాలయంలో ఘనంగా సన్మానించారు.

# శ్రీరామం సర్వ శ్రేయస్కరం

కార్యక్రమాలు నిర్వహించారు. అత్యంత పవిత్రమైన వస్త్రంపై ధ్వజపటాన్ని లిఖిస్తారు. దానికి ఆలయ ప్రాంగణంలోని లక్ష్మీతాయారు అమ్మ కోవెలలో పూజలు చేసారు. బ్రహ్మోత్సవాల్లో ఎలాంటి ఆటంకాలు కలగకుండా రక్షగా ఉండాలని కోరుతూ గరుత్మంతుని పటాన్ని ధ్వజస్తంభంపై ఎగరేస్తారు.శుక్రవారం) అగ్నిప్రతిష్ఠ, ధ్వజారోహణం, 5న ఎదుర్కోలు కార్యక్రమం జరుగునుంది. 6న నవమి రోజున తిరుకల్యాణం, పునర్వసు దీక్ష ప్రారంభం తదితర కార్యక్రమాలు జరుగుతాయి. అలాగే ఏప్రిల్ 7న మహాపట్టాభిషేకం, 12న చక్రతీర్థం, శ్రీపుష్పయాగంతో ఉత్సవ సమాప్తి కానుంది. శ్రీరామనవమి, మహాపట్టాభిషేక మహోత్సవాలకు గవర్నర్, సీఎంలను ఆహ్వానిస్తూ అధికారులు రాజ పత్రాలను అందించారు. కాగా శ్రీ రామ నవమి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో భద్రాచలాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఇకపోతే ఏటా ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పించడం ఆనవాయితీ. సిఎం రేవంత్ రెడ్డి వస్తాడా లేక మంత్రులు తుమ్మల, పొంగులేటిలు సమర్పిస్తారా అన్నది సస్పష్టత రావాల్సి ఉంది. యావత్ భారతదేశంతో పాటు తెలుగురాష్ట్రల్లో నవమి వేడుకలు అంబరాన్ని తాకుతాయి. ప్రతి ఇల్లు, వీధి, వాడ, పట్టణం, నగరం... శ్రీరామ నామ స్మరణతో ప్రతిధ్వనిస్తాయి. తెలంగాణలో భద్రాచలం, ఆంధ్రప్రదేశ్‌లోని ఒంటిమిట్ట ఆలయాల్లో జరిగే శ్రీరాముని బ్రహ్మోత్సవాలకు అంతా సిద్దం అయ్యింది. పవిత్ర గోదావరి నదీతీరంలోని భద్రాద్రిలో వెలసిన శ్రీసీతారామస్వామి ఆలయం దేశంలోని పవిత్ర పుణ్యక్షేత్రాల్లో ఒకటిగా భాసిల్లుతోంది. తిరుకల్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా భద్రాద్రి దేవస్థానంలో ధ్వజారోహణం నేత్రపర్వంగా సాగింది. పూర్ణిమ నాటి వరకు నిర్వహించే ఈ బ్రహ్మో త్సవాలకు సంకేతంగా అటు దేవతలకు, ఇటు మానవులకు తెలిపే విధంగా ఈ ధ్వజారోహణ జరుపుతారు. అలాగే అష్టదిక్పాలకులు, పంచలోక పాలకులు, దేవతలకు ఆహ్వానించే బేరిపూజ కార్యక్ర మాన్ని ఆచార్యులు వైభవంగా నిర్వహించారు. ఆదివారం స్వామి వారి జన్మదినం రోజైన శ్రీరామనవమి రోజు కల్యాణం నిర్వహించనున్నారు. రామయ్య కల్యాణం, మహాపట్టాభిషేకం కార్యక్రమాలను ప్రత్యక్ష ప్రసారాల ద్వారా భక్తులు వీక్షించేలా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. వనవాసకాలంలో రాములవారు సీతా, లక్ష్మణులతో కలిసి భద్రాద్రిలో నివాసమున్న పవిత్రనేల అని భక్తుల నమ్మిక. పర్ణశాల నుంచే అమ్మవారిని రావణాసురుడు అపహరించినట్టు పురాణాలు పేర్కొంటున్నాయి. దీనికి సంబంధించిన ఆనవాళ్లూ ఉన్నాయి. రాముడు సీతసమేతుడై పర్ణశాలలో నివాసమున్న విషయం తెలుసుకొని రావణుడు ఇక్కడి నుంచే అమ్మవారు సీతను అపహరించారని రామాయణం చెబుతోంది. అనంతరం రాముల వారు సీత అన్వేషణకు బయలుదేరుతారు. రావణవధ అనంతరం అక్కడకు విచ్చేస్తానని భద్రునికి వరమిస్తాడు. కొంత కాలానికి రావణ వధ జరగడం, శ్రీరామ పట్టాభిషేకం వెంట వెంటనే జరిగిపోతాయి. భద్ర మహర్షి శ్రీరామ దర్శనం కోసం తపస్సు చేస్తాడు. భక్తుని తపస్సును గమనించిన వైకంఠ రాముడు యావత్ వైకుంఠమే కదిలివచ్చిన రీతిలో భద్రుడికి ప్రత్యక్షయ్యాడు. తాను కొండగా వుంటానని తనపై స్వామివారు అధిష్టించాలని భద్రుడు కోరుకుంటాడు. భక్తుని కోరిక ప్రకారమే భద్రగిరిపై సీతాసమేతంగా స్వామి వెలిశారు. ఆ తరవాత భద్రాద్రిగా, భద్రాచలంగా ఈ క్షేత్రం ప్రసిద్ది చెందింది. గోల్కొండ రాజ్యంలో పాల్వంచ పరగణాకు కంచెర్ల గోపన్న తహశీల్దారుగా పనిచేస్తున్న సమయంలో పరమ రామభక్తుడైన గోపన్న భద్రగిరిపై వున్న శ్రీరామచంద్రప్రభువుకు ఆలయ నిర్మాణం చేయాలని తలుస్తాడు. ఈ క్రమంలో ప్రభుత్వ ఖజానాకు సంబంధించిన ధనాన్ని ఆలయనిర్మాణానికి వినియోగిస్తాడు. సమాచారం అందుకున్న గోల్కొండ పాలకుడు తానీషా అతన్ని బందీఖానాలో బందిస్తాడు. తానీషాకు రామ, లక్ష్మణులే మారువేషాల్లో వచ్చి స్వయంగా గోపన్న చెల్లించాల్సిన ధనం చెల్లించి అతన్ని విడిపించినట్టు పురాణ కథనాలు వెల్లడిస్తున్నాయి. చెరసాలనుంచి విడుదలైన గోపన్న తన జీవితాన్ని శ్రీరాముని సన్నిధిలోనే గడిపి భక్త రామదాసుగా చరిత్రలో నిలిచిపోయారు. శ్రీరాముడిపై ఆయన అనేక కీర్తనలను రాశారు. తానీషా కూడా రాముడు గొప్పతనాన్ని గుర్తించి ఆనాటి నుంచి రామకళ్యాణానికి ముత్యాల తలంబ్రాలు పంపాడని చరిత్ర చెబుతోంది. ఆదే ఇప్పుడు ఆనవాయితీగా వస్తోంది.

# మంచి నాయకుడితో రాష్ట్రం అభివృద్ధి

జరుగుతుందని చెప్పారు. డ్రైనేజీ సమస్య తీర్చేందుకు ఎన్ని నిధులు కావాలన్నా ఇస్తానని, భూగర్భ డ్రెయినేజీకి ఏర్పాట్లు చేస్తానని సిఎం వెల్లడిరచారు. జీవన ప్రమాణాలు పెంచుకోవాలనే మార్గదర్శులను తెచ్చామని, బంగారు కుటు-ంబాలను గుర్తించి ఆదుకుంటున్నామని తెలియజేశారు. తెలివి తేటలతో పనిచేస్తే కష్టపడాల్సిన అవసరం లేదని వివరించారు. జీవన ప్రమాణాలు మెరుగుపరచాలని, జన్మభూమి పిలుపు ఇచ్చినప్పుడు అందరూ స్పందించారని సంతోషాన్ని వ్యక్తం చేశారు. జన్మభూమి పిలుస్తుంది రావాలంటే ఎన్నో కార్యక్రమాలు చేశారని, ఆర్థికంగా పైకి వచ్చినవాళ్లు సమాజానికి ఎంతో కొంత ఇవ్వాలని అన్నారు. అట్టడుగున ఉన్నవారికి చేయూత అందించాలని సూచించారు. సమాజాన్ని ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తానని, తానెప్పుడు 20-30 సంవత్సరాలకు ముందే ఆలోచిస్తానని చంద్రబాబు పేర్కొన్నారు. తాము ఆలోచన దేశంలో పుట్టిన ఏ వ్యక్తీ పేదరికంలో ఉండటానికి వీల్లేదని, పేదరిక నిర్మూలన జరగాలని అన్నారు. తలసరి ఆదాయం పెరగాలని ఆకాంక్షిస్తున్నామని.. పేదల సేవలో భాగంగా ఒకటో తేదీనే పింఛన్లు ఇస్తున్నామని, పేదలకు వైద్య సేవ కింద డబ్బులిచ్చి ఆదుకుంటు-న్నామని తెలిపారు. స్వయం ఉపాధి కింద అనేక పథకాలు తీసుకొచ్చామని చెప్పారు. ఆర్థిక వ్యవస్థ చాలా ఇబ్బందికరంగా ఉందని, గత ప్రభుత్వం మన నెత్తిన అప్పులు పెట్టి వెళ్లిపోయిందని మండిపడ్డారు. సంపద సృష్టించాలని.. ఆదాయం పెంచాలని అన్నారు. . రాష్ట్టాభి్రవృద్ధికి ఎప్పటికప్పుడు కొత్త ఆలోచనలు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్టాభి్రవృద్ధి కోసం ఎప్పటి కప్పుడు కొత్త ఆలోచనలు చేస్తున్నాం. మహిళల కోసం డ్వాక్రా సంఘాలను తీసుకొచ్చాం. జన్మభూమి పిలుపునిచ్చినప్పుడు అందరూ స్పందించారు. ఆర్థికంగా పైకి వచ్చినవాళ్లు సమాజానికి ఎంతో కొంత ఇవ్వాలి. అట్టడుగున ఉన్నవారికి చేయూత ఇవ్వాలి. సమాజాన్ని ఎప్పటి కప్పుడు అధ్యయనం చేస్తాను. నేనెప్పుడూ భవిష్యత్తు కోసం రాబోయే 20-30 సంవత్సరాలకు ముందే ఆలోచిస్తా. దేశంలో పుట్టిన ఏ వ్యక్తీ పేదరికంలో ఉండటానికి వీల్లేదు. పేదరిక నిర్మూలన జరగాలి.. తలసరి ఆదాయం పెరగాలి. 2047 నాటికి ప్రపంచంలో భారత్ అగ్రగామిగా ఉంటు-ంది. పేదల సేవలో భాగంగా ఒకటో తేదీనే పింఛన్లు ఇస్తున్నాం. స్వయం ఉపాధి కింద అనేక పథకాలు తీసుకొచ్చామని అన్నారు. గత ప్రభుత్వం మన నెత్తిన అప్పులు పెట్టి వెళ్లిపోయింది. సంపద సృష్టించాలి.. ఆదాయం పెంచాలి. సంక్షేమ కార్యక్రమాలు చేస్తూనే అభివృద్ధి చేయాలి. పీ-4 కార్యక్రమం ఓ అద్భుతం. ప్రపంచంలో ఎక్కడా ఈ తరహా కార్యక్రమం జరగలేదు. ఆర్థిక అసమానతలు పెరిగిపోతున్నాయి, వీటిని తగ్గించాలి. పేదరికం మీరు తెచ్చుకున్నది కాదు. కానీ, దానిని అధిగమించాలి. అవకాశాలను అందిపుచ్చుకోవడం ముఖ్యం. 8 సార్లు ఎమ్మెల్యేగా, 15 సంవత్సరాలు సీఎంగా ఉన్నాను. నా రికార్డులు బద్దలు కొట్టడం సాధ్యం కాదు. డబ్బు వల్ల సమాజంలో గుర్తింపు రాదు. మంచిపని చేస్తేనే అది సాధ్యమవుతుంది. ఎస్సీల్లో వర్గీకరణ జరగాలని 30 ఏళ్ల క్రితం నిర్ణయించాం. పేదలు ఎక్కడ ఉంటే నేను అక్కడ ఉంటా. బాబు జగ్జీవన్‌రామ్ ఆశయాలను సాధిస్తాం. 'బాబు జగ్జీవన్‌రామ్' పథకం కింద ఎస్సీలకు 2 కిలోవాట్స్ సోలార్ విద్యుత్ అందిస్తాం. నూటికి నూరుశాతం ఎస్సీ, బీసీల పిల్లలకు గురుకుల విద్య అందిస్తాం. ఎస్సీల్లో నైపుణ్య శిక్షణ పెంపొందిస్తాం. అన్ని గ్రామాల్లో రోడ్లు బాగు చేశాం. ఇది మంచి మార్పు. సమసమాజ స్థాపన కోసం భారత మాజీ ఉప ప్రధానమంత్రి జగ్జీవన్‌రామ్ ఎంతో కృషిచేశారని, ఆయన సేవలను ఎప్పటికీ మరువలేమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. శనివారం ఎన్టీఆర్ జిల్లాలోని ముప్పాళ్లలో సీఎం చంద్రబాబు పర్యటించారు. ముప్పాళ్లలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పీ4లో 'మార్గదర్శి-బంగారు కుటుంబం' కింద ఎంపికైన వారిని సత్కరించి ప్రశంసాపత్రాలు అందజేశారు. ప్రజావేదికలో సీఎం చంద్రబాబు ప్రసంగించారు.

# ఈసారి ఎంఐఎం కోటలు బద్దలు కొడతాం

**హైదరాబాద్, (నినాదం):** తమకు సంఖ్యా బలం లేదని అందరూ అంటున్నారని.. కానీ అభివృద్ధిని కాంక్షిచే వారు బీజేపీకే ఓటు వేయబోతున్నారని బీజేపీ అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చెప్పారు. శనివారం కిషన్ రెడ్డి మాట్లాడుతూ ఇక అధికారంలో ఎవరు ఉన్నా మజ్లిస్‌కు హైదరాబాద్ రాసి ఇవ్వడం అలవాటుగా మారిందన్నారు. అందులో భాగంగానే ఈసారి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉన్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో అధికారంలో ఎవరు ఉంటే వాళ్లతో అంటకాగి హైదరాబాద్‌ను దోచుకోవడం ఎంఐఎంకు పరిపాటి అయిందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈసారి ఎంఐఎం కోటలు బద్దలు కొడతామని స్పష్టం చేశారు. సంఖ్యాబలం ఉంటే బీజేపీనే గెలిచేదని.. సంఖ్యా బలం లేదు కాబట్టే ఓటింగ్ జరుగుతోందన్నారు. ఈ ఎన్నికల్లో 120 మంది ఓటర్లు ఆచితూచి ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. మజ్లిస్ పార్టీని పెంచి పోషిస్తున్నాయని ఆరోపించారు. మజ్లిస్ పార్టీ కనుసైగలో ఈ రెండు పార్టీలు నడుస్తున్నాయని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు రెండూ కూడా ఎంఐఎం పార్టీ అడుగులకు మడుగులు ఒత్తుతూ పెంచి పోషిస్తున్నాయన్నారు. మజ్లిస్‌కు ఓటేస్తే ప్రజలెవరూ కూడా క్షమించరని అన్నారు. హైదరాబాద్‌లో కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీలపై ప్రజల్లో వ్యతిరేకత ఉందన్నారు. ఈసారి కచ్చితంగా హైదరాబాద్ నగరంలో బీజేపీ జెండా ఎగురవేస్తామని.. మేయర్ పీఠం మీద కూర్చోబోయేది భారతీయ జనతా పార్టీనే అని ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్ లోకల్ బాడీ ఎన్నికలకు, జీహెచ్ఎంసీ ఎన్ని కలకు సంబంధం లేదని అన్నారు. ప్రజాస్వామ్యానికి

వ్యతిరేకంగా దేశంలో ప్రజల మధ్య చిచ్చుపెట్టే విధంగా, హిందువులకు, హిందూ దేవుళ్లకు వ్యతిరేకంగా ఉపన్యాసాలు ఇచ్చే పార్టీ మజ్లిస్ పార్టీ అంటూ మండిపడ్డారు. గతంలో హైదరాబాద్‌లో అనేక సార్లు మతకలహాలు ప్రేరింపించిందన్నారు. అలాంటి మజ్లిస్ పార్టీ అభ్యర్థిని ఏకగ్రీవం చేసేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పోటీ చేయకుండా ఉండటం రాజకీయ కుట్రే అని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రెండూ కూడా ఎంఐఎంకు బానిసత్వంతో ఉండే పార్టీలని వ్యాఖ్యలు చేశారు. ప్రజల ఆకాంక్షలను గౌరవించి మజ్లిస్ పార్టీని ఓడిరచాలని... బీజేపీ అభ్యర్థిని గెలిపించాల్సిందిగా ఓటర్లను కోరారు. పార్టీలో అంతర్గత విబేధాలు ఉండటం సహజమని చెప్పుకొచ్చారు. అలాంటివి ఏవైనా ఉంటే పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# మైనార్టీలపై గాంధీలది కపట ప్రేమ

**హైదరాబాద్, (నినాదం):** దేశంలోని 30 కోట్ల మంది మైనార్టీలపై తమది కపట ప్రేమేనని ఎన్నికల గాంధీలు నిరూపించుకున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు. శని వారం తన నివాసంలో ఆమె మీడియా తో మాట్లాడారు. అత్యంత కీలకమైన వక్ఫ్ చట్టసవరణ బిల్లుపై లోక్ సభలో చర్చ సందర్భంగా మాట్లాడకుండా ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఖామోష్ అయ్యారని.. ప్రియాంకా గాంధీ అసలే సభకే హాజరు కాకుండా దుమ్మా కొట్టా రని మండిపడ్డారు. రాహుల్ గాంధీ వక్ఫ్ బిల్లు సందర్భంగా లోక్ సభలో వెన్ను చూపారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలిద్దరికీ మైనార్టీలు, ముస్లింల సంక్షేమం, సమస్యలంటే పట్టవని రూఢీ అయ్యిందన్నారు. దేశవ్యాప్తంగా మైనారిటీల హక్కులను కాలరాసే కీలకమైన వక్ఫ్ చట్ట సవరణ బిల్లుపై చర్చలో రాహు ల్ గాంధీ మాట్లాడకపోవడం దారుణమన్నారు. అత్యధిక మంది మైనార్టీ ఓట ర్లకు ఎంపీగా ఉన్న ప్రియాంకా గాంధీ సభకే హాజరు కాకపోవడం మరింత దారుణమన్నారు. చేతిలో రాజ్యాంగాన్ని పట్టుకొని తిరుగుతూ తనను తానే రాజ్యాంగ రక్షకుడిగా ప్రచారం చేసుకుంటున్న రాహుల్ గాంధీ లోక్ సభ సాక్షిగా రాజ్యాంగానికి తూట్లు పొడుస్తుం టే మౌనంగా ఉండటం వెనుక కారణాలమేటో బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీకి, ఎన్నికల గాంధీ లకు ఓట్ల సమయంలోనే మైనార్టీలు గుర్తుకొస్తారా అని నిలదీశారు. టోపీలు పెట్టుకొని ఓట్లడిగి గద్దెనెక్కిన తర్వాత మైనార్టీలను నిండా ముంచడమే కాంగ్రెస్ నైజ మని తేలిపోయిందన్నారు. దేశంలో మైనా ర్టీల హక్కులను కాపాడాది కాంగ్రెస్ పార్టీయేనని రాహుల్ గాంధీ ప్రగ్భలాలు పలుకుతూ ఉంటారని.. వక్ఫ్ బిల్లుపై చర్చ సందర్భంగా ఆయన ఎటు- వెళ్లా రు.. ఎందుకు సభలో మైనార్టీల పక్షాన గొంతు విప్పలేదో చెప్పాలన్నారు. ఇద్దరు గాంధీలు లోక్ సభ సభ్యులుగా ఉండి మైనార్టీల తరపున వక్ఫ్ బిల్లుపై మాట్లాడ లేదంటే ఇది ముస్లింలను నట్టేట ముంచ దం



కాదా అని ప్రశ్నించారు. మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి విషయంలో బీఆర్ఎస్ మొదటి నుంచి ఒకే స్టాండ్ తో ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ, ఎన్నికల గాంధీల మాదిరి తాము ముస్లింలు, మైనార్టీలకు ద్రోహం చేయలేదన్నారు. కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం తీసుకువచ్చిన వక్ఫ్ చట్టసవరణ బిల్లును రాజ్యసభలో బీఆర్ఎస్ వ్యతిరేకించిందన్నారు. మైనార్టీలకు అండగా నిలవాల్సిన సమయంలో రాహుల్ గాంధీ వెన్ను చూపించారని.. కీలకమైన సమయంలో కాడి పడేసిన ప్రధాన ప్రతిపక్షనేత రేపు మైనార్టీలు, ముస్లింలకు ఎలా అండగా నిలుస్తారని నిలదీశారు.

## కాంగ్రెస్, బిఆర్‌ఎస్‌లది ఫెవికాల్ బంధం

బయట తిట్టుకుంటూ ఎంఐఎంతో అంతర్గతంగా కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయని ఆరోపించారు. చెన్నైలో ఆ రెండు పార్టీలూ ఒకే వేదిక పంచుకోవడంతోనే వారి మధ్య బంధం బయటపడిరదని విమర్శనాస్త్రాలు సంధించారు. బీజేపీ అన్ని ఎన్నికల్లో విజయం సాధిస్తుండటంతో తమకు పుట్టగతులు ఉండవని కాంగ్రెస్, బీఆర్ఎస్ ఏకమవుతున్నాయని మండిపడ్డారు. గ్రాడ్యుయేట్, టీ-చర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీని ఓడిరచేందుకు ఇద్దరూ కలిసి కుట్రలు చేశారని సంచలన ఆరోపణలు చేశారు. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ పోటీ- చేయకుండా పరోక్షంగా మజ్లిస్ గెలిచేందుకు తోడ్పాటు- అందించారని మండిపడ్డారు. ఈ మూడు పార్టీల కుట్రా రాజకీయాలను ప్రజలు తిప్పికొడతారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన అంశం పెద్దగా ప్రయోజనం ఇవ్వకపోవడంతో భాష పేరుతో వైషమ్యాలు సృష్టిస్తున్నారని ఆరోపణలు గుప్పించారు. దానికి కుట్రదారులుగా సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే కేటీ-ఆర్ పనిచేస్తున్నారని మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టు, ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా ఈ-రేసింగ్ విషయంలో ఆరోపణలు చేసి అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ ఆ అంశాలనే పక్కన పెట్టిందని ధ్వజమెత్తారు.

## హెచ్‌ఆర్‌సీ, లోకాయుక్త, సమాచార కమిషన్‌ల ఎంపిక


రాజీనామా చేస్తారని సచివాలయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. తెలంగాణలో హెచ్‌ఆర్‌సీ, లోకాయుక్త, సమాచార కమిషన్‌లు అత్యంత కీలకమైన కమిషన్‌లు. హెచ్‌ఆర్‌సీలో చైర్మన్, ముగ్గురు కమిషన్ సభ్యుల స్థానాలు ప్రస్తుతం ఖాళీగా ఉన్నాయి. అలాగే సమాచార కమిషన్‌కు సంబంధించి కమిషన్ చైర్మన్, ఐదుగురు కమిషనర్‌ల స్థానాలు కొంతకాలంగా పెండిరగ్‌లో ఉన్నాయి. దాంతో పాటు లోకాయుక్త, ఉపలోకాయుక్త కూడా ఖాళీగా ఉన్నాయి. వీటన్నింటి భర్తీపై తెలంగాణ రాష్ట్ర సర్కార్ దృష్టి సారించింది. ఆ మూడు కమిషన్‌ల భర్తీ కోసం కసరత్తు మొదలుపెట్టింది. అందులో భాగంగా శనివారం సెలెక్షన్ కమిటీ సమావేశాన్ని సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించారు. ఈ మూడిరటికి సెలక్షన్ కమిటీలో ముఖ్యమంత్రి చైర్మన్‌గా ఉండటంతో పాటు- పలువురు సభ్యులు ఉంటారు. ఈ మూడు కమిటీ-లో ముఖ్యమంత్రితో పాటు ప్రధాన ప్రతిపక్ష నేతగా ఉన్న కేసీఆర్ సభ్యులుగా ఉంటారు. ఈ సెలక్షన్ కమిటీ- సమావేశానికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రావాల్సిందిగా ఆహ్వానం పంపారు. కానీ సెలక్షన్ కమిటీ-లో సభ్యులుగా ఉన్న ప్రధాన ప్రతిపక్ష నేత ఈ సమావేశానికి గైర్హాజరయ్యారు. అయినప్పటికీ ఈ సమావేశం కొనసాగుతోంది. ఇప్పటికే రెండు సెలక్షన్ కమిటీ- సమావేశాలు ముగిశాయి. హెచ్‌ఆర్‌సీ, లోకాయుక్తకు సంబంధించిన సెలక్షన్ కమిటీ- సమావేశం ముగిసింది. ప్రస్తుతం సమాచార కమిషన్‌కు సంబంధించిన సెలెక్షన్ కమిటీ- సమావేశం కొనసాగుతోంది. ఈ సమావేశంలో ఎవరెవరిని కమిషన్ చైర్మన్‌లుగా నియమించాలి, అలాగే సభ్యులుగా ఎవరిని నియమించాలనే దానిపై చర్చ జరుగుతోంది. ఈ సమావేశంలో నిర్ణయాల మేరకు ప్రతిపాదనలను గవర్నర్‌కు పంపనున్నారు. ఆ ప్రతిపాదనల మేరకు గవర్నర్ వారిని నియమిస్తారు. కాగా.. ప్రధాన సమాచార కమిషనర్ రేసులో సీఎస్ శాంతి కుమారి ఉన్నట్లు- విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. అందుకోసం సీఎస్ పదవికి రాజీనామా చేస్తారనే ఓ చర్చ కూడా నడుస్తోంది. ఈ సమాశంలో దీనిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## తొలిసారి హిందూ గ్రామ నిర్మాణానికి శంకుస్థాపన

బాగేశ్వర్ ధామ్: హిందూ గ్రామాన్ని ఆయన ప్రారంభిస్తారు. ఈ గ్రామం ప్రత్యేకత ఏమిటంటే ఇక్కడ హిందువులు మాత్రమే నివసిస్తారు. ప్రత్యేకత ఏమిటంటే ఈ గ్రామంలో నివసించే ప్రజల జీవనశైలి ఆధునిక పద్ధతులపై కాకుండా వేద సంస్కృతిపై ఆధారపడి ఉంటుంది. ఈ గ్రామంలో సుమారు వెయ్యి కుటుంబాలకు గృహ వసతి కల్పించబడుతుంది. ఈ గ్రామ నిర్మాణంతో పండిట్ ధీరేంద్ర శాస్త్రి హిందూ దేశాన్ని ఊహించుకుంటున్నారు. ఈ గ్రామం బాబా బాగేశ్వర్ ధామ్ కాంప్లెక్స్‌లో అభివృద్ధి చేయబడుతోంది. హిందూ, సనాతన ధర్మ అనుచరులు ఉన్న ఈ గ్రామానికి బాగేశ్వర్ ధామ్ జనసేవా సమితి భూమిని సమకూరుస్తుందని పండిట్ ధీరేంద్ర శాస్త్రి తెలిపారు. దీన్ని మళ్ళీ అమ్మడం లేదా కొనడం సాధ్యం కాదు. ఈ భూమిలో భవనాలు నిర్మిస్తామని అక్కడ నివసించడానికి కొన్ని ప్రాథమిక కండిషన్స్ ఉంటాయని బాబా చెప్పారు. ఇందులో అతి ముఖ్యమైన విషయం ఏమిటంటే హిందూ గ్రామాలలోకి హిందువులు కాని వారికి ఈ గ్రామంలో ప్రవేశం లేదని ఆయన చెప్పారు. ఈ గ్రామంలో ఇళ్ళు ఒప్పందం ఆధారంగా అందించబడతాయని పండిట్ శాస్త్రి వివరిస్తున్నారు. హిందూ గ్రామం పునాది రాయి వేసిన పండిట్ ధీరేంద్ర శాస్త్రి మాట్లాడుతూ హిందూ దేశం..కల హిందూ గ్రామం నుంచే ప్రారంభమవుతుందని అన్నారు. ఈ సందర్భంగా భారతదేశం చివరికి హిందూ దేశంగా ఎలా మారుతుందో ఆయన వివరించారు. హిందూ కుటుంబాలు, హిందూ సమాజం, హిందూ గ్రామాలను సృష్టించిన తర్వాత, హిందూ తహసీళ్ళు, హిందూ జిల్లాలు, హిందూ రాష్ట్రాలు ఏర్పడతాయని శాస్త్రి అన్నారు. దీని తరువాత మన దేశం హిందూ దేశం అన్న భావన కలుగుతుంది అప్పుడు హిందూ దేశం కల నెరవేరుతుందని అన్నారు.

## క్రికెట్ ఆడుతూ కుప్పకూలిన విద్యార్థి

హార్ట్ ఎటాక్ కారణంగా ప్రాణాలు వదిలేస్తున్నారు. ఇలా హార్ట్ ఎటాక్‌తో ప్రాణాలు కోల్పోతున్న వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతూనే ఉంది. జిమ్‌లో వర్కౌట్ చేస్తూ పడిపోవడం, పెళ్లి భరత్‌లో డ్యాన్సలు చేస్తూ గుండెపోటుతో ప్రాణాలు వదలడం వంటి ఘటనలు మనం చాలానే చూస్తున్నాం. అప్పటి వరకు అందరితో సరదాగా నవ్వుతూ గడిపిన వారు క్షణాల్లో నేల కూలి ప్రాణాలు వదిలేస్తున్నారు. ఇలాంటి ఘటనే తాజాగా మేడ్చల్ జిల్లాలోని కండ్లకోయలో ఉన్న సీఎంఆర్ కాలేజ్‌లో చోటుచేసుకుంది. సీఎంఆర్ కాలేజ్‌లో బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్న ఓ స్టూడెంట్ క్రికెట్ ఆడుతూ గుండె పోటుతో గ్రౌండ్‌లోనే కుప్పకూలి ప్రాణాలు వదిలాడు. ఖమ్మం జిల్లాకు చెందిన వినయ్.. మేడ్చల్ జిల్లా కండ్లకోయలోని సీఎంఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు. అయితే క్రికెట్ ఆడుదామని స్నేహితులతో కలిసి కాలేజీ గ్రౌండ్‌కు వెళ్లారు. అందరూ కలిసి సంతోషంగా క్రికెట్ ఆడుతూ ఉన్నారు. అయితే గ్రౌండ్‌లో ఫీల్డింగ్ చేస్తున్న వినయ్.. ఒక్కసారిగా ఛాతీలో నొప్పితో కుప్పకూలిపోయాడు. వెంటనే గ్రౌండ్‌లో ఉన్న స్నేహితులంతా వినయ్ దగ్గరకు వచ్చారు. వినయ్‌కు సీపీఆర్ చేశారు. అయినా ఎలాంటి ఫలితం లేకపోవడంతో.. వినయ్‌ను సమీపంలోని ఓ ప్రైవేటు హాస్పిటల్‌కు తీసుకెళ్లారు. వినయ్‌ను పరీక్షించిన వైద్యులు అప్పటికే చనిపోయినట్టు నిర్ధారించారు. అప్పటిదాకా సరదాగా తమతో కిక్రెట్ ఆడిన ఫ్రెండ్ కళ్లముందే ప్రాణాలు కోల్పోవడంతో స్నేహితులు కన్నీటి పర్యంతమయ్యారు. క్రికెట్ ఆడుదామని వచ్చి..స్నేహితుడి చావు చూడాల్సి వచ్చిందేనని ఆవేదన వ్యక్తం చేశారు.



# సర్కార్ సన్నబియ్యం.. మురుస్తున్న జనం..

- గ్రామీణ ప్రాంతాలలో సన్నబియ్యం కోసం క్యూ కదుతున్న ప్రజలు
- వేడుకలా సన్నబియ్యం పంపిణీ



**కోదాడ (నినాదం):** సన్నబియ్యం నిజంగానే పేదోడి కడుపు నింపే పథకం... ఇన్నాళ్ళ దొడ్డు బియ్యం తినలేక అమ్ముకుంటున్న పేదలకు ఇప్పుడు ఆ అవసరం లేదు. ఎందుకంటే ప్రభుత్వమే సన్నబియ్యం ఇంటింటికి పంపిణీ చేస్తుంది. దీంతో ప్రతి పేదవాడు ఇక పస్తులు ఉండాల్సిన అవసరం లేదు. పేదలకు సన్నబియ్యం అందిస్తామని గతం ప్రభుత్వం ప్రకటించినప్పటికీ అమలు చేయలేదు. సాధారణ ఎన్నికల్లో పేదలకు సన్న బియ్యం ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ అధికారంలో వచ్చి సంవత్సరన్నరకాలంలో రేషన్ షాపుల ద్వారా కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తుంది. ఉగాది పండుగ సందర్భంగా సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న బియ్యం పంపిణీ చేపట్టగా ఈ నెల నుండి ఉమ్మడి నల్గొండ జిల్లాలో సన్న బియ్యం పంపిణీ ప్రారంభమైంది. రేషన్ షాపుల ద్వారా రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం అందిస్తుండగా లబ్ధిదారుల ముఖాల్లో ఆనందం నెలకొంది. దీంతో కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు సన్న బియ్యం పంపిణీ వేడుకలు చేపట్టారు. సన్న సన్న బియ్యం రేషన్ గతంలో జరిగిన పిడిఎస్ బియ్యం అక్రమ దందాకు అడ్డుకట్ట పడినట్లేనని భావిస్తున్నారు. శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలో ముఖ్యమంత్రి లబ్ధిదారింట్లో భోజనం చేయనున్నట్లు, పౌర సరఫరా శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి ప్రకటించారు. రాష్ట్రంలోని ఆయా నియోజకవర్గాలలో ప్రజాప్రతినిధులు లబ్ధిదారుల ఇంట్లో భోజనం చేయాలని సన్న బియ్యం సరఫరాలు అలసత్వం వహించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని శుక్రవారం జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆదేశించారు. సన్న బియ్యం సక్రమంగా అందరికి అందేలా చూడాలని చూపించారు దీంతో ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు సన్న బియ్యం పంపిణీని వేడుకల చేసారు. రేషన్ కార్డుదారులు సన్న బియ్యం కోసం రేషన్ షాపుల వద్ద క్యూ దతున్నారు. శనివారం రాత్రి 8 గంటల వరకు బియ్యం కోసం షాపుల వద్ద వేచి ఉండి మరీ బియ్యం తీసుకుని వెళ్లారు.

**సూర్యాపేట జిల్లాలో 4 బియ్యం నిల్వల గోదాములు**

సూర్యాపేట జిల్లాలో రేషన్ దుకాణాలకు బియ్యం సరఫరా చేసేందుకు ప్రభుత్వం నాలుగు ప్రాంతాల్లో ఎంఎల్ఎస్ (మండల లెవల్ స్టాక్) పాయింట్లును ఏర్పాటు చేసింది. సూర్యాపేట, కోదాడ, తుంగతుర్తి, హుజూర్‌నగర్ ప్రాంతాల్లో ఎంఎల్ఎస్ పాయింట్లు ఉన్నాయి. సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా 610 రేషన్‌దుకాణాలు, 3,05,564 రేషన్ కార్డులు ఉన్నాయి. ఈ కార్డుల్లో సుమారు 8.79లక్షల మంది లబ్ధిదారులు ఉండగా, ప్రతి నెల సుమారు 4,750 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని పంపిణీచేస్తున్నారు.

**ఉమ్మడి నల్గొండ జిల్లాలో రేషన్‌కార్డుల వివరాలు**

ఉమ్మడి నల్గొండ జిల్లాలో 71 మండలాలలో 10,07,011 కార్డులు ఉండగా 29,82,694 యూనిట్లకు గాను 19 వేల మెట్రిక్ టన్నుల బియ్యం ప్రతినెల కేటాయిస్తున్నారు. ఇందులో నల్గొండ జిల్లాలో 4.66.008 కార్డులు, సూర్యాపేటలో 3,24,172 కార్డులు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 2,16,831 కార్డులు ఉన్నాయి. గత నవంబర్లో చేపట్టిన ఇంటింటి సర్వేలో 27,753 కార్డులు లేని వారిని గుర్తించారు. కాగా మండలానికి ఒక గ్రామానికి పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని గత నెల జనవరి 26న 7986 మందిని రేషన్ కార్డులకు లబ్ధిదారులుగా ఎంపిక చేశారు. ఇందులో నల్గొండ జిల్లాలో 4976 సూర్యాపేట జిల్లాలో 2100 భువనగిరి జిల్లాలో 910 కుటుంబాలను రేషన్ కార్డుల కోసం ఎంపిక చేశారు. కొత్త రేషన్ కార్డుదారులకు బియ్యం పంపిణీ అలా కాలేదు. దీంతో కొత్త కార్డుదారులు బియ్యం కోసం రేషన్ షాపుల్ కెళ్ళి నిరాశగా వెనుక తిరుగుతున్నారు. నూతన రేషన్ కార్డులు కూడా త్వరితగతిన ప్రభుత్వం అందజేస్తే మరి కొంతమంది నిరుపేదలకు సన్న బియ్యం అందుతాయి. ప్రభుత్వ లక్ష్యం కూడా పూర్తిస్థాయిలో నెరవేరుతుంది.

### ఎన్నడూ లేనంత సంతోషంగా ఉంది..



మాలాంటి పేద కుటుంబాలకు సన్నబియ్యం అన్నం రోజూ తినే అదృష్టం కల్పించిన సీఎం రేవంత్‌రెడ్డికి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి కృతజ్ఞతలు. రేషన్‌షాపువద్ద గతంలో బియ్యం కోసం వెళితే, నిమిషాల్లో ఇచ్చేవారు. ఎవరూ తీసుకోకపోవడంతో తీసుకునేవాళ్లకి వెంటనే ఇచ్చేవాళ్లు. ఈ రోజు రేషన్‌షాపు వద్ద కిక్కిరిసింది. బియ్యం తీసుకోవడానికి దాదాపు రెండు గంటలు పట్టింది. మేం తీసుకున్న బియ్యం బాగున్నాయి. అన్నం చాలా బాగా అయింది. మాకు బియ్యం కొనే బాధ తప్పింది.

*– ఉయ్యాల వెంకటరమణ, ఖానాపూరం గ్రామం, అనంతగిరి మండలం*

### సన్నబియ్యం అన్నం బాగుంది..



మాకు రేషన్‌కింద సన్నబియ్యం వచ్చాయి. మేం వ్యవసాయ కూలీలం. మాకు రేషన్‌కింద ఇచ్చిన బియ్యంతో అన్నం బాగా అయింది. మేం గతంలో మార్కెట్లో కొనే సన్నబియ్యం అన్నం లాగానే ఉంది. ప్రభుత్వమే ఉచితంగా సన్నబియ్యం ఇవ్వడం దంతో పేదకుటుంబాలకు బియ్యం ఖర్చు మిగిలినట్లే..

*– సుందరి సుజాత, అమీనాబాద్, అనంతగిరి*


**Unity Small Finance Bank Limited**
కార్పొరేట్ కార్యాలయము : సెంట్రమ్ హౌస్, విద్యానగరి మార్గ్, కలిన, సాంటాక్రుజ్ (ఈ), ముంబయి - 400098

**స్వాధీనతా ప్రకటన** (స్థిరాస్తుల కొరకు) రూల్ 8(1) చూడుము

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకముదారు దిగువ తెలిపిన తేదీన జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారం క్రింద తెలిపిన రుణగ్రహీత/ సహ రుణగ్రహీతలు/ హామీదారులను నోటీసులో తెలిపిన బకాయి మొత్తమును సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది. కానీ దిగువ తెలిపిన రుణగ్రహీత/ సహ రుణగ్రహీతలు/ హామీదారులు సదరు మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు విధంగా సదరు చట్టము యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ సంతకముదారు క్రింద తెలిపిన **ఆస్తిని తేదిన స్వాధీనము** చేసుకోవడమైనదని రుణగ్రహీతకు/ సహ-రుణగ్రహీతలకు/ హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీతను/ సహ రుణగ్రహీతలను/ హామీదారులను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్** వారికి చెందవలసిన బకాయి మొత్తం మరియు దానిపై వడ్డీ క్రింద వర్తించును. సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ 8లోని నిబంధనల క్రింద మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతను పొందగలరని రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/ హామీదారులను కోరడమైనది.

| రుణగ్రహీత/ సహ-రుణగ్రహీతలు/ హామీదారుల పేరు & రుణ ఖాతా నెం. | డిమాండ్ నోటీసు తేది మరియు రావల్సిన బకాయి మొత్తం |
|---|---|
| 1) అన్సారి ట్రేడర్స్, 2) టి ఎండి ఖాసీం, 3) ఫర్హాన బేగం<br>రుణ ఖాతా నెం.USFBHYDLOAN000005015170<br>స్వాధీనత రకం : లాంఛన ప్రాయంగా<br>స్వాధీనతా తేది : 04.04.2025 | డిమాండ్ నోటీసు తేది : 06.01.2025, తేది : 03.01.2025 నాటికి రూ.52,19,763.10 (రూపాయలు యాభై రెండు లక్షల పంతొమ్మిది వేల ఏడు వందల అరవై మూడు మరియు పైసలు పది మాత్రమే) + వర్తించు వడ్డీ మరియు ఇతర చార్జీలు అదనము. |
| **తనఖా పెట్టిన ఆస్తులు/ సెక్యూర్డ్ ఆస్తి(ల) వివరణ :** రిజిస్ట్రేషన్ జిల్లా సంగారెడ్డి, రిజిస్ట్రేషన్ ఉప జిల్లా పటాన్‌చెరు, పాటిఘణపూర్ గ్రామ పంచాయతీ క్రింద సంగారెడ్డి జిల్లా, పటాన్‌చెరు మండలం, పాటిఘణపూర్ గ్రామం వద్ద సర్వే నెం.223, 224 మరియు 225 లలో 267 చ.గ.లు లేదా 223.2 చ.మీ.ల విస్తీర్ణం గల ప్లాట్ నెం.117 ఓపెన్ ప్లాట్ యావదాస్తి. సరిహద్దులు : (తనఖా డాక్యుమెంట్ల ప్రకారం) తూర్పు : పొరుగువారి ఓపెన్ ల్యాండ్, పడమర : ప్లాట్ నెం.119 & 120, ఉత్తరం : పొరుగువారి ఓపెన్ ల్యాండ్, దక్షిణం: 25' వెడల్పు ప్రతిపాదిత రోడ్. | |
| 1) ఫ్యాషన్ జోన్, 2) దేశం మల్లేష్ గౌడ్, 3) డి. వినయ శ్రీ,<br>రుణ ఖాతా నెం.లు.CFSLHYDLOAN000005001818 &<br>USFBHYDLOAN000005009279<br>స్వాధీనత రకం : లాంఛనప్రాయంగా, స్వాధీనతా తేది : 04.04.2025 | డిమాండ్ నోటీసు తేది : 09.01.2025, తేది : 09.01.2025 నాటికి రూ.47,73,000.08 (రూపాయలు నలభై ఏడు లక్షల డెబ్బై మూడు వేల మరియు పైసలు ఎనిమిది మాత్రమే) + వర్తించు వడ్డీ మరియు ఇతర చార్జీలు అదనము. |
| **తనఖా పెట్టిన ఆస్తులు/ సెక్యూర్డ్ ఆస్తి(ల) వివరణ :** రంగారెడ్డి జిల్లా, ఘట్‌కేసర్ మండలం, గ్రామం మరియు గ్రామపంచాయతీ వద్ద గ్రామ కంఠం బ్లాక్ నెం.8, ఇం.నెం.8-88 ప్రక్కన 140 చ.గ.ల విస్తీర్ణం గల ఓపెన్ ప్లాట్ యావదాస్తి. సరిహద్దులు : (సాంకేతిక వాల్యుయేషన్ రిపోర్ట్ ప్రకారం) : ఉత్తరం : డి. ఇందిర యొక్క ఓపెన్ ప్లాట్, దక్షిణం : రోడ్, తూర్పు : గ్రామపంచాయతీ రోడ్, పడమర : 2' వెడల్పు రోడ్. | |
| తేది: 06.04.2025, ప్రదేశం: తెలంగాణ | సం/- అధీకృత అధికారి, యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ |


## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవు

**సూర్యాపేట ప్రతినిధి ఏప్రిల్ 5(నినాదం న్యూస్):** అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ నరసింహ అన్నారు. శనివారం పట్టణంలోని ఇందిరమ్మ కాలనీలో నాఖాబంది నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీసు సేవలను చేరవేస్తూ జిల్లాలో పోలీసు ప్రజా భరోసా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్డన్ సెర్చ్‌లో భాగంగా అనుమతి లేని 60 ద్విచక్ర వాహనాలను, 5 ఆటోలు, 9.5 లీటర్ల మద్యం ,17 బీర్లను బాటిల్స్ ను సీజ్ చేశామని తెలిపారు. కార్యక్రమంలో సిఐ వీర రాఘవులు



, రాజశేఖర్, ఎస్ఐలు ఆంజనేయులు, సాయిరాం, శ్రీకాంత్, ప్రవీణ్ కుమార్, సైదులు పాల్గొన్నారు.

## ఘనంగా రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి జన్మదిన వేడుకలు


- ముఖ్యఅతిథిగా హాజరైన డిసిసి అధ్యక్షుడు చెవిటి వెంకన్న



**సూర్యాపేట ప్రతినిధి ఏప్రిల్ 5(నినాదం న్యూస్):** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి జన్మదిన వేడుకలను మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు డిసిసి అధ్యక్షుడు చెవిటి వెంకన్న హాజరై భారీ కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు శతాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు సేవ చేసిన కుటుంబం రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి కుటుంబమని కొనియాడారు. దేశ విదేశాలలో ఉద్యోగ అవకాశాలు వచ్చిన పార్టీ కోసం పనిచేస్తున్న గొప్ప నేత సర్వోత్తమ్ రెడ్డి అని అన్నారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీలో ఉన్నత స్థానాన్ని అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అంజద్ అలీ, మార్కెట్ డైరెక్టర్ ధరావత్ వీరన్న నాయక్, మాజీ కౌన్సిలర్లు రాజేందర్, గండూరి రమేష్ ,వేములకొండ పద్మ, కరుణాకర్ రెడ్డి, వాసు, రమేష్, రాంబాబు ,వెంకన్న ,మాణిక్యం, అన్నమయ్య రాము, తదితరులు పాల్గొన్నారు.

## దళిత అభ్యున్నతికి కృషి చేసిన సంఘసంస్కర్త, బాబు జగ్జీవన్ రామ్

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య



**చేవెళ్ల, ఏప్రిల్ 05(నినాదం న్యూస్):** సామాజిక, రాజకీయ ఉద్యమాలను ఏక కాలంలో నడిపిన యోధుడు,దళితుల అభ్యున్నతికై కృషి చేసిన ప్రముఖ సంఘసంస్కర్త రాజకీయ నాయకుడు డా. బాబు జగ్జీవన్ రామ్ అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య అన్నారు. శనివారం డాక్టర్ బాబు జగ్జీవన్ రావు జయంతిని పురస్కరించుకొని చేవెళ్ల నియోజవర్గం నవపేట్ పట్టణ కేంద్రంలో చౌరస్తాలో డా. బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య స్థానిక నాయకులతో కలిసి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నిలు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషిని యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సామా వెంకటరెడ్డి మాజీ ఎంపీటీసీ ఇక్బాల్ మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ కరణం రఘు సీనియర్ నాయకులు ఆనందం కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు శివ ప్రసాద్ నరసింహారెడ్డి మహేందర్ రెడ్డి యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గణపురం ప్రసాద్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు తలారి శేఖర్ పులుమద్ది రాములు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## లబ్దిదారులకు సన్నబియ్యం పంపిణీ



**మల్హార్, ఏప్రిల్ 05 (నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ మండలం మల్లారం రేషన్ షాపులలో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అదేశాల మేరకు స్థానిక కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రతిపేదవాడు సన్నబియ్యంతో కడుపు నిండా బోజనం చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం ఈ పథకానికి శ్రీకారం చుట్టిందన్నారు. అందరి సహకారంతో ఈ కార్యక్రమాన్ని సజావుగా అమలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు నేరడుకొమ్మ రాజేశ్వర్ రావు, మాజీ ఎంపీటీసీ ప్రకాష్ రావు, భూపాలపల్లి జిల్లా కార్యదర్శి ఆవిర్నేనేని రూపేష్ రావు, ఉపాధ్యక్షులు లింగన్నపేట మురళి, మాజీ ఎంపీటీసీ భూక్యా రాజు నాయక్, మాజీ గ్రామ అధ్యక్షులు లింగయ్య, మాజీ వార్డ్ మెంబెర్స్ లింగన్నపేట శ్రీధర్ , మేకల రాజయ్య , కార్యదర్శి మూజం శంకర్, సీనియర్ నాయకులు మెచ్చినేని ఆగారావు, యూత్ అధ్యక్షులు లింగన్నపేట రమేష్, సూరినేని రవీందర్ రావు, అవేరేని పురుషోత్తం, ముక్కనవేని ఐలయ్య, బి, స్వామి రావు, రేషన్ డీలర్స్ రమణయ్య, పురుషోత్తం గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

# బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తా..

- ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**వరంగల్ బ్యూరో (నినాదం న్యూస్):** మహనీయుడు, దేశ మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శనివారం హనుమకొండ అంబేద్కర్ భవన్ లో స్వాతంత్ర్య సమరయోధులు, భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతి ఉత్సవాన్ని షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కెఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిమాట్లాడుతూ దేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ చరిత్రను స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నెహ్రూ, ఇందిరాగాంధీ ప్రధానులుగా ఉన్నప్పుడు బాబూ జగ్జీవన్ రామ్ మంత్రి పదవులను నిర్వర్తించారని అన్నారు. ఆనాటి కుల వివక్షపై పోరాటం చేసిన గొప్ప చరిత్ర వారిదని పేర్కొన్నారు. బాబూ జగ్జీవన్ రామ్, అంబేద్కర్ వంటి మహనీయుల జీవితాలు, చేసిన త్యాగాలు ఎంతో గొప్పవని అన్నారు. డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్, అంబేద్కర్ సమాజ నిర్మాణానికి అందించిన సేవలను, త్యాగాలు, పోరాటాల స్ఫూర్తి ని భావితరాలకు అందించినప్పుడే వారికి నిజమైన నివాళి అని పేర్కొన్నారు. బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహం నెలకొల్పడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహం ఏర్పాటు కు స్థల పరిశీలన కోసం కమిటీ కృషి చేయాలన్నారు. కమిటీ నిర్ణయం మేరకు బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం ఏర్పాటుకు త్వరగా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ అంబేద్కర్, బాబూ జగ్జీవన్ రామ్ మహనీయుల త్యాగాల స్ఫూర్తితోనే తాను ఈ స్థాయికి ఎదిగానని అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ బాబూ జగ్జీవన్ రామ్ ఒక చిన్న కుటుంబం నుండి దేశ ఉప ప్రధాని స్థాయికి ఎదిగారన్నారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు, యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలను ప్రభుత్వపరంగా అందిస్తున్నట్లు తెలిపారు. ఆధునిక పరిజ్ఞానం, నైపుణ్యాలు పెంపొందించే విధంగా ముందుకెళ్తున్నట్లు చెప్పారు. నైపుణ్యాలు పెంపొందించే విధంగా నైపుణ్య శిక్షణభివృద్ధి కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని, జిల్లాలోని పరకాల నియోజకవర్గ పరిధిలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో ఎస్ బి ఐ అర్సెటీ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఉందని, అదేవిధంగా స్టెప్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్, టాస్క్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ఉందన్నారు. దీంతో పాటు ఇప్పుడు మరొక టాస్క్ అనేది కూడా ఎస్టాబ్లిష్ చేసుకుంటున్నామని అన్నారు. ప్రముఖ వ్యాఖ్యాత మఖ్దుమ్ వ్యాఖ్యానం ఆకట్టుకోగా తెలంగాణ సాంస్కృతిక కళాకారులు ఆలపించిన పాటలు అలరించాయి. కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అజిత్ ఖాన్, కార్పొరేటర్ తోట వెంకటేశ్వర్లు, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజు, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి శ్రీలత, ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ కొంగర జగన్ మోహన్, వివిధ సంఘాల నాయకులు మంద కుమార్, బొట్ల భిక్షపతి, చుంచు రాజేందర్, మాజీ కార్పొరేటర్ బోడ డిన్న, గద్దల సుకుమార్, కొమ్ముల బాబు, కూనమల్ల రజిత, నమిండ్ల రవీందర్, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య అకాడమీ, ఇన్ఫినిటీ లెర్న్ 'ఆత్రేయ' ప్రారంభం



- ప్రత్యేకంగా పీ2సీబీజెడ్‌తో నీట్ శక్తివంతం
- ఫలితాలు మెరుగుపరచడమే లక్ష్యంగా ఫిజిక్స్‌సెషన్లు రెట్టింపు

**హైదరాబాద్, ఏప్రిల్ 05 (నినాదం న్యూస్):** ఇండియాలో ఫలితాల ఆధారిత అభ్యాసాన్ని పెద్ద ఎత్తున అందిస్తున్న ఏకైక హైబ్రిడ్ లెర్నింగ్ ప్లాట్ఫారమ్ ఇన్ఫినిటీ లెర్న్, శ్రీ చైతన్య అకాడమీ ఆధ్వర్యంలో ప్రత్యేక నీట్ కోర్సు 'ఆత్రేయ'ను ప్రారంభించాయి. ఇది డిజిటల్ టూల్స్తో పాటు రియల్ టైమ్ పనితీరు ట్రాకింగ్ను సమగ్రంగా అందిస్తుంది. నీట్ అభ్యర్థులకు ఎక్కువగా సవాలుగా నిలిచేది ఫిజిక్స్. దీనిపై ప్రత్యేకంగా దృష్టి పెడుతుంది. ఈ కోర్సులోని ప్రత్యేకత ఏమిటంటే, పీ2సీబీజెడ్ ద్వారా ఫిజిక్స్ సెషన్లను రెట్టింపు చేస్తుంది. విద్యార్థులలో కాన్సెప్ట్ బలాన్ని పెంచి నీట్ లో టాప్ ర్యాంకుల కోసం అవసరమైన శక్తిని అందిస్తుంది. గత కొన్ని సంవత్సరాల్లో నీట్-యూజీకు దరఖాస్తుదారుల సంఖ్య స్థిరంగా పెరుగుతుంది. 2020లో 15 లక్షల రిజిస్ట్రేషన్ల నుంచి 2024లో 24 లక్షలకు పైగా రిజిస్ట్రేషన్లు నమోదయ్యాయి. గత దశాబ్దంలో శ్రీ చైతన్య అకాడమీ ఒక లక్షకు పైగా డాక్టర్లను తయారు చేసింది. ఏఐఐఎంఎస్ ఢిల్లీ లాంటి ప్రఖ్యాత వైద్య విద్యా సంస్థలలో చేర్పించడంలో కీలక పాత్ర పోషించింది. ఏఐఐఎంఎస్ ఢిల్లీలో 24 శాతం డాక్టర్లు ఈ అకాడమీ నుంచే ఉన్నారు. గత రెండు సంవత్సరాలలో నీట్ ఆల్ ఇండియా ర్యాంకులో ఒకటో ర్యాంకు సాధించిన విద్యార్థులు కూడా ఇక్కడ నుంచే వచ్చారు. శ్రీ చైతన్య అకాడమీ సుస్థిర బోధనా విధానంతో రూపొందించిన ఆత్రేయ 11వ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేకంగా రూపుదిద్దబడింది. ఇందులో అత్యుత్తమ నీట్ ఫ్యాకల్టీ గైడ్ చేయడం ద్వారా విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించే అవకాశాలు మెరుగవుతాయి. ఆత్రేయలో విద్యార్థుల ప్రదర్శనను రియల్ టైమ్ లో విశ్లేషణ జరుగుతుంది. విద్యార్థులు ఎదుర్కొంటున్న జ్ఞాన లోపాలను గుర్తించి, వారికి సరిపోయే కస్టమైజ్డ్ అభ్యాస పథకాలను సూచించడంలో టెక్నాలజీ ప్రధాన పాత్ర పోషిస్తుంది. ఈ కోర్సులో ప్రత్యేక ఆకర్షణ పీ2 సీబీజెడ్ ఫీచర్ ద్వారా ప్రతి రోజు ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీలకు ఒక్కో దానికి ఒక గంట 15 నిమిషాల పాటు నాలుగు క్లాసులు ఉంటాయి. అదనంగా ఫిజిక్స్ ప్రాక్టీస్ కోసం ప్రత్యేకంగా ఒక గంట సెషన్ ఉంటుంది. దీంతో విద్యార్థులు నీట్ సంసిద్ధతను సమర్థవంతంగా నిర్వహించగలుగుతారు. విద్యార్థుల మానసిక ఆరోగ్యం కోసం స్ట్రెస్- రిలీఫ్ వర్క్షాప్స్, కౌన్సెలింగ్ సెషన్లు కూడా ఇందులో భాగంగా ఉంటాయి, తద్వారా విద్యార్థుల హోలిస్టిక్ డెవలప్మెంట్ సాధ్యం అవుతుంది.

ఈ సందర్భంగా ఇన్ఫినిటీ లెర్న్ సహ వ్యవస్థాపకురాలు, శ్రీ చైతన్య గ్రూప్ సీఈఓ, డైరెక్టర్ శ్రీమతి సుష్మ బొప్పన మాట్లాడుతూ 'ఆత్రేయ ద్వారా నీట్ కోచింగ్ను కొత్త దిశలో తీసుకెళ్లాం. వ్యక్తిగత గైడెన్స్కు ఆధునిక ఏఐ టెక్నాలజీని మిళితం చేయడం ద్వారా విద్యార్థుల అభ్యాసాన్ని విప్లవాత్మకంగా మార్చుతున్నాం. మా ఏఐ ప్లాట్ఫామ్లోని రియల్ టైమ్ అనలిటిక్స్, టాప్ నీట్ ఫ్యాకల్టీతో విద్యార్థుల ప్రగతికి తక్షణ పరిష్కారాలు అందించగలుగుతున్నాం. ఇది వారి ఎంబీబీఎస్ కలను నిజం చేయడంలో సహాయపడుతుంది. నీట్ సంసిద్ధత అంటే కేవలం చదువు మాత్రమే కాదు, భావోద్వేగ స్థిరత్వం కూడా అవసరం. ఆత్రేయలో ఈ రెండింటినీ దృష్టిలో పెట్టుకుని విద్యార్థులు తమ ప్రయాణంలో ఏకాగ్రతతో, ఆత్మ విశ్వాసంతో ముందుకెళ్లేలా సంపూర్ణ అభివృద్ధి కోసం ప్రయత్నం చేస్తున్నామని' తెలిపారు. ఈ సందర్భంగా ఇన్ఫినిటీ లెర్న్ (శ్రీ చైతన్య) వ్యవస్థాపక సీఈఓ ఉజ్జ్వల్ సింగ్ మాట్లాడుతూ 'అభ్యాసం అనేది ఒక ప్రయాణం.

మా మంత్రవాక్యం 'బచ్చా సీఖా కి నహీ' ఆధారంగా ఆ ప్రయాణాన్ని స్పష్టంగా సాగించేందుకు అవసరమైన సాధనాలను విద్యార్థులకు అందిస్తున్నాం. టాప్ కాలేజీల్లో అడ్మిషన్లలో సాధించడమే మా లక్ష్యం. అందుకు అనుగుణంగా ప్రతి అభ్యర్థిని శక్తివంతం చేయడమే మా మిషన్. ముఖ్యంగా విద్యార్థులు బలహీనంగా ఉన్న అంశాలను దృఢంగా చేయడంపై దృష్టి పెడుతున్నాం. మా ప్రత్యేక పీ2 సీబీజెడ్ దృక్కోణం (ఫిజిక్స్ సెషన్లను రెట్టింపు చేయడం, కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీపై కేంద్రీకృత బోధన) ద్వారా, విద్యార్థులు సాధారణంగా కష్టంగా భావించే ఫిజిక్స్లో ప్రతిభ కనబర్చడమే కాదు, ఇతర సబ్జెక్టుల్లోనూ కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీ అగ్రస్థాయిలో నిలవగలుగుతున్నారని' తెలిపారు.

## క్రమశిక్షణ విద్య ఉంటే విజయం సొంతం

- సెరినిటి స్కూల్ కరస్పాండెంట్ జంగిరెడ్డి



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి,ఏప్రిల్05,(నినాదం న్యూస్):** నాగారం సెరినిటి మోడల్ హైస్కూల్ లో ఆరు ఏడు ఎనిమిది తొమ్మిది తరగతులకు ఐఐటి ఫౌండేషన్ పరీక్షల్లో గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు సెరినిటి స్కూల్ కరస్పాండెంట్ నోముల జంగి రెడ్డి, ముఖ్యకార్యదర్శి నోముల వసంత రెడ్డి లు గోల్డ్ మెడల్స్ సాధించిన విద్యార్థిని విద్యార్థులకు మెడల్స్ ను బహుకరించారు. ఈ సందర్భంగా సెరినిటీ స్కూల్ కరస్పాండెంట్ నోముల జంగి రెడ్డి మాట్లాడుతూ విద్యతో పాటు విద్యార్థులు క్రమశిక్షణ ను అలవర్చుకోవాలని అన్నారు. సెరినిటీ స్కూల్ ఎంతోమంది విద్యార్థిని విద్యార్థులకు బంగారు భవిష్యత్తును ఇచ్చి తీర్చిదిద్దిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సెరినిటీ స్కూల్ ఏఓ సుబ్బారావు, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పురుషులతో సమానంగా మహిళలు నిలుస్తున్నారు

- పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి ప్రతినిధి, (నినాదం న్యూస్):** నేడు పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో సమవుజ్జీలుగా నిలుస్తున్నారన్నారని, మహిళలు ఆత్మస్థైర్యంతో జీవించడం శుభపరిణామమని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం చందానగర్ డివిజన్ పరిధిలోని క్రిస్టల్ గార్డెన్స్ లో జరిగిన పి.ఆర్.కె చారిటబుల్ ఫౌండేషన్ చైర్మన్ కోటేశ్వరరావు ఆధ్వర్యంలో మహిళ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా విచ్చేసి సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డితో కలిసి విజేతలకు బహుమతులు ప్రధానం చేసి, అంతర్జాతీయ మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంధర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ మహిళల కోసం సంస్కృతిక ప్రదర్శనలు, నిరుపేద మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించడం చాలా అభినదించదగ్గ విషయమని అన్నారు. మహిళలు వంటింటికె పరిమితం కాకుండా అందివచ్చిన అవకాశాలను పునికిపుచ్చుకొని అన్ని రంగాలలో ప్రావీణ్యం సాధించాలన్నారు. ఎంచుకున్న రంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించి ఇతరులకు ఆదర్శంగా నిలవాలని, ఆర్థిక స్వాలంబన పొందాలని సూచించారు. మహిళలను గౌరవించడం ప్రతిఒక్కరి బాధ్యత అని గుర్తుచేశారు. ఇంత అభివృద్ధి చెందిన ఆధునిక సమాజంలో కూడా ఇంకా మహిళలను చిన్న చూపు చూస్తూ, కించపరుస్తూ, వారి మీద అఘాయత్నాలు చేస్తున్న మానవ మృగలను కఠినంగా శిక్షించాలని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం మహిళల కోసం చేపట్టిన అద్భుతమైన సంక్షేమ, సంరక్షణ, కార్యక్రమాల నేపథ్యంలో మహిళ దినోత్సవ సంబరాలను అంబరాలు తాకేలా ఘనంగా నిర్వహించుకోవలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళ సోదరీమణులు పాల్గొన్నారు.

## జగ్జీవన్ రామ్ పోరాటం నేటితరానికి స్ఫూర్తిదాయకం



**సూర్యాపేట ప్రతినిధి ఏప్రిల్ 5(నినాదం న్యూస్):** అణగారిన వర్గాల హక్కుల సాధన కొరకు భారత మాజీ రాష్ట్రపతి బాబు జగ్జీవన్ రామ్ పోరాటం నేటి తరానికి స్ఫూర్తి దాయకమని తెలుగుదేశం పార్టీ నల్లగొండ నియోజకవర్గ ఇన్చార్జి ఎల్. వి యాదవ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎస్సీ కళాశాల వద్దగల బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంటరానితనం నిర్మూలన కోసం స్వచ్ఛంద సంస్థను . స్థాపించి కృషిచేసిన మహ నీయుడని కొనియాడారు. వివిధ శాఖలలో మంత్రిగా పనిచేసిన ఆయన భారత దేశ అభివృద్ధిలో కీలకపాత్ర పోషించారని తెలిపారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు, చంద్రబాబు నాయుడు బడుగు బలహీన దళిత వర్గాల కోసం నిరంతరం కృషి చేస్తున్నారని గుర్తు చేశారు .ఈ కార్యక్రమంలో కూరెళ్ళ విజయ్ కుమార్, గుండు వెంకటేశ్వర్లు, ఇస్తారి భూతం వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం




## రామో విగ్రహవాన్ ధర్మః

రామో విగ్రహవాన్ ధర్మః అన్నారు. అంటే మూర్తీభవించిన ధర్మస్వరూపుడు శ్రీరామచంద్రుడు. మానవుడు ఎలా నడుచుకోవాలో..ఎలా ఉండాలో చెప్పిన మార్గమే రామాయణం. వాల్మీకి మహర్షి రామాయణం కావ్యాన్ని అందించి ప్రపంచానికి మార్గం చూపిన మహానుభావుడు. రాముడు ఎంతగొప్పవాడో... రామాయణాన్ని రచించిన వాల్మీకి మహర్షి కూడా అంతే గొప్పవడాని చెప్పాలి. భూమ్మీద రాముడు మానవుడిగా నడయాడి ధర్మాన్ని ఆచరించి చూపిన మహానుభావుడు. అందుకే మహాత్ముడైన రాముడి నడక నేటికీ అనుసరణీయంగా మారిందని చెప్పుకుంటుంటాం. అవతార పురుషుడుగా, మానవాళికి మంచి మార్గాన్ని చూపేందుకు మనిషి రూపంలో భూమి మీద జన్మించిన మహావిష్ణువు ఎందరికో ఇలువేల్పుగా నిత్యం నీరాజనాలందుకుంటున్న వాడు శ్రీరామ చంద్రప్రభువు. సాక్షాత్తు శ్రీమహావిష్ణువు మానవుడిగా అవతరించిన అవతారం రామావతారం. రామాయణ కాలాన్ని త్రేతాయుగంగా చెప్పుకుంటున్నా అది ఎప్పుడు జరిగిందన్నది ఇప్పటికీ లెక్క కట్టలేకున్నా, ఆ సీతారాములు మాత్రం నిత్యం మన ఇళ్లలో కొలువై ఉంటున్నారు. వాల్మీకి మహర్షి విరచిత రామాయణ మహాకావ్యానికి అంతటి ఉత్కృష్టత ఉంది. శ్రీమహావిష్ణువు పరిపూర్ణ మానవుడిగా దాల్చిన అవతారం శ్రీరామావతారం. మానవ రూపంలో భూమిపై అడుగుపెట్టిన ఆ దివ్యమూర్తి పురుషోత్తముడిగా ఎలా ఉండాలో ఆచరణలో చూపించాడు. చైత్ర మాసం నవమినాడు జన్మించిన శ్రీరాముడు ప్రజాశ్రేయస్సే లక్ష్యంగా రామరాజ్యాన్ని నెలకొల్పాడు. రామాయణం సకల ధర్మాలకు నిధి. రామాయణ కథానాయకుడు ధర్మాలన్నీ మూర్తీభవించినట్టున్న శ్రీరామచంద్రుడు. ఇంతటి సకల ధర్మసారం కనుకనే రామాయణం నేటికీ ధర్మాలన్నిటికీ ప్రామాణిక మైంది.వాల్మీకి శోకంతో చెప్పిన శ్లోకం ఛందోబద్ధ మైనదని, దాన్ని అనుసరించి రామాయణ మహాకావ్యాన్ని రచించమని బ్రహ్మ అన్నాడు. లోకంలో పర్వతాలు, నదులు,సముద్రాలు ఉన్నంత కాలం రామాయణం విరాజిల్లుతూ శాశ్వత కీర్తిని సంపాదించుకొని ఉంటుందని చెప్పాడు. మహర్షి వాల్మీకి ఆదికవే కాక వేదాంతి, దార్శనికుడు, తపస్వి, ప్రజలకు మార్గదర్శకుడు కూడా. అలాంటి వాల్మీకి రామాయణ రచన కోసం బ్రహ్మ నుంచి ప్రేరణ పొందాడు. ఓ రోజున ఆయన శిష్యులతో కలిసి తమాసా నదీ తీరానికి స్నానం కోసం వెళ్లినప్పుడు క్రౌంచపక్షుల జంటలోని మగపక్షిని ఓ వేటగాడు బాణంతో కొట్టాడు. ఆ దెబ్బకు ఆ పక్షి కిందపడి ప్రాణాలను విడిచింది. ఆ దృశ్యాన్ని చూసిన మహర్షి హృదయం కరుణ రసంతో ద్రవించింది. కళ్లు చెమ్మగిల్లాయి. కంఠం గద్గదమైంది. వెంటనే 'మానిషాద' అనే శ్లోకం ఆయన నోటివెంట అప్రయత్నంగా వచ్చింది. మనసు ఎంతో కల్లోలమైంది. ఆ పరి÷–థసితులలో మరోసారి బ్రహ్మదేవుడు వాల్మీకికి ధైర్యం చెప్పి ఆశీర్వదించాడు. బ్రహ్మదేవుడి ఆ మాటలు వాల్మీకికి మరింత ప్రేరణనిచ్చాయి. ఆ వెంటనే ఆయన యోగాసీనుడై రామచరితంలోని ఘట్టాలను, దృశ్యాలను తన మనోనేత్రంతో చూడగలిగాడు. ఆ వెంటనే రామాయణ రచనకు అంకురార్పణ జరిగింది. ఆయనకు సంబంధించిన ప్రధానమైన పండుగ శ్రీరామనవమి. చైత్రశుద్ధ నవమినాడు పునర్వసు నక్షత్రంలో కర్కాటక లగ్నంలో మధ్యాహ్నం పన్నెండు గంటలకు అభిజిత్ ముహుర్తంలో శ్రీరామచంద్రుడు జన్మించాడు. అందుకే ఈ పుణ్యదినాన్ని తరతరాలుగా శ్రీరామనవమి పండుగగా అందరూ నిర్వహించు కుంటున్నారు. అలాగే శ్రీరాముడి కళ్యాణం, రాముడు రావణుడిని జయించి అయోధ్యకు తిరిగి వచ్చింది కూడా నవమి నాడేనని పెద్దలు చెబుతారు. అందుకే నవమికి ప్రాధాన్యం ఏర్పడింది. విశ్వామిత్రుడితో అరణ్యానికి వెళ్లిన రాముడు స్వయంవరంలో శివధనస్సును విరిచి సీతను పరిణయమాడాడు. శ్రీరాముడి వివాహం ఆహ్వానాన్ని తెలుసుకున్న దధరథుడు మిథిలకు ప్రయాణమయ్యాడు. చతురంగ బల సమేతుడై వశిష్ఠ వామ దేవ తదితర మహర్షులను వెంటపెట్టుకుని మిథిలానగరానికి చేరాడు. దశరథ మహారాజు ఆగమన వార్తను తెలుసుకుని జనక మహారాజు తన పురోహితుడైన శతానందుడిని వెంటపెట్టుకుని ఎదురు వెళ్లి సాదరంగా స్వాగతం పలికి ఆహ్వానించాడు. తన కుమార్తెను శ్రీరామచంద్రుడికి భార్యగా స్వీకరించమని అభ్యర్థించాడు. దశరథ మహారాజు ఎంతో సంతోషంతో తన సమ్మతిని చెప్పడంతో జనకుడి ఆనందానికి అవధులు లేవు. వెంటనే తన తమ్ముడైన కుశధ్వజుడిని పిలిపించి కల్యాణానికి కావాల్సిన ఏర్పాట్లన్నీ త్వరితగతిన చేశాడు. దశరథ మహారాజు పురోహితుడైన వశిష్ఠ మహర్షి విశ్వామిత్రుడు అంగీకారాన్ని తీసుకుని దశరథ మహారాజు వంశ వృక్షాన్ని వివరించి చెప్పాడు. దశరథుడి వంశంలో బ్రహ్మ, మరిచీ, కశ్యపుడు, సూర్యుడు, మనువు, ఇక్ష్వాకుడు, దిలీపుడు, రఘువు లాంటి ఉత్తములు జన్మించారని, కనుక దశరథుడి వంశవృక్షం మహోన్నత మైందని వశిష్టుడు వివరించాడు. ఈ సందర్భంలో జనక మహారాజు వధువు పక్షం వారు వివాహ సమయంలో ఎంత వినమ్రంగా ఉంటారనటానికి చక్కని ఉదాహరణగా ప్రవర్తించాడు. తన వంశవృక్షాన్ని తానే స్వయంగా వివరించి చెప్పటంలో ఈ వినమ్రత కనుపిస్తుంది. తన వంశంలో నిమిచక్రవర్తి, మిధిచక్రవర్తి, జనకుడు, ఉదావసుడు, నంది వర్ధనుడు, హ్రస్వరోముడు, జనకుడు ఇలా వివరించారు. ఇలా తనవంశ వృక్షాన్ని స్వయంగా దశరథ మహారాజుకు వివరించాడు జనకుడు. ఈ విధంగా పరస్పరం వంశ వృక్షాల వివరణ అయిన తరువాత కల్యాణానికి అంతా సిద్ధమయ్యారు. శ్రీరామ చంద్రప్రభువుకు సీతమ్మను, లక్ష్మణుడికి ఊర్మిళను భరతుడికి మాండవిని, శత్రుఘ్నుడికి శ్రుతకీర్తినిచ్చి వివాహం ఎంతో వైభవంగా జరిపించారు. ఆ తరవాత సీతాకళ్యాణం బాగా ప్రాచుర్యంలోకి వచ్చింది. అంతా సీతారాముల లాగా వైభవంగా వివాహ మహోత్సవం జరుపుకోవాలని, అంత నిరాడంబరంగా జీవించాలని కోరుకుంటారు. అందుకే రాముడు, సీత ఆదర్శ పురుషులయ్యారు. నిత్యం వారు మనకు ఆరాధ్యులు అయ్యారు.

# రాజు ధర్మ స్వరూపుడైన దేశమే కోసల

## సకల సందలకు నిలయం అయోధ్య



అయోధ్య,ఏప్రిల్5(ఆర్ఎన్ఎ): రాజు ధర్మ స్వరూపుడే కాకుండా ప్రజలు కూడా ధర్మ స్వరూపులైతే ఎలా ఉంటుందో రామాయణంలో తెలుస్తుంది. అందుకే అయోధ్యానగర ప్రజలు అందరు ఎంతోగొప్పగా చెప్పుకొంటుండేవారు. ఆ నగరం లోపల వివిధ ఆకారాలు గల రాజభవనాలు, మందిరాలు ముచ్చటగా ఉండి నగర శోభను ఇనుమడింప చేస్తుండేవి. అక్కడ నిరంతరం అసంఖ్యాక విద్వాంసులు కనిపిస్తుండే వారు. సమస్త సంపదలకు, అంతులేని సుఖసంతోషాలకు నిలయంగా అయోధ్యా నగరం భాసిల్లుతూ ఉండేది. అంతటి గొప్ప రాజధాని నగరం ఉన్న దేశమే కోసల దేశం. ప్రజలకు ఆయువు, ఆరోగ్యం, భాగ్యాలకు కొదవలేదు, ఒక్కమాటలో చెప్పాలంటే అదొక దివ్యభూమి. ఆ దేశంలో ప్రజలలో భక్తిప్రపత్తులను పెంపొందించేందుకు అధిక సంఖ్యలో చక్కటి దేవాలయాలుండేవి. బాటసారులకు దాహం తీరుస్తూ, వారికి హాయినిచ్చే చలివేంద్రాలు ఎన్నెన్నో ఉండేవి. ఆ దేశంలోని చెరువులు ప్రజల స్నానాది అవసరాలను తీర్చుతూ ప్రకృతిసిద్ధమైన సహజసౌందర్యంతో అలరారుతుండేవి. ధర్మనిర్ణయ సభలతోనూ, సమాజానికి సంబంధించిన ఉత్సవాలతోనూ కోసల దేశం ప్రతిరోజు కళకళలాడుతుండేది. రాముడు కోసల దేశపు ప్రభువు. ఆ దేశానికి రాజధాని అయోధ్య. ఆ దేశం, ఆ ముఖ్యపట్టణం ఆనాడు ఎంత గొప్పగా ఉండేవో రాముడు భరతుడితో మాట్లాడిన సందర్భంలో ప్రకటితమవుతుంది. రామాయణం అయోధ్యకాండలో అయోధ్య, కోసల దేశాల విశేషాలు వివరంగా ఉన్నాయి. రఘువంశంలో ఉన్న పూర్వులు అసహాయశూరులు. అలాంటి ఎందరెందరో రాజులకు శత్రుదుర్భేద్యమైన అయోధ్యా నగరం రాజధానిగా ఉండేది. అంత పటిష్ఠంగా ఉండి శత్రువులెవరు ఆ నగరాన్ని సమీపించే పరిస్థితి లేనందువల్లే ఆ నగరానికి అయోధ్య అనే పేరు సార్థకమైంది. నగరం నాలుగు దిక్కులా దృఢమైన ద్వారాలుండేవి. లోపల ఎప్పుడూ రథ, అశ్వ, గజ బలాలు సంసిద్ధంగా ఉండేవి. వేల సంఖ్యలో బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యులు నిరంతరం తమ తమ ధర్మాలను నిర్వర్తిస్తూ ఉండేవారు. పచ్చని పంటచేలు, పశుసంపద వర్ధిల్లుతుండేది. హింస కానీ, మద్యమాంసాల వినియోగం కానీ కోసల దేశంలో లేనేలేదు. రఘువంశ రాజులేలిన కోసల దేశంలోని ప్రజలు వర్షాల మీద మాత్రమే ఆధార పడి వ్యవసాయం చేసేవారు కాదు. నదీజల సౌకర్యాలను వినియోగించుకుంటూ వ్యవసాయాన్ని చక్కగా వృద్ధి చేసుకుంటూ దేశాన్ని రమణీయంగా సస్యశ్యామలంగా ఉంచుతుండేవారు. పెద్దపులులులాంటి క్రూరజంతువుల బాధలు, అగ్నిభయం, చోరభయం ఉండేవేకావు. పాడిపంటలతోనే కాక సహజవనరులు, ఖనిజసంపదలతో విలసిల్లుతుండేది కోసల దేశం. వ్యవసాయం, పశుపాలన, వాణిజ్యం తదితర వృత్తుల్లో జీవించేవారు. ఆనాటి ప్రజల నాగరికతా విశేషాలు, నగర నిర్మాణ చాతుర్యాలు, కేవలం వర్షాధారిత పంటలేకాక, నదీజలాలను సద్వినియోగం చేసుకొనే నీటిపారుదల సౌకర్యాలు ఎన్నెన్నో గొప్పగొప్పగా ఉండేవని అవగతమవు తుంది. ధర్మబద్ధమైన పాలనతో ప్రభువులు, అంతే ధర్మబద్ధమైన జీవన విధానాలతో ప్రజలు ఆనాడు నడుచుకున్నారు.

# ఉప్పు సత్యాగ్రహ ఉద్యమంలో తెలుగు వారి భాగస్వామ్యం

తొమ్మిది దశాబ్దాల క్రితం 1930 ఏప్రిల్ 6 న మహాత్మా గాంధీ దండిలో ఉప్పు చట్టాలను ఉల్లంఘించి, వేలాది మందితో నిరసన తెలిపి, లక్షలాది మందిని చైతన్య పరిచిన సంఘటన. ఉప్పు పన్నును ధిక్కరిస్తూ మహాత్మా గాంధీ,1930 మార్చి 12 నుండి 1930 ఏప్రిల్ 6 వరకు, 384 కిలోమీటర్ల దూరం, వేలమంది సత్యాగ్రహులతో కలిసి పాదయాత్ర చేసి గుజరాత్ లోని దండి వద్ద ఉప్పు తయారు చేసి స్ఫూర్తిని కల్పించిన మరిచి పోలేని నేపథ్యం. భారత దేశ స్వాతంత్ర్య సమర చరిత్రలో బ్రిటిషు పాలనకు వ్యతిరేకంగా జరిపిన శాసనోల్లంఘనలో భాగంగా, మహాత్మా గాంధీ నేతృత్వంలో భారత జాతీయ కాంగ్రెసు జరిపిన అహింసాయుత సత్యాగ్రహమే ఉప్పు సత్యాగ్రహం. అది మహాత్మా గాంధీచే ప్రారంభించ బడిన ఒక అహింసా ప్రచారోద్యమం. ఇది బ్రిటిష్ రాజ్ కు వ్యతిరేకంగా జరిగింది. ఉప్పుపై పన్ను చెల్లిం చేందుకు నిరాకరించి, మార్చి 12, 1930న చేప ట్టిన దండి యాత్రనే ఉప్పు సత్యాగ్రహంగా పేర్కొంటారు. సంపూర్ణ స్వరాజ్యం కోసం బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా చేపట్టిన ఉద్యమాల సారమే ఈ ఉప్పు సత్యాగ్రహం. ఈ యాత్ర సబర్మతి ఆశ్రమం నుంచి ఎనభై మందితో ప్రారంభమై గుజరాత్ లోని సముద్ర తీరంలో ఉన్న పల్లెటూరు దండి వరకూ సాగింది. కనుక దీనికి ఉప్పు సత్యాగ్రహ కార్యక్రమంగా పేర్కొంటారు. కోట్లమంది భారతీయులపై బ్రిటిష్ రాజ్ వేసే ఉప్పు పన్నుకు వ్యతిరేకించిన మౌన నిరసన కార్యక్రమం అది. దానిని దండి సత్యాగ్రహం అనీ, దండి యాత్ర అనీ, దండి మార్చ్ అనీ పిలుస్తారు. 1920 – 22 నాటి సహాయ నిరాకరణోద్యమం తరువాత ఈ మార్చ్ బ్రిటిష్ అధికారానికి అత్యంత ముఖ్యమైన వ్యవస్థీకృత సవాలు విసిరింది. 1930 జనవరి 26 న భారత జాతీయ కాంగ్రెస్ సంపూర్ణ స్వరాజ్య నినాదం ప్రకటించిన వెంటనే దండి సత్యాగ్రహం మొదలైంది. ఉప్పు పన్ను బ్రిటిష్ రాజ్ పన్ను ఆదాయంలో 8.2% వరకూ ఉంటుంది. పేద భారతీయులకు చాలా భారంగా ఉండే పన్ను ఇది. ఉప్పు తయారీనే నిరసనకు, సత్యాగ్రహానికి తాను ఎందుకు ఎంపిక చేసిందీ వివరిస్తూ గాంధీ... "గాలి, నీరూ... ఆ తరువాత బహుశా ఉప్పే జీవితానికి అత్యవసరం" అని అని పేర్కొన్నారు. ఉప్పు చట్టాలను ధిక్కరించడం ద్వారా గాంధీ శాసనోల్లంఘనను ప్రారంభిస్తారని ఫిబ్రవరి 5 న వార్తా పత్రికలు రాసాయి. ఉప్పు సత్యాగ్రహం మార్చి 12 న అహ్మదాబాదు లోని సబర్మతి ఆశ్రమంలో ప్రారంభమై ఏప్రిల్ 6 న దండిలో ముగుస్తుందని పత్రికలు



పేర్కొన్నాయి. ఉప్పు పన్నును ధిక్కరిస్తూ మహాత్మా గాంధీ,1930 మార్చి 12 నుండి 1930 ఏప్రిల్ 6 వరకు, 384 కిలోమీటర్ల దూరం, వేలమంది సత్యాగ్రహులతో కలిసి పాదయాత్ర చేసి గుజరాత్ లోని దండి వద్ద ఉప్పు తయారు చేసారు. శాసనోల్లంఘన ఉద్యమంలో ఎక్కువ మంది పాల్గొనేలా స్ఫూర్తినిచ్చే బలమైన ప్రారంభ ఘటనగా దండి యాత్ర ఉపయోగ పడింది. మహాత్మా గాంధీ తన 79 మంది సత్యాగ్రహ వాలంటీర్లతో సబర్మతి ఆశ్రమంలో ఈ యాత్రను ప్రారంభించారు. ఈ సత్యాగ్రహం ప్రారంభానికి కొన్నిరోజులకు ముందే బ్రిటిష్ వారు గాంధీని మార్చి 5, 1930 న అరెస్టు చేశారు. ఈ సత్యాగ్రహం దాదాపు ఒక సంవత్సర కాలం నడిచింది. ఈ సత్యాగ్రహం మూలంగా దాదాపు 80,000 వేలకు పైగా భారతీయులు కారాగారాల పాలయ్యారు. లక్షల కొద్దీ భారతీయులు స్వాతంత్రోద్యమం పట్ల ఆకర్షితులయ్యారు. దండి మార్చిలో మహాత్ముడితో పాటు 79 మంది అనుచరులు పాల్గొన్నారు. ఆంధ్ర ప్రాంతం నుంచి దండి మార్చిలో గాంధీతో పాటు నడిచిన ఏకైక తెలుగు వ్యక్తి యెర్నేని సుబ్రహ్మణ్యం. తర్వాత కాలంలో ఆయన గాంధీ సిద్ధాంతాలతో కొమరవోలులో ఒక ఆశ్రమాన్ని స్థాపించారు. నెల్లూరులో ఉప్పు సత్యాగ్రహం నిర్వహించిన దండు నారాయణ రాజును నాటి ప్రభుత్వం అరెస్టు చేసి జైల్లో పెట్టడంతో ఆయన అక్కడే మరణించారు. ఉప్పు సత్యాగ్రహం సమయం లోనే 'కవిరాజు' త్రిపురనేని రామస్వామి చౌదరి... "వీర గంధము తెచ్చినారము వీరులెవ్వరొ తెల్పుడి" అనే గేయ కవితను రాశారు. మాక్సిం గోర్కీ రాసిన రష్యన్ నవల 'ది మదర్'ను 'అమ్మ' పేరుతో తెలుగులోకి అనువదించిన క్రొవ్విడి లింగరాజు ఈ ఉద్యమ సమయంలోనే దేశ ద్రోహం నేరంపై జైలుకెళ్లారు. బ్రహ్మ జోస్యుల సుబ్రహ్మణ్యం సీతానగర ఆశ్రమాన్ని స్థాపించారు. దీన్నే 'ఆంధ్రా దండి'గా పిలుస్తారు. ఉప్పు సత్యాగ్రహం సందర్భం లోనే కేంద్ర శాసన సభకు రామదాసు పంతులు, శాసన మండలి సభ్యత్వానికి స్వామి వెంకటాచలం రాజీనామాలు చేశారు. ఉప్పు చట్టాలను ఉల్లఘించి బులుసు సాంబమూర్తి, ఉన్నవ లక్ష్మీనారాయణ ( మాలపల్లి నవల రచయిత), ఖాసా సుబ్బారావు లాఠీ దెబ్బలు తిన్నారు. టంగుటూరి ప్రకాశం పంతులు మద్రాసులోని తన నివాసం వేదవనంలో సత్యాగ్రహ కేంద్రాలను ఏర్పాటు చేశారు. విశాఖ పట్నంలో తెన్నేటి విశ్వనాథం, మచిలీ పట్నంలో అయ్యదేవర కాళేశ్వరరావు, రాయలసీమ పరిధిలో కల్లూరి సుబ్బారావు ఉప్పు సత్యాగ్రహానికి నాయకత్వం వహించారు. నెల్లూరులోని మైపాడు బీచ్‌లో బెజవాడ గోపాలరెడ్డి ఉప్పు తయారు చేసి ప్రజలకు అమ్మారు. అలా లక్షలాది మంది తమ సొంత ఉప్పును తయారు చేసుకున్నారు.


**రామ కిష్టయ్య సంగన భట్ల, 9440595494**



# సత్యమే రామాయణ విశిష్టత

## లక్షల ఏళ్లయినా చెదరని సత్యనిష్ట

లోకంలో సత్యమే భగవత్ స్వరూపం. ఆ భగవంతుడే రామచంద్రుడి రూపంలో భూమ్మీద అవతరించాడు. ఆయన ఆచరణంతా సత్యమే. ఆయన ఆయుధమూ సత్యమే. అందుకే లక్షల ఏళ్లయినా రామాయణం చెక్కు చెదరలేదు.రామాయణ కథకు ఇంతటి ప్రాచుర్యం ఎందు కొచ్చిందంటే అది సత్యానికి ఉన్న ప్రాధాన్యం వల్లనే అని గుర్తించాలి. అది ఎలా సత్యమైంది అనంటే దానికి సాక్షి పురుషోత్తముడైన శ్రీరామచంద్రుడే. రామాయణ అవతరణ విశేషాలను పరిశీలిస్తే ఈ విషయాలన్నీ అవగతమవుతాయి. సంపదలన్నీ సత్యం మీదనే ఆధారపడి ఉంటాయి. అన్నింటికీ సత్యమే ఆధారం. సత్యంకంటే శ్రేష్ఠమైనది సృష్టిలో ఇంకొకటి ఏదీ లేదు. వేదవేదాంగాలు, సకల శాస్త్రాలు సత్యం మీదనే ఆధారపడి ఉన్నాయి. లోకమంతా సత్యాన్ని ఆశ్రయించి ఉంటుంది. రుషులు, దేవతలు శ్రేష్ఠమైనది సత్యమేనని భావిస్తూ సత్యాన్ని అనుసరిస్తుంటారు. అందుకే లోకంలోని సత్యవాదులు మాత్రమే భగవంతుడి నిలయమైన పరంధామానికి చేరుతుంటారు. శ్రీరామచంద్రుడు రూపుదాల్చిన సత్యస్వ రూపుడు అని రామాయణం ప్రతిపాదిస్తుంది. ఆ స్వామి తన తండ్రిని సత్యసంధుడిగా చేయటమే తన ముఖ్యకర్తవ్యమని రామాయణంలో వివరించి చెప్పాడు. సత్యలోకప్రభువు, స్వయంభువు అయిన బ్రహ్మదేవుడు స్వయంగా వాల్మీకి మహర్షికి సాక్షాత్కరించి రామాయణాన్ని రచించమని ప్రేరేపించాడు. అంతేకాదు శ్రీరామ చరిత విశేషాలన్నీ వాల్మీకి మహర్షికి సహజంగానే స్ఫురిస్తూ ఉంటాయని ఆ మహర్షికి వరాన్ని కూడా ఇచ్చాడు. ఆ వర ప్రభావంతో రామచరితమంతా స్పష్టంగా వాల్మీకి కళ్లముందు కనిపించింది. ఆ విశేషాలన్నిటినీ రామచంద్రప్రభువు రాజ్యమేలే రోజుల్లోనే ఆ మహర్షి చక్కగా శ్లోకబద్ధం చేశాడు. అంతేకాదు ఆ శ్రీరామచంద్రుడి కుమారులైన కుశలవులిద్దరికీ ఆ శ్లోకాలన్నీ కంఠస్థం అయ్యేలా చెప్పాడు. దానితోపాటుగా ఆ సోదరుల చేతనే రాబోయే సంఘటనలతో సహా ఆ వృత్తాంతాన్నంతా పాడించాడు కూడా. కుశలవులు రామాయణాన్ని గానం చేసింది ఏ మారుమూల ప్రదేశంలోనో, రాముడి విషయాలు తెలియని ఏ ఒకరిద్దరి దగ్గరో కాదు సాక్షాత్తూ శ్రీరామచంద్రప్రభువు నిండు కొలువు తీరి




ఉన్నప్పుడే. దానంతటినీ రాముడు చక్కగా విన్నాడు. ఎవరైనా ఓ వ్యక్తి తనకు సంబంధించిన విషయాలను తన ఎదుట ఇతరులు వివరించి చెబుతున్నప్పుడు ఆ విషయాలు తనకు సంబంధించినవి కాకపోతే వాటిని ఖండిస్తాడు. కుశలవులు గానం చేసిన తన చరితం ఆసాంతం రాముడు విన్నాడు. వాటిలో ఏవైనా అసత్యాలు, కల్పనలు ఉంటే సత్యవాక్యపాలకుడైన రాముడు కచ్చితంగా ఆనాడు వాటిని ఖండించి ఉండేవాడు. రాముడే కాదు రాముడితోపాటు ఆ నిండుసభలో ఇంకా ఎందరెందరో ప్రముఖులు, రాముడి విషయాలన్నీ తెలిసినవారు కూడా ఉన్నారు. వారు కూడా కుశలవులు గానం చేసిన విషయాలలో దోషాలున్నాయని, అసత్యాలు ఉన్నాయని, కల్పనలు ఉన్నాయని అనలేదు. ఇదే రామాయణం సత్యమైనదని, అసలు సత్యమే రామాయణమని నమ్మేందుకు గీటురాయి. అలా సత్యవాక్య పాలకుడైన రామచంద్రుడి ఆమోదముద్ర ఆ మహాకావ్యానికి లభించింది. రామాయణంలో కథానాయకుడు, సత్యస్వరూపుడు అయిన రామచంద్రుడి లీలావిశేషాలు తెలుసుకొన్నవారికి తమ జీవితాలలో సత్యాన్నే అనుసరించాలన్న సంకల్పం కనిపిస్తుంది. అందుకే రామాయణం నిత్యపారాయణ గ్రంథమైంది. రాముడు భగవంతుడి అవతారమే అయినా లోకానికంతటికీ ఆదర్శప్రాయుడైన ఒక మహాపురుషుడయ్యాడు.

# భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినం

నాలుగున్నర దశాబ్దాల క్రితం ఇదే రోజున అంటే ...1980 లోక్‌సభ ఎన్నికల ముందు భారతీయ జనతా పార్టీ పేరుతో ఎప్రిల్ 6న కొత్త రాజకీయ పార్టీని స్థాపించారు. 1951 అక్టోబర్ 21న ఢిల్లీలో శ్యాంప్రసాద్ ముఖర్జీ భారతీయ జనసంఘ్ పార్టీని ఏర్పాటు చేశాడు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ భావనలపై ఏర్పాటు చేసిన ఈ పార్టీకి ఎన్నికల చిహ్నంగా దీపం గుర్తు లభించింది. 1952లో జరిగిన పార్లమెంటు ఎన్నికలలో ఈ పార్టీకి 3 లోక్‌సభ స్థానాలు లభించాయి. అందులో ఒక స్థానం పార్టీ స్థాపకుడైన శ్యాంప్రసాద్ ముఖర్జీ విజయం సాధించింది. 1967 తరువాత ఈ పార్టీ బలపడింది.రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ భావనలపై ఆధారపడిన పార్టీ కావడంతో ఈ పార్టీ హిందూ జాతీయవాద లక్షణాలను కలిగిఉంది. ఈ పార్టీలో ప్రముఖ స్థానాలను కలిగిన నాయకులు కూడా ఆర్.ఎస్.ఎస్ కార్యకర్తలే. 1964లో ఏర్పడిన విశ్వ హిందూ పరిషత్తు ఈ పార్టీకి సన్నిహితంగా ఉంది. జవహర్ లాల్ నెహ్రూ కాలంలో ఆయన సోషలిస్టు భావనలకు విసుగు చెందిన పలు భారతీయ జాతీయ కాంగ్రెస్ నేతలు ఈ పార్టీ పట్ల ఆకర్షితులయ్యారు. రాజస్థాన్, గుజరాత్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలలో ఈ పార్టీ ఉనికి నిలుపుకుంది. 1975లో దేశంలో ఇందిరా గాంధీ ప్రభుత్వం అత్యవసర పరిస్థితి విధించడంతో విపక్షాలకు చెందిన పలు నేతలను ఎలాంటి కారణం లేకుండానే జైళ్ళకు తరలించారు. అదే కాలంలో భారతీయ జనసంఘ్ ప్రముఖ నేతలు కూడా జైలుజీవితం గడిపారు. 1977లో అత్యవసర పరిస్థితిని తొలిగించి ఎన్నికలు జరుపడంతో దేశంలో మారిన రాజకీయ సమీకరణాల వలన భారతీయ జనసంఘ్‌తో పాటు భారతీయ లోక్‌దళ్, కాంగ్రెస్ (ఓ), సోషలిస్ట్ పార్టీలు కలిసి ఉమ్మడిగా జనతా పార్టీని ఏర్పాటు చేసు కున్నాయి. 1951లో శ్యాంప్రసాద్ ముఖర్జీ చే స్థాపించబడిన జనసంఘ్ 1977లో జనతా పార్టీలో విలీనం చేయబడింది. ఎన్నికలలో ఈ పార్టీ విజయం సాధించడంతో భారతదేశంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన తొలి కాంగ్రెసేతర ప్రభుత్వంగా జనతా ప్రభుత్వం పేరు సంపాదించింది. మురార్జీ దేశాయ్ నేతృత్వం వహించిన జనతా ప్రభుత్వంలో పూర్వపు జనసంఘ్ నేతలైన అటల్ బిహారీ వాజపేయికి విదేశాంగ మంత్రిత్వ శాఖ లభించగా, లాల్ కృష్ణ అద్వానీకి సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ లభించింది. జనతా ప్రభుత్వం విచ్ఛిన్నం కావడంతో 1980 లోక్‌సభ ఎన్నికల ముందు జనసంఘ నేతలు జనతా పార్టీ నుండి బయటకు వచ్చి భారతీయ జనతా పార్టీ పేరుతో ఎప్రిల్ 6న కొత్త రాజకీయ పార్టీని స్థాపించారు. ప్రస్తుతం భారతీయ జనతా పార్టీ భారత దేశంలో ప్రముఖ జాతీయ రాజకీయ పార్టీలలో ఒకటి. రాజకీయ కురు పితామహుడు అటల్ బిహారీ వాజపేయి భారతీయ జనతా పార్టీకి తొలి అధ్యక్షుడిగా పనిచేశారు. 1980లో ప్రారంభించిన ఈ పార్టీ దేశములోని హిందూ అధిక సంఖ్యాక వర్గం యొక్క మత సాంఘిక, సాంస్కృతిక విలువల పరిరక్షణను ధ్యేయంగా చెప్పుకుంటుంది. సాంప్రదాయ సాంఘిక నియమాలు, దృఢమైన జాతీయ రక్షణ దీని భావ జాలాలు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రధానపాత్ర పోషిస్తున్న సంఘ్ పరివార్ కుటుంబానికి చెందిన వివిధ రకాల హిందూ జాతీయవాద సంస్థలు భారతీయ జనతా పార్టీకి కార్యకర్తల స్థాయిలో గట్టి మద్దతు ఇస్తున్నాయి. 1989 తరువాత ఈ పార్టీ బలపడింది. అటల్ బిహారీ వాజపేయి 3 సార్లు ప్రధానమంత్రి పదవిని కూడా చేపట్టినారు. భాజపా, అనేక ఇతర పార్టీల మద్దతుతో 1999 నుండి 2004 వరకు భారతదేశ ప్రభుత్వము భారత కేంద్ర ప్రభుత్వాన్ని పాలించింది. దాని సీనియర్ నాయకులైన అటల్ బిహారీ వాజపేయి ప్రధానిగాను, లాల్ కృష్ణ అద్వానీ ఉప ప్రధాన మంత్రిగానూ పనిచేశారు. జాతీయ ప్రజాస్వామ్య కూటమిలో ప్రధాన పార్టీ అయిన భాజపా, భారత పార్లమెంటులో ప్రధాన ప్రతిపక్షముగా 2014 మే వరకు కొనసాగింది. సార్వత్రిక ఎన్నికలలో లోక్ సభ లోని 543 స్థానాలకు మునుపెన్నడూ లేనన్ని 281 స్థానాలు గెలుచుకున్న భాజపా (మిత్ర పక్షాలతో కలిసి జాతీయ ప్రజాస్వామ్య కూటమికి 337 స్థానాలు) నరేంద్ర మోడీ నాయకత్వంలో అధికారం చేబట్టింది. 2019 సార్వత్రిక ఎన్నికల్లో లోక్ సభ ఎన్నికల్లో 303 స్థానాల్లో విజయం సాధించింది. నరేంద్ర మోడీ నాయకత్వంలో మళ్లీ అధికారం చేపట్టింది. 2024 జూన్ 4, 5 తేదీలలో ప్రకటించ బడిన ఎన్నికల ఫలితాలలో 543 స్థానాలలో అధికారంలో ఉన్న ఎన్‌డీఏ కూటమి 293 స్థానాలతో మెజారిటీ సాధించగా, ఇందులో బీజేపీ పార్టీ స్వంతంగా గెలుచుకున్న 240 సీట్లు ఉన్నాయి. అలా ప్రస్తుతం మూడవసారి నరేంద్ర మోడీ ప్రధానిగా కేంద్ర ప్రభుత్వంగా కొనసాగుతున్నది.

## రోజాను అరెస్ట్ చేయాలంటే
# వారెంట్ ఉండాలి

- దమ్ము కాదని అంటూ రవినాయుడు సెటైర్లు

**విజయవాడ, ఏప్రిల్ 5(నినాదం న్యూస్) :** రోజాను అరెస్ట్ చేయాలంటే వారెంట్ ఉండాలని శాప్ చైర్మన్ రవినాయుడు మాజీ మంత్రి రోజాపై సంచలన వ్యాఖ్యలు చేశారు. రవినాయుడు మాట్లాడుతూ.. రోజాను అరెస్ట్ చేయడానికి దమ్ము అవసరం లేదు.. వారెంట్ ఉంటే చాలు అని తెలిపారు. రోజా అవినీతిపై పూర్తి స్థాయి విచారణ జరుగుతోంది.. రోజా జైలుకు వెళ్లడం గ్యారంటీ-.. నిరుపేదల క్రీడాకారులకు చెందిన 119కోట్లను రోజా దోచేశారు.. రోజా నోటి దూల వల్లే వైసీపీకి 11సీట్లు వచ్చాయి.చంద్రబాబును ఏకవచనంతో మాట్లాడితే చూస్తూ ఊరుకునేది లేదు.. వెన్నెలో తిరిగే రోజాకు ఏపీలో జరిగే అభి వృద్ధి, సంక్షేమం గురించి ఏం తెలుస్తుందని అన్నారు. తిరుపతిలో వైసీపీ నేతలు పగటివేషగాళ్లలాగా తయారయ్యారు. విద్యుత్ ఛార్జీలను పెంచేది ఎన్న విషయం భూమన అభినయరెడ్డికి తెలియకపోవడం విడ్డూరం. విద్యుత్ ఛార్జీలపై బహిరంగ చర్చకు అభినయరెడ్డి సిద్ధమా..? భూమన అభినయ రెడ్డికి కనీస పరిజ్ఞానం కూడా లేదు.. టీడీఆర్ బాండ్ల కుంభకోణంలో అసలు పాత్రధారి భూమన అభినయరెడ్డి అని విమర్శించారు.

## కుటుంబంతో
## కలసి పోయిన సీఎం చంద్రబాబు

- వారింట్లో వారికే స్వయంగా టీ సరఫరా



**అమరావతి, ఏప్రిల్ 5(నినాదం న్యూస్) :** ఓసామాన్యుడి ఇంటికవి వెళ్లి వారిని పరామర్శించిన సిఎం చంద్రబాబు... వారింట్లో వారికే చాయ్ అందిం చారు. తానే స్వయంగా ప్లేట్లో పెట్టుకుఇన కుటుంబ సభ్యులకు స్వయం గా అందించారు. ఈ సంఘటనతో వారంతా ఆశ్చర్యానికి గురయ్యారు. పేదలకు సేవ చేస్తూ.. వారికి అన్నివేళలా అందుబాటు-లో ఉంటానని సీఎం చంద్రబాబు మరోసారి చాటిచెప్పారు. ఎన్టీఆర్ జిల్లా ముప్పాళ్లలో చంద్రబాబు శనివారం పర్యటించారు. అక్కడ నిర్వహించిన బాబు జగ్జీ వన్ రామ్ జయంతి వేడుకల్లో పాల్గొని నివాళి అర్పించారు. పీ-4 కార్య క్రమంలో భాగంగా బంగారు కుటు-ంబాలతో సీఎం మాట్లాడారు. ఓ సామాన్యుడి ఇంటికి వెళ్లిన సీఎం.. కుటుంబసభ్యులను ఆప్యాయంగా పలకరించారు. స్వయంగా కాఫీలు అందించారు. బా గోగులు అడిగి తెలుసుకున్నారు. చిన్నారులతో సరదాగా మాట్లాడారు. సీఎం చంద్రబాబు చొరవకు ఆ కుటుంబసభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.


# హెపాటైటిస్ పరీక్షల నిర్ధారణ

- 205మందికి పాజిటివ్ రిజల్ట్స్

**కోనసీమ, ఏప్రిల్ 5(నినాదం న్యూస్) :** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా లోని కాట్రేనికోన మండలం పల్లం గ్రామంలో హెపాటైటిస్ బీ, సీ వైరస్ నిర్ధారణ పరీక్షలు కొనసాగుతున్నాయి. ఇప్పటి వరకు ర్యాండమ్ గా 2, 197 మందికి పరీక్షలు చేయగా.. 205 మందికి పాజిటివ్ వచ్చింది. అయితే, ర్యాండమ్ టెస్ట్ లో పాజిటివ్ వచ్చిన వారికి అమలాపురంలోని ప్రభుత్వ హాస్పిటల్ లో ఏలిసా పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఇక నుంచి ర్యాండమ్ గా కాకుండా గ్రామంలో అందరికి టెస్ట్ లు చేయాలని అధికా రులు నిర్ణయం తీసుకున్నారు. కాగా, గ్రామంలో దాదాపు 15 వేల జనా భా ఉంది. ఇక, హెపా-టైటిస్ బీసీ వైరస్ ప్రభావం ఎక్కువగా ఉంటే కాలేయంపై ప్రభావం చూపిస్తుందని వైద్యులు తెలిపారు. లైంగిక సంప ర్కం, బ్లడ్ ట్రాన్స్ ఫర్, సూదులు, సిరంజీల ద్వారా హైపాటటీ-స్ వైరస్ వ్యాప్తి చెందుతుందని వెల్లడించారు. ఈ కేసులు విస్తరించకుండా అధికా రులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. వ్యాధి నిర్ధారణ అయిన తర్వాత వారికి చికిత్స చేస్తున్నారు.

## మహిళల స్టాళ్లను పరిశీలించిన సీఎం చంద్రబాబు


- మహిళా పథకాలతో ఉన్నతంగా ఎదగాలని సూచన
- బాలికల వసతి గృహం సదర్శించి విద్యార్థులతో ముచ్చట్లు



**అమరావతి, ఏప్రిల్ 5(నినాదం న్యూస్) :** బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సంద ర్భంగా చందర్లపాడు మండలం, ముప్పాళ్లలో శనివారం నిర్వహించిన ప్రజా వేదిక కార్యక్రమం సందర్భంగా సాంఘిక సంక్షేమ శాఖ, ఎస్సీ కార్పొరేషన్, విభిన్న ప్రతిభావంతుల శాఖ తదితర శాఖలు ఏర్పాటుచేసిన స్టాళ్లను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సందర్శిం చారు. ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీతో కూడిన సెర్ప్ ఉన్నతి వడ్డీలేని రుణా ల మంజూరుకు సంబంధించిన స్టాల్‌ను సందర్శించి.. మహిళలతో మాట్లాడారు. మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం అమలు చేస్తున్న కార్య క్రమాలు, పథకాలను సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా ఎదగాలని సూచించారు. విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ద్వారా వివిధ కేటగిరీలకు చెందిన పదిమంది లబ్ధిదారులకు రూ. 3,40,200 విలువైన ఉపకరణాలు అందించారు. ఒక్కో-ట్రై సైకిల్ రూ. 60 వేలు కాగా.. రూ. 1,80,000 విలువైన మూడు బ్యాటరీ -ట్రైసైకిళ్లను లబ్ధిదారులకు అందజేశారు. డిగ్రీ కోర్సులు చేస్తున్న నలుగురు విభిన్న ప్రతిభావంతులకు ఒక్కొక్కటి రూ. 35 వేలు విలువైన ల్యాప్‌ట్యాప్‌లను అందజేశారు. ఒక్కొక్కటి రూ. 8,500 విలువైన రెండు వీల్‌చైర్‌లను లబ్ధిదారులకు అందజేశారు. అదేవిధంగా రూ. 3,200 విలువైన వినికిడి యంత్రాన్ని లబ్ధిదారునికి అందించారు. ఇకపోతే ముప్పాళ్లలోని బాలికల గురుకుల సంక్షేమ వసతి గృహాన్ని, పాఠశాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సందర్శించారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతిలో పాల్గొనడానికి ముప్పాళ్ల వెళ్లిన సీఎం చంద్రబాబు గురుకుల పాఠశాలకు వెళ్లారు. ఈ సందర్భంగా అక్కడి విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. పాఠశాల అంతా కలియదిరిగారు. వంటశాల, భోజనశాలలో పరిశుభ్రతను పరిశీలించారు. కోడిగుడ్లు, బియ్యం, కూరగాయలు, సరుకుల నాణ్యతను పరిశీలించారు. భోజనం రుచిగా, నాణ్యతతో అందిస్తున్నారా అని విద్యార్థులను అడిగి సీఎం తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్ధేశిరచిన మెనూ ప్రకారం అల్పాహారం, భోజనం అందిస్తున్నారా అని అడిగారు. అనంతరం డార్మెటరీని పరిశీలించారు.

# జగ్జీవన్‌రామ్ సేవలు ఎప్పటికీ అజరామరం

- ఆయన జీవితం అందరికీ ఆదర్శనం : చంద్రబాబునాయుడు



**అమరావతి, ఏప్రిల్ 5(నినాదం న్యూస్) :** సమసమాజ స్థాపన కోసం భారత మాజీ ఉప ప్రధానమంత్రి జగ్జీవన్‌రామ్ ఎంతో కృషిచేశారని, ఆయన సేవలను ఎప్పటికీ మరు వలేమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. శనివారం ఎన్టీఆర్ జిల్లాలోని ముప్పాళ్లలో సీఎం చంద్రబాబు పర్యటించారు. ముప్పాళ్లలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యలను అడిగి తెలుసు కున్నారు. పీ4లో 'మార్గదర్శి-బంగారు కుటుంబం' కింద ఎంపికైన వారిని సత్కరించి ప్రశంసా పత్రాలు అందజేశారు. ప్రజావేదికలో సీఎం చంద్రబాబు ప్రసంగించారు. ఏపీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. అందరి ఆలోచనా విధానంలో మార్పు రావాలని సీఎం చంద్రబాబు సూచించారు. సమాజంలో అందరికీ అవకాశాలు కల్పించాలని సీఎం చంద్రబాబు అన్నారు. మానవ జీవన ప్రమాణాలు మెరుగుపడాలని చెప్పారు. పీ4లో భాగంగా 'మార్గదర్శి-బంగారు కుటుంబం' కింద.. ఏపీలో 20 లక్షల కుటుంబాలను ఎంపిక చేశామని ప్రకటించారు. 2047 నాటికి ప్రపంచంలోనే భారత్ అగ్రగామిగా నిలుస్తుం దని తెలిపారు. దేశంలో రెండో తరం సంస్కరణలకు శ్రీకారం చుట్టామని అన్నారు. ఏపీ ఆర్థిక వ్యవస్థ ఇబ్బందికర పరిస్థితుల్లో ఉందని చెప్పారు. నాయకుడు దూరదృష్టితో ఆలోచిస్తేనే సమాజం బాగుపడుతుం దన్నారు. ఏపీలో సంపద సృష్టించే ప్రయత్నం చేస్తున్నా మని తెలిపారు. సంపద సృష్టించి పేదలకు పంచుతా మని అన్నారు. అందరి భవిష్యత్ బాగు కోసమే తమ ఆలోచన అని తెలిపారు. పిల్లలను బాగా చదివిస్తేనే ప్రపంచాన్ని ఏలుతారని సీఎం చంద్ర బాబు పేర్కొన్నారు. అందరి భవిష్యత్ బాగు కోసమే తమ ఆలోచన అని సీఎం చంద్రబాబు తెలిపారు. దేశం లో ఉన్న ఏ వ్యక్తీ పేదరికంలో ఉండకూడదని అన్నారు. దేశంలోనే ఎక్కువ పెన్షన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీ అని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. దీపం-2 కింద ఏడాదికి 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. 30 ఏళ్ల క్రితమే మహిళల కోసం డ్వాక్రా సంఘాలను తీసుకొచ్చామని గుర్తుచేశారు. ఆర్థికంగా పైకి ఎదిగిన వారు.. ఆర్థికంగా వెనుకబడిన వారికి సహాయ పడాలని పిలుపునిచ్చారు. అందరికీ సమాన అవకాశాల కోసమే పీ4 విధానమని స్పష్టంచేశారు. గతంలో పీ3 విధానం వల్ల రోడ్లను బాగుచేసుకున్నామని తెలిపారు. గత జగన్ ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల అప్పులు చేసి పోయిందని ఆరోపించారు. తమది మానవతా దృక్పథంతో పనిచేసే ప్రభుత్వమని ఉద్ఘాటించారు. అట్టడుగున ఉన్నవారికి చేయూత అందించాలని సీఎం చంద్రబాబు చెప్పారు. ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికీ తల్లికి వందనం అందజేస్తామని సీఎం చంద్రబాబు మాటిచ్చారు. జనాభా పెరుగుదల అత్యంత ముఖ్యమని చెప్పారు. దేశంలో ఉన్న ఏ వ్యక్తీ పేదరికంలో ఉండకూడదని తెలిపారు.

## ప్రజల మనస్సులు గెలుచుకున్న జగ్జీవన్‌రామ్ : పురందేశ్వరీ



**అమరావతి, ఏప్రిల్ 5(నినాదం న్యూస్) :** ముప్పై ఏళ్లుగా ఆయన మంత్రిగా పని చేస్తూ ప్రజలకు సేవలు అందించారని బీజేపీ ఏపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. ఇప్పుడు ఉన్న పీడీఎస్ వ్యవస్థను జగజ్జీవన్ రామ్ ప్రారంభించారని గుర్తుచేశారు. శనివారం బీజేపీ రాష్ట్ర కార్యాల యంలో మాజీ ఉప ప్రధాని జగజ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా నేతలు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి బీజేపీ ఏపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి, మధుకర్, షేక్ బాజీ, ఇతర నేతలు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా దగ్గుబాటి పురంధేశ్వరి మాట్లాడారు. జగజ్జీవన్ రామ్ బాల్యం నుంచి ఎన్నో పోరాటాలు చేశారని అన్నారు. పాఠశాల స్థాయిలోనే వివక్షను ఎదుర్కొని అవమానాలకు గురయ్యారని చెప్పారు. కులాల వారీగా సమాజాన్ని విభజించడం సరికాదని బాల్యంలోనే చైతన్యాన్ని నిరూపించుకున్నారని అన్నారు. మతపరమైన అంశాల్లో ఎక్కడా మార్పులు చేయలేదు.. తల దూర్చలేదని తేల్చి చెప్పారు. భక్తుల కోసం ఇచ్చిన భూములను సరిగా వినియోగిస్తున్నారా లేదా అనేది సరి చేయడానికి మార్పులు చేశారన్నారు. 2013 సంవత్సరంలో ఎన్నికలకు కొన్ని నెలలు ముందు ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం వక్ఫ్ యాక్ట్‌ను సవరణ చేశారని అన్నారు. మైనార్టీ బోర్డును డైల్యూట్ చేసి.. కావాల్సిన వారు బోర్డులు పెట్టుకోవచ్చని మైనార్టీల్లో విభజన తెచ్చారన్నారు. 2013లో యూపీఏ ప్రభుత్వం ఆనాడు ఓటు బ్యాంకు రాజకీయాలు చేసిందని విమర్శించారు.కళాశాల స్థాయిలో కూడా ఏదోక పోరాటం చేస్తూనే ఉన్నారని తెలిపారు. 40 ఏళ్ల పాటు పార్లమెంటేరియన్‌గా ఉండటం చాలా గొప్ప విషయమని దగ్గుబాటి పురందేశ్వరి చెప్పారు. 1977లో కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చి జనతాలో చేరారని దగ్గుబాటి పురందేశ్వరి తెలిపారు. దేశానికి ఆయన అందించిన సేవలను అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. మన సైనికులను హతమారుస్తున్న సమయంలో పొరుగు దేశంలోకి వెళ్లి ఉగ్రవాద సంస్థలను హతమార్చారని అన్నారు. జమ్ము కాశ్మీర్ భారతదేశంలో అంతర్ భాగం అని చెప్పారని గుర్తుచేశారు. శరణార్దులుగా వచ్చిన వారికి సిటిజన్ షిప్ ఇచ్చి ఆశ్రయం కల్పించారని ఉద్ఘాటించారు. 500 సంవత్సరాల బారతీయుల కల రామమందిరం నిర్మాణాన్ని నిజం చేశారని తెలిపారు. ట్రిపుల్ తలాక్‌ను తొలగించి ముస్లిం మహిళలకు స్వేచ్ఛను ఇచ్చారని చెప్పారు. మోదీ సారథ్యంలో ఎన్డీఏ కూటమి అసాధ్యాలను సుసాధ్యం చేసిందని అన్నారు. వక్ఫ్ సవరణ చట్టం బిల్లును కూడా లోక్ సభ, రాజ్యసభల్లో ఆమోదించారని తెలిపారు. ముస్లింల గురించి అందరూ మాట్లాడటమే తప్పు.. వారి క్షేమం కోసం చేసిన ఘనత మోదీదేదని.. అయితే రాష్ట్రపతి ఈ బిల్లును త్వరలో ఆమోదిస్తారని భావిస్తున్నామని అన్నారు. చట్ట రూపంలో అమల్లోకి వచ్చాక.. ఫలితాలను అందరూ చూస్తారని తెలిపారు. సరైన చర్చ జరగకుండా ఈ చట్టం చేశారని సోనియా తమపై అపవాదు వేశారని దగ్గుబాటి పురందేశ్వరి చెప్పుకొచ్చారు. ధార్మిక కార్యక్రమాలకు ఎవరైనా భూమి ఇస్తే అది వక్ఫ్ ఆస్తులు అవుతాయని దగ్గుబాటి పురందేశ్వరి స్పష్టం చేశారు. ఇచ్చిన భూములను ఉద్దేశించిన కార్యక్రమానికి నిర్వహిస్తున్నారా లేదా అని పరిశీలించడానికి వక్ఫ్ బోర్డు వచ్చిందని తెలిపారు. వక్ఫ్ బోర్డు నిర్వహించే బాధ్యతల్లో ఇంకా సమర్థవతంగా చేయడానికి మార్పులు చేశారని అన్నారు. ఎన్డీఏ కూటమి కేంద్రంలో ఎస్సీ కులాల అభ్యున్నతి కోసం చాలా కార్యక్రమాలు చేస్తూ వస్తున్నారని తెలిపారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద మహిళల పేరుతో ఇళ్లు కేటాయిస్తున్నారని చెప్పారు. చదువుల్లో ముందుకు వెళ్లేలా ఎస్సీ, ఎస్టీ కులాల వారికి స్కాలర్ షిప్‌లు అందిస్తున్నారని అన్నారు. స్టార్ట్ అప్ ఇండియా, స్టాండప్ ఇండియా కార్యక్రమాలను ప్రధానమంత్రి నరంద్ర మోదీ తీసుకు వచ్చారని తెలిపారు. యువతను పారిశ్రామిక వేత్తలకు తీర్చిదిద్ది, పది మందికి ఉపాధి కల్పించేలా చేశారని అన్నారు. డి.ఐ.సి.సి.ఐ (డిక్కీ) అనే పారిశ్రామిక సంస్థను దళితుల అభ్యున్నతి కోసం అమల్లోకి తీసుకు వచ్చారని చెప్పారు. బాబూ జగజ్జీవన్ రామ్ సేవలను ఆదర్శంగా తీసుకుని మోదీ అనేక పథకాలను అమల్లోకి తెచ్చారని దగ్గుబాటి పురందేశ్వరి తెలిపారు. అసాధ్యాన్ని సుసాధ్యాన్ని చేసే నాయకత్వం బీజేపీకి ఉందని ప్రజలకు సగర్వంగా చెబుతున్నానని దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు.వక్ఫ్ భూమిగా పరిగణిస్తే.. ఇక దానిని ఎవరూ ప్రశ్నించడానికి లేదు.. వక్ఫ్ ఆస్తిగా తీసుకోవడమేనని స్పష్టం చేశారు. దేశ వ్యాప్తంగా తొమ్మిదన్నర లక్షల ఎకరాల భూమి వక్ఫ్ కింద ఉందని దగ్గుబాటి పురందేశ్వరి గుర్తుచేశారు.

## పీఠాపురం నియోజకవర్గంలో వేడెక్కిన వాతావరణం

- టీడీపీ, జనసేన కార్యకర్తల పోటాపోటీ నినాదాలు
- ఒకనొక సమయంలో నాగబాబును అడ్డగించిన టీడీపీ కార్యకర్తలు

**అమరావతి, ఏప్రిల్ 5(నినాదం న్యూస్) :** పిఠాపురం నియోజకవర్గంలో ఎమ్మె ల్సీ కొణిదెల నాగబాబు పర్యటనలో టీడీపీ, జనసేన కార్యకర్తలు పోటా పోటీ బల ప్రదర్శనతో వాతావరణం వేడెక్కింది. ఎమ్మెల్సీ నాగబాబు పర్య టనను టీడీపీ కార్యకర్తలు అడుగడుగునా అడ్డుకుంటున్నారు. కుమారపురంలో సీసీ రోడ్లు ప్రారంభోత్సవ కార్యక్రమానికి నాగబాబు వెళ్లగా.. టీడీపీ కార్యకర్తలు జైవర్మ, జై టీడీపీ అంటూ నినాదాలు చేశారు. దానికి ప్రతిగా జై జనసేన, జై పవన్ కళ్యాణ్ అంటూ జనసేన కార్యకర్తలు ప్రతి నినాదాలు చేశారు. అంతే కాకుండా ఒకరునొకరు నెట్టుకున్న పరిస్థితి. అయితే నాగబాబు చేస్తున్న ప్రారంభోత్సవాలకు టీడీపీ ఇన్‌ఛార్జ్ వర్మకు ఆహ్వానం లేకపోవడంతో ఈ రగడ చెలరేగినట్లు తెలుస్తోంది. గడిచిన రెండు రోజులుగా కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో జనసేన, టీడీపీ పార్టీలు పోటాపోటీగా నినాదాలు చేసుకోవడం చర్చనీయాంశంగా మారింది. ఎమ్మెల్సీగా నాగబాబు పదవీ బాధ్యతలు చేపట్టాక శుక్రవారం తొలిసారి పిఠాపురం నియోజకవర్గంలో ఎమ్మెల్సీ హోదాలో పర్యటించారు. అందులో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ క్రమంలో కార్యక్రమానికి హాజరైన టీడీపీ కార్యకర్తలు జై వర్మ అంటూ నినాదాలు చేశారు. దీంతో అక్కడే ఉన్న జనసేన కార్యకర్తలందరూ జై పవన్ అంటూ నినాదాలు చేశారు. ఇరుపార్టీలు తమ నేత గురించి పొగుడుతూ నినాదాలు చేయడంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. అయితే రెండో రోజు పర్యటనలో భాగంగా ఈరోజు పిఠాపురంలో సీసీ రోడ్ల శంకుస్థాపనకు భారీ బందోబస్తుతో నాగాబాబు రాగా.. అదే సమయంలో అక్కడే ఉన్న జనసేన కార్యకర్తలు, తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు ఇరువురు కూడా నినాదాలు చేశారు. జై వర్మ అంటూ టీడీపీ కార్యకర్తలు నినాదాలు చేయగా.. జై పవన్ అంటూ జనసేన కార్యకర్తలు పోటాపోటీగా నినాదాలు చేశారు. ఈ క్రమంలో జనసేన కార్యకర్తలు కొందరు టీడీపీ శ్రేణుల దగ్గరగా వచ్చి నినాదాలు చేయడంతో ఇరు వర్గాల మధ్య తోపులాట చోటు చేసుకుంది. ఎమ్మెల్సీగా నాగబాబు పిఠాపురంలో వచ్చిన సందర్భంలో టీడీపీ ఇన్‌చార్జ్ వర్మను ఆహ్వానించలేదని టీడీపీ శ్రేణులు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. జరిగిన జనసేన ప్లీనరీ సమావేశంలో నాగబాబు చేసిన వ్యాఖ్యలు కొంత కలకలం సృష్టించాయి. పిఠాపురంలో పవన్ గెలుపుకు తానే కారణమని ఎవరైనా అనుకుంటే వారి ఖర్మ అంటూ నాగబాబు చేసిన వ్యాఖ్యలు అప్పట్లో పెను దుమారాన్ని రేపాయి. మరీ దీనిపై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ ఎలా స్పందిస్తారో వేచిచూడాలి.

# 30వేల మంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేస్తాం

- కొత్తగా 20 వేల జీవనోపాధి యూనిట్ల ఏర్పాటు
- మెప్మా వెబ్ సైట్, మెప్మా మొబైల్ యాప్ ప్రారంభించిన మంత్రి




**విజయవాడ, ఏప్రిల్ 5(నినాదం న్యూస్) :** ఈ ఆర్థిక సంవత్సరంలో 30వేల మంది మహిళా పారిశ్రామికవేత్తలను తయారుచేయడమే లక్ష్యంగా మెప్మా ప్రణాళిక రూపొందించింది. ప్రస్తుతం ఉన్న పదివేల జీవనో పాధి యూనిట్లతో పాటు కొత్తగా 20 వేల జీవనోపాధి యూనిట్లను ఏర్పాటు చేసేందుకు మెప్మా ప్రణాళిక రూపొందించింది. తొమ్మిది రకాల జీవనోపాధి యూనిట్లను రూపొందించింది. విజయవాడలో మెప్మా వన్ డే వర్క్ షాప్ నిర్వహించారు. మహిళాకాశం పేరిట మెప్మా వెబ్ సైట్, మెప్మా మొబైల్ యాప్ ను మంత్రి నారాయణ ప్రారంభించారు. మహిళా వ్యాపారుల అభివృద్ధి కార్యాచరణ ప్రణాళిక లక్ష్యంతో వర్క్ షాప్ నిర్వహించారు. వన్ డే వర్క్ షాప్ కి మెప్మా డైరెక్టర్ తేజ భరత్, మంత్రి నారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ.. ఇన్ని సంవత్సరాల తరువాత కూడా డ్వాక్రా సంఘాలు, మెప్మా డేటాను పర్ఫెక్ట్ గా ఉంచుకున్నారు.. ప్రభుత్వం నుంచి ఏం ఇవ్వాలన్నా డేటా పర్ఫెక్ట్ గా ఉండాలి.. ఈ రోజు ఐదు వెబ్‌సైట్ లు ప్రారంభించాం.. 2047 నాటికి ప్రతి ఇంట్లో ఒక వ్యాపారవేత్త వుండాలని సీఎం చంద్రబాబు లక్ష్యం.. గతంలో ఇసుక కాంట్రాక్టులు డ్వాక్రా గ్రూపులకు ఇచ్చారు.. కొన్ని అనివార్య కారణాలవల్ల అది అమలు జరుగలేదు.. 80 వేల సంఘాలకు 8 కోట్లు ఇవ్వాలనే ఆలోచనతో ఉన్నాం.. 26 జిల్లాలలో మీటింగ్‌లు పెట్టాలని అనుకుంటున్నాం.. 2029 నాటికి సాధ్యమైనంత మేరకు మహిళా పారిశ్రామికవేత్తలను తయారుచేస్తామని మంత్రి నారాయణ వెల్లడించారు. 2029 నాటికి సాధ్యమైనంత మేరకు పారిశ్రామిక వేత్తలను చేస్తామని ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా మెప్మా అధికారులు ఏపీ సచివాలయంలో ఘనంగా సన్మానించారు.

## వైసీపీ నేతల అరాచకం.. కన్నీరు పెట్టిస్తున్న వృద్ధురాలి వీడియో

**తిరుపతి, ఏప్రిల్ 5(నినాదం న్యూస్) :** అధికారంలో ఉన్నప్పుడు వైసీపీ నేతల అరాచకాలు అంతా ఇంతా కాదు. ప్రతిపక్షాలనే కాదు సామాన్య ప్రజలకు కూడా ముప్పుతిప్పలకు గురిచేశారు. వారు చెప్పిందే శాసనం అన్న రీతిలో వ్యవహరించారు అప్పటి వైసీపీ నేతలు. ఎక్కడ ఏ స్థలం ఉన్నా ఆక్రమించుకోవడం బాధితులను ఇబ్బందులకు గురిచేయడం చూశాం. గత ప్రభుత్వంలో చాలా మంది భూములు కోల్పోయారు. అన్యాయంగా చాలా మంది నుంచి భూములను లాక్కున్న పరిస్థితి. ఇప్పుడు వైసీపీ ప్రభుత్వం పోయి కూటమి ప్రభుత్వం వచ్చింది. అయితే ప్రభుత్వ మారినా కూడా వైసీపీ నేతల అరాచకాలు మాత్రం ఆగడం లేదు. అందుకు ప్రత్యక్ష ఉదాహరణే తిరుపతి వృద్ధురాలి ఘటన. వైసీపీ నేతల వద్ద ఓ వృద్ధులు ఎదుర్కున్న సమస్యలు వింటే ఛీ అనకుండా ఉండలేదు. ఫ్యాన్ పార్టీ నేతల వల్ల తాను అనుభవించిన బాధలను చెప్పుకుంటున్న వృద్ధురాలి వీడియో ఇప్పుడు వైరల్‌గా మారింది. వైసీపీ నేతల నుంచి తమను రక్షించాలంటూ బాధితురాలు వీడియో చెప్పడం కలకలం రేపుతోంది. ఇంతకీ వృద్ధురాలిని వైసీపీ నేతల ఏ విధంగా హింసించారు... అసలు ఏం జరిగిందో ఇప్పుడు చూద్దాం.

## మంచి చేసే నాయకుడితో రాష్ట్రం అభివృద్ధి

- రాష్ట్రాభివృద్ధికి కొత్తకొత్త ఆలోచనలు చేస్తున్నాం
- విధ్వంసం వైపు ఆలోచిస్తే చెడు ఫలితాలు
- ముప్పాళ్లలో బంగారు కుటుంబాలతో బాబు ముఖాముఖి


**అమరావతి, ఏప్రిల్ 5(నినాదం న్యూస్) :** మంచి చేసే నాయకుడు ఉంటే ఆ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. రాష్ట్రాభివృద్ధికి ఎప్పటికప్పుడు కొత్త ఆలోచనలు చేస్తున్నామని, మొటమొదట దీపం పథకం తీసుకొచ్చిన పార్టీ తెలుగుదేశం అని అన్నారు. మహిళల కోసం డ్వాక్రా సంఘాలు తీసుకొచ్చామని, ఆలోచన విధానంలో మార్పు రావాలని సిఎం కోరారు.దూరదృష్టితో ఆలోచిస్తే మంచి జరుగుతుందని అన్నారు. ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు మండలం ముప్పాళ్లలో చంద్రబాబు పర్యటించారు. ముప్పాళ్లలో నిర్వహించిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పాల్గొని నివాళి అర్పిం చారు. పీ-4 కార్యక్రమంలో భాగంగా బంగారు కుటుంబాలతో సీఎం మాట్లా డారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... నాయుకుడు విధ్వంసం వైపు ఆలోచిస్తే చెడు జరుగుతుందని చెప్పారు. డ్రైనేజీ సమస్య తీర్చేందుకు ఎన్ని నిధులు కావాలన్నా ఇస్తానని, భూగర్భ డ్రెయినేజీకి ఏర్పాట్లు చేస్తానని సిఎం వెల్లడిం చారు. జీవన ప్రమాణాలు పెంచుకోవాలనే మార్గదర్శులను తెచ్చామని, బంగారు కుటు-ంబాలను గుర్తించి ఆదుకుంటున్నామని తెలియజేశారు. తెలివి తేటలతో పనిచేస్తే కష్టపడాల్సిన అవసరం లేదని వివరించారు. జీవన ప్రమాణాలు మెరుగుపరచాలని, జన్మభూమి పిలుపు ఇచ్చినప్పుడు అందరూ స్పందించారని సంతోషాన్ని వ్యక్తం చేశారు. జన్మభూమి పిలుస్తుంది రావాలంటే ఎన్నో కార్యక్ర మాలు చేశారని, ఆర్థికంగా పైకి వచ్చినవాళ్లు సమాజానికి ఎంతో కొంత ఇవ్వా లని అన్నారు. అట్టడుగున ఉన్నవారికి చేయూత అందించాలని సూచిం చారు. సమాజాన్ని ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తానని, తానెప్పుడు 20-30 సంవత్సరాలకు ముందే ఆలోచిస్తానని చంద్రబాబు పేర్కొన్నారు. తాము ఆలోచన దేశంలో పుట్టిన ఏ వ్యక్తీ పేదరికంలో ఉండటానికి వీల్లేదని, పేదరిక నిర్మూలన జరగాలని అన్నారు. తలసరి ఆదాయం పెరగాలని ఆకాంక్షిస్తున్నామని.. పేదల సేవలో భాగంగా ఒకటో తేదీనే పింఛన్లు ఇస్తున్నామని, పేదలకు వైద్య సేవ కింద డబ్బులిచ్చి ఆదుకుంటు-న్నామని తెలిపారు. స్వయం ఉపాధి కింద అనేక పథకాలు తీసుకొచ్చామని చెప్పారు. ఆర్థిక వ్యవస్థ చాలా ఇబ్బందికరంగా ఉందని, గత ప్రభుత్వం మన నెత్తిన అప్పులు పెట్టి వెళ్లిపోయిందని మండిప డ్డారు. సంపద సృష్టించాలని.. ఆదాయం పెంచాలని అన్నారు. సంక్షేమ కార్యక్ర మాలు చేస్తూనే అభివృద్ధి చేయాలని, అమరావతి నిర్మాణం పోలవరం కట్టాలని చంద్రబాబు స్పష్టం చేశారు. జగ్జీవన్‌రామ్ స్ఫూర్తితో కూటమి ప్రభుత్వం పనిచే స్తోందని చంద్రబాబు అన్నారు. రాష్ట్రాభివృద్ధికి ఎప్పటికప్పుడు కొత్త ఆలోచ నలు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రాభివృద్ధి కోసం ఎప్పటి కప్పుడు కొత్త ఆలో చనలు చేస్తున్నాం. మహిళల కోసం డ్వాక్రా సంఘాలను తీసుకొచ్చాం. జన్మ భూమి పిలుపునిచ్చినప్పుడు అందరూ స్పందించారు. ఆర్థికంగా పైకి వచ్చినవాళ్లుసమాజానికి ఎంతో కొంత ఇవ్వాలి. అట్టడుగున ఉన్నవారికి చేయూత ఇవ్వాలి. సమాజాన్ని ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తాను. నేనెప్పుడూ భవిష్యత్తు కోసం రాబోయే 20-30 సంవత్సరాలకు ముందే ఆలోచిస్తా. దేశంలో పుట్టిన ఏ వ్యక్తీ పేదరికంలో ఉండటానికి వీల్లేదు. పేదరిక నిర్మూలన జరగాలి.. తలసరి ఆదాయం పెరగాలి. 2047 నాటికి ప్రపంచంలో భారత్ అగ్రగామిగా ఉంటు-ంది. పేదల సేవలో భాగంగా ఒకటో తేదీనే పింఛన్లు ఇస్తున్నాం. స్వయం ఉపాధి కింద అనేక పథకాలు తీసుకొచ్చామని అన్నారు. గత ప్రభుత్వం మన నెత్తిన అప్పులు పెట్టి వెళ్లిపోయింది. సంపద సృష్టించాలి.. ఆదాయం పెంచాలి. సంక్షేమ కార్యక్రమాలు చేస్తూనే అభివృద్ధి చేయాలి. పీ-4 కార్యక్రమం ఓ అద్భుతం. ప్రపంచంలో ఎక్కడా ఈ తరహా కార్యక్రమం జరగలేదు. ఆర్థిక అసమానతలు పెరిగిపోతున్నాయి, వీటిని తగ్గించాలి. పేదరికం మీరు తెచ్చు కున్నది కాదు. కానీ, దానిని అధిగమించాలి. అవకాశాలను అందిపుచ్చుకోవడం ముఖ్యం. 8 సార్లు ఎమ్మెల్యేగా, 15 సంవత్సరాలు సీఎంగా ఉన్నాను. నా రికా ర్డులు బద్దలు కొట్టడం సాధ్యం కాదు. డబ్బు వల్ల సమాజంలో గుర్తింపు రాదు. మంచిపని చేస్తేనే అది సాధ్యమవుతుంది. ఎస్సీల్లో వర్గీకరణ జరగాలని 30 ఏళ్ల క్రితం నిర్ణయించాం. పేదలు ఎక్కడ ఉంటే నేను అక్కడ ఉంటా. బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను సాధిస్తాం. 'బాబు జగ్జీవన్‌రామ్' పథకం కింద ఎస్సీలకు 2 కిలో వాట్స్ సోలార్ విద్యుత్ అందిస్తాం. నూటికి నూరుశాతం ఎస్సీ, బీసీల పిల్లలకు గురుకుల విద్య అందిస్తాం. ఎస్సీల్లో నైపుణ్య శిక్షణ పెంపొందిస్తాం. అన్ని గ్రామాల్లో రోడ్లు బాగు చేశాం. ఇది మంచి మార్పు. వేదాద్రి-కంచల ఎత్తిపోతల పథకం పునరుద్ధరణ కోసం రూ.15 కోట్లు- ఇస్తాం. రైతు సంఘాల ద్వారా పంటలు పండించే బాధ్యత తీసుకుంటాం.

## తిరువూరులో రసవత్తరంగా రాజకీయం

**ఎన్టీఆర్ జిల్లా, ఏప్రిల్ 5(నినాదం న్యూస్) :** తిరువూరులో రాజకీయం రసవత్తరంగా మారింది. తిరువురులో పోటాపోటీగా బాబు జగ్‌జీవన్ రామ్ జయంతి వేడుకలకు కూటమి శ్రేణులకు పిలుపునిచ్చారు. తిరువూరులో శనివారం బాబు జగ్‌జీవన్ రామ్ జయంతి కార్యక్రమాలకు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్ ఆర్గానిక్ ప్రొడక్షన్ చైర్మన్ శావల దేవదత్ ఆధ్వర్యంలో వేడుకలకు ఇరువురు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తిరువూరులో సాయంత్రం ఎమ్మెల్యే కొలికపూడి కార్యాలయం వద్ద 5 గంటలకు బాబు జగ్‌జీవన్ రామ్ జయంతి వేడుకలు, పీ4 పై అవగాహన సదస్సుకు రావాలంటూ ఎమ్మెల్యే అనుచరులకు సమాచారం ఇచ్చారు. దీంతో సాయంత్రం జరిగే సదస్సులో ఎమ్మెల్యే ఏం మాట్లాడుతారని కూటమి శ్రేణులు చర్చించుకుంటున్నపరిస్థితి. మొన్న తిరువూరు టీడీపీ కార్యాలయంలో ఈ ఎమ్మెల్యే తమకు వద్దు అంటూ కొలికపూడికి వ్యతిరేకంగా టీడీపీ తిరువూరు నియోజకవర్గం నేతలు సమావేశం అయిన విషయం తెలిసిందే. దీంతో తిరువూరులో ఈరోజు ఏం జరుగుతుందో అని ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. కాగా.. తిరువూరు ఎమ్మెల్యేగా కొలికపూడి శ్రీనివాస్ గెలిపొందారు. అప్పటి నుంచి ఆయన రెచ్చిపోతున్నారని, సొంత పార్టీ నేతలనే పట్టించుకోవడం లేదని, వారికి వ్యతిరేకంగా పనులు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో కొలికపూడి వ్యవహారశైలితో ఇబ్బందులు పడుతున్న తిరువూరు టీడీపీ నేతలు ఆయనపై తిరుగుబాటు జెండా ఎగురవేశారు. ఇటీవల కొలికపూడికి వ్యతిరేకంగా ఏపీ ఆర్గానిక్ సర్టిఫికేషన్ అథారిటీ చైర్మన్ శావల దేవదత్ ఆధ్వర్యంలో నాలుగు మండలాల నేతలు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే తీరుపై టీడీపీ నేతలు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. పార్టీ స్థాపించిన నాటి నుంచి నేతలకు ఎమ్మెల్యే గుర్తింపు, గౌరవం ఇవ్వడం లేదని వాపోయారు. ఎమ్మెల్యేకు ఉన్న అధికారులు కట్టడి చేసి పార్టీ ఇన్‌చార్జ్‌గా మరొకరికి అవకాశం ఇవ్వాలని తీర్మానించారు తిరువూరు టీడీపీ నేతలు. ఈ వ్యవహారం మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయానికి చేరగా.. వారిని రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ సముదించారు. అధిష్టానం నిబంధనలు ఉల్లంఘిస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవని శ్రీనివాస్ హెచ్చరించారు. ఇదిలా ఉండగా ఎమ్మెల్యే కొలికపూడిపై పార్టీ అధిష్టానం కూడా సీరియస్ అయిన విషయం తెలిసిందే. 48 గంటల్లో ఏఎంసీ మాజీ చైర్మన్ రమేష్ రెడ్డిపై చర్యలు తీసుకోకపోతే తాను పార్టీకి రాజీనామా చేస్తానంటూ అధిష్టానానికి కొలికపూడి అల్టిమేటం జారీ చేయడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ క్రమంలో కొలికపూడి వ్యవహార శైలి, కొలికపూడిలో జరుగుతున్న పరిస్థితులపై నివేదిక ఇవ్వాల్సిందిగా నెట్టెం రఘురాం, ఎంపీ కేశినేని, మంతెన సత్యనారాయణను అధిష్టానం ఆదేశించింది. దీంతో తిరువూరులో పర్యటించిన ముగ్గురు కమిటి సభ్యులు తిరువూరులో జరుగుతున్న పరిణామాలు, పార్టీ నేతల అభిప్రాయాలు, కొలికపూడిపై వస్తున్న ఆరోపణలపై నివేదికను సిద్ధం చేసి అధిష్టానానికి అందజేసినట్లు తెలుస్తోంది.

# రాష్ట్రంలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమే

- వక్ఫ్ బిల్లు అనేక సమస్యలకు పరిష్కారం అందిస్తుంది
- హెచ్‌సీయూ భూములపై కోర్టు ప్రభుత్వానికి దిమ్మ తిరిగే తీర్పు
- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యకర్తల సమావేశంలో ఎంపీ ఈటెల రాజేందర్



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి,ఏప్రిల్05, (నినాదం న్యూస్):** రాష్ట్రంలో రాబోయే ప్రభుత్వం బిజెపి ప్రభుత్వమేనని చర్చ జరుగుతుంది. దానిని అందిపుచ్చు కోవడానికి మనం సిద్ధంగా ఉండాలి మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. పదవిని పొందేటప్పుడు ఉండే ఆరాటం పనిచేసేటప్పుడు కూడా ఉండాలి.రాజీ పడే ప్రసక్తే లేదు.. డివిజన్ అధ్యక్షుడు ఆపైన నాయ కులు 24 గంటలు అందుబాటులో ఉండాలి. అలా ఉం డలేని వారు రాజీనామా చేయండని భారతీయ జనతా పార్టీ మేడ్చల్ అర్బన్ జిల్లా విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశంలో ఈటెల అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా అధ్యక్షుల కోసం విపరీత మైన పోటీ ఉంది. అంటే భవిష్యత్తులో పార్టీ మరింత బలంగా ఉంటుంది అనటానికి ఇది సంకేతం పార్టీ అధ్యక్షులు అందరు గొప్పగా పనిచేయాలని కోరారు. మచ్చ తేకుండా పనిచేయాలని కోరుతున్నా ప్రతి ఒక్కరినీ కలుపుకొని పోవా లని విజ్ఞప్తి చేస్తున్నా.. బీజేపీ సిద్ధాంత ప్రాతిపదిక న పనిచేసే పార్టీ అనేక మంది పార్టీ మేలు కోరే వారు, మద్దతు తెలిపే సం ఘాలు ఉంటాయి.మన పార్టీకి కని పించని మద్దతు కూడా చాలా ఎక్కువ ఉం టుంది. ఎవరు పోటీచేసినా వ్యక్తుల తో సంబంధం లేకుండా మన గెలుపు కోసం వారు ప్రయత్నం చేస్తారు. పార్ల మెంట్ ఎన్ని కల్లో భారతీయ జనతా పార్టీకి రాష్ట్రంలో 35 శాతం, మల్కాజిగిరి పార్లమెంటు పరి ధిలో ఈ జిల్లాలో 52 శా తం ఓట్లు, ఎల్ బి నగర్ ని యో జకవర్గంలో 65 శాతం ఓట్లు బీజేపీకి వేశారు. మన పార్లమెంట్ సభ్యులు కేంద్ర ప్రభుత్వం నుండి మనదగ్గర ఏం పనులు చేపిస్తున్నారు, ఎన్ని డబ్బులు తీసుకొని వస్తున్నారు ప్రజల్లోకి తీసుకొని వెళ్ళే కర్తవ్యం మీ అందరిమీద ఉంది. అలా చేస్తేనే మనం స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలవ గలం అని పేర్కొన్నారు. అతి వేగంగా నిధులు తీసుకొచ్చి ఖర్చు చేస్తున్న నియోజక వర్గం మల్కాజిగిరి రాజకీయ పార్టీలకు అంతిమ గీటురాయి గెలుపు ఓటములే..

వక్ఫ్ బిల్లు అనేక సమస్యలకు పరిష్కారం అం దిస్తుంది.అనేక మంది 30-40 ఏళ్లుగా భూ సమస్యలపై పడుతున్న బాధలకు పరిష్కారం ఇవ్వ నుంది.ఈ పది నెలలుగా అనేక సమస్యలపై కొట్లాడుతున్నాం.హైడ్రా మీద మూడు నెలల పాటు కొ ట్లాడినం. పొద్దున లేచి చెరువుల దగ్గరికి పోయి వారికి భరోసాగా నిలిచినం గుడికికూడానోటీస్ అంటిం చిపో యిన దుర్మార్గమైన ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వమే. మూసీ ప్రక్షాళన మీద కొట్లాడినది కూడా మనమే.

14 దేవాలయం మీద దాడి జరిగితే అందులో మన దగ్గర ఉన్న ముత్యాలమ్మ గుడి కూడా ఉంది. ఆ దాడికి వ్యతిరేకంగా కొట్లాడింది కూడా మనమే.హెచ్ సి యూ భూముల కోసం పార్టీ అంతా కదిలింది

తాత జాగీరు విర్రవీగిన ప్రభుత్వానికి దిమ్మ తిరిగే తీర్పు కోర్టు ఇచ్చిందని ఈటెలతెలిపారు.

## బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి



**వైరా ఏప్రిల్ 5 (నినాదం న్యూస్):** వైరా మున్సిపాలిటీ నందు బాబు జగ్జీవన్ రావు 118వ జయంతి వేడుకలను శనివా రం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ చింత వేణు బాబు జగ్జీవన్ రావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం బాబు జగ్జీవన్ రావు సేవలను ఆయన కొనియాడారు .ఈ కార్యక్రమంలో పలువురు మున్సిపల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## కోదండ రాముని సేవలో మంత్రి తుమ్మల, రాగమయి



**సత్తుపల్లి, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్):** సత్తుపల్లి మండలం కిష్టారం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ కోదండ రామస్వామి వారి దేవాలయము ప్రతిష్ఠించబడి 60 సంవత్సరములు పూర్తి చేసు కొన్న సందర్భముగా గ్రామ ప్రజలు విశేషంగా పూజా కార్యక్ర మాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు, సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాఘవమయి దయా నంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజ యకుమార్ శనివారం నాడు హాజరయ్యారు. దేవాలయ కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అభిషేకాలు నిర్వహించి ఆశీస్సు లను సత్కరించారు. స్వామివారికి జగ్గయ్యపేట వాస్తవ్యులు శత ప్రతిష్ఠాపనాచార్య శ్రీశ్రీశ్రీ పరాంకుశం శ్రీ వాసుదేవాచార్యులు వారి ఆధ్వర్యములో సప్తాహ్నిక దీక్షతో శ్రీ వైఖానస ఆగమోక్త ప్రకా రమునా షష్టిపూర్తి రామతారక మహోత్సవ యాగ మహా క్రతు వులు జరుపుచున్నారు. దేవాలయంలో శ్రీ మహా కుంభా భిషేక సహిత షష్టిపూర్తి వార్షిక సహిత కలిసంతరణ రామ తారక మ హామంత్ర యాగ మహోత్సవం నిర్వహిస్తున్నారు. ఈ నెల ఒకటో తారీకు మంగళవారం నుండి సోమవారం వరకు షష్టిపూర్తి మహోత్సవములు జరుపబడతాయని కమిటీ సభ్యులు తెలిపారు.

## కసిరెడ్డి భాస్కర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పలువురు నేతలు



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, ( నినాదం న్యూస్) :** తెలిసిన వా రికి సాయం చేయడం మంచితనం! తెలియని వారికి సాయ పడ డం మానవత్వం! మానవత్వంతో స్పందిస్తూ సేవలందించే వారు చిరకాలం చిరంజీవులుగా మిగిలిపోతారు. శత్రువుకైనా సాయం చేసే తత్వం ఆయనది. ఆయన ఎవరో కాదు ప్రజలు మెచ్చిన నాయకుడు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి. శుక్రవారం కసిరెడ్డి భాస్కర్ రెడ్డి జన్మదిన వేడుకలు పురస్కరించుకుని చందానగర్ వారి నివాసం లో జరిగిన వేడుకలో రాష్ట్ర స్థాయి బీజేపీ నేతలు సహా శేరిలింగం పల్లి నాయకులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా కసిరెడ్డి భాస్కర్ రెడ్డి పలువురు నాయకులు, అభిమానులు, కార్యకర్తల ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రతిపక్ష, పాలకపక్ష నాయకులు కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**అల్వాల్, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్):** సంఘ సంస్కర్త, స్వతంత్ర సమరయోధుడు, భారత మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా మల్కాజిగిరి చింతల్ బస్తీ, వినాయకనగర్ గుట్ట పైన వారి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన మల్కాజిగిరి టీడీపీ నాయ కులు కోఆర్డినేటర్ వగ్గు చంద్రశేఖర్ రావు, కాంగ్రెస్ నాయకులు జీడి నవీన్ గౌడ్, జై భీమ్ నాయకులు నర్సింగ రావు, నీలం సతీష్, ఉపేందర్, బిఆర్ఎస్ నాయకులు భాగ్యానందరావు, వంశీ, నవాబ్, బీసీ నాయకులు అప్పాల శ్రీనివాస్, జై భీమ్ నాయకులు బాలనర్సయ్య, సాయి రెడ్డి, ఆనంద్ పాల్గొన్నారు.

## భారతదేశ మాజీ ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**సత్తుపల్లి, ఏప్రియల్ 5 (నినాదం న్యూస్):** సత్తుపల్లి పట్టణంలో ప్రధాన రహదారి నందు భారతదేశ మాజీ ప్రధాని బాబు జగ్జీవన్ రావ్ జయంతి సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ లు మహనీయుడికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. బడుగు బలహీన వర్గాలకు ఆయన సేవలను పలువురు కొనియాడారు. అడసర్లపాడు మాదిగ యువజన కాంగ్రెస్ పార్టీ, మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ఉప ప్రధాన మంత్రి బాబు జగజ్జీవనరావు జయంతి వేడు కలను ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహా నికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన చేసిన సేవలను జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉ పాధ్యక్షులు పుచ్చకాయల సోమిరెడ్డి గుర్తు చే శారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మార్కెట్ యా ర్డ్ చైర్మన్ చైర్మన్ దోమ ఆనంద్, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, మాజీ వైస్ చైర్మన్ సుజాల రాణి, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు, కామల్ పాషా, సత్తుపల్లి పట్టణ మాజీ కౌన్సిలర్స్, వేంసూరు మం



డల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసర చంద్రశేఖర రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావి సత్యానారా యణ, మాజీ జడ్పీటీసీ సభ్యులు బొమ్మనబోయిన వెంకటేశ్వరరావు, మాజీ వైస్ ఎంపీపీ సత్యనారా యణ రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కోట మర్తి సురేష్, మాజీ ఎంపీటీసీ సభ్యులు భూక్యా నాగులు, కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా కార్య దర్శి రావుల పుల్లారావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కట్ట అశోక్, వంట్ల చంటి, తక్కెళ్ళపాటి వెంకటేశ్వరరావు, దాడి సుధీర్, రాయల శివ, రావూరి వీరయ్య, పరిగడుపు వెం కటేశ్వరరావు, ఉబ్బల నాగేశ్వరరావు, లంక వెం కటేశ్వరరావు, కోటపర్తి వెంకటేశ్వరరావు, పుల్లా రావు, పరిగడుపు వెంకటేశ్వరరావు, జుంజునూరి సుందర రావు, ముళ్లపాటి దినేష్, పరిగడుపు ప్రసాద్, విజయ్ బాబు, కోటమర్చి వెంకటేశ్వర్లు, రావూరి పెద్ద వీరయ్య, రావూరి చెన్న వీరయ్య, గోపాల్, సురేష్, చరణ్, శ్రీరామ్, మోహన్ రావు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నా యకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ బెట్టింగ్ వ్యసనంపై అవగాహన సదస్సు

**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్) :** ఆర్థిక , వ్యక్తిగత సంక్షోభాలకు ఆత్మహత్య పరిష్కారం కాదని, ఆన్‌లైన్ బెట్టింగ్ వ్యసనంతో బాధపడుతున్న వారికి ప్రత్యేక చికిత్స లు, కౌన్సిలింగ్ పరిష్కారాలు అందుబాటులో ఉ న్నాయని ప్రముఖ న్యూరోసైకియాట్రిస్ట్ డా.ఆకుల విశాల్ అన్నారు. ఇండియన్ సైకియాట్రిక్ సొసైటీ నేషనల్ కమ్యూనిటీ సైకియాట్రీ స్పెషాలిటీ సెక్షన్ ఈసీకోఆర్డినేటర్ , ప్రముఖ న్యూరోసైకియాట్రిస్ట్ డాక్టర్ విశాల్ ఆకుల ఆధ్వర్యంలో నిజామాబాద్ లోని ఖలీల్‌వాడిలో గల డాక్టర్ విశాల్ ఆల్కహాల్ డ్రగ్ డీ-అడిక్షన్ సెంటర్‌లో ఆన్‌లైన్ బెట్టింగ్ వ్యసనంపై శనివారం అవగాహన సదస్సు నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో ఆన్‌లైన్ బెట్టింగ్ వ్యసనంతో యువత ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిణామాలు ఆర్థిక స్థిరత్వాన్ని పొందేం దుకు మార్గదర్శకాలపై చర్చించారు. ఈ సం దర్భంగా డా.విశాల్ ఆకుల మాట్లాడుతూ సోషల్



మీడియా బెట్టింగ్ యాప్‌ల ప్రభావం వల్ల వ్యక్తులు ఆర్థిక సంక్షోభం ,ఆత్మహత్యా ప్రవృత్తులకు లోన వుతున్నారని వివరించారు. ఈ వ్యసనాన్ని ఎదుర్కొనేందుకు సమగ్ర వ్యూహాలను ప్రస్తావించి, ప్రొఫెషనల్ కౌన్సిలింగ్ ,ప్రత్యేక చికిత్స పద్ధతుల ద్వారా ఆర్థిక, మానసిక స్థిరత్వాన్ని పొందవచ్చని సూచించారు. ఆల్కహాల్ ,డ్రగ్ డీ-అడిక్షన్ సెంటర్, మత్తు పదార్థాలు ,ప్రవర్తనా వ్యసనాలతో పోరాడుతున్న వ్యక్తులకు సమగ్ర చికిత్స , మద్దతు ను అందించేందుకు కట్టుబడి ఉందన్నారు. బహుళ శాస్త్రాల సమన్వయంతో, ఈ సెంటర్ వ్య క్తులను పునరావాసం చేసి, ఆరోగ్యకరమైన జీవన శైలిని ప్రోత్సహించి, సమాజంలో తిరిగి సమన్వ యం చేయడాన్ని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఈ సదస్సులో ప్రముఖ వక్తలు రిటైర్డ్ డిప్యూటీ ఎడ్యుకే షనల్ ఆఫీసర్ కృష్ణ రావు ఇంటర్నెట్‌ను సృజనా త్మకంగా ఉపయోగించడం, తప్పుదారి చూపే ఆన్‌లైన్ కంటెంట్‌ను నివారించడం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ప్రేరణాత్మక వక్త చంద్రశేఖర్ కుటుంబ సంబంధాలు మజ్బూతుగా ఉండటం వ్యసన నివారణలో కీలకమని వివరిం చారు. ఆధ్యాత్మికత ప్రచారకుడు చిరంజీవి వ్యసనాలను జయించేందుకు ఆధ్యాత్మిక పద్ధతుల పాత్రను వివరించారు. రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్ జీవన్ రావు సమాజ సేవ, సామాజిక బాధ్యతపై తన అభిప్రాయాలను పంచుకున్నారు.

## అత్త సొమ్ము అల్లుడు దానం చేసినట్టు ఉంది రాష్ట్ర పాలన

- రేషన్ షాపులో నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం
- సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో బిజెపి నాయకులు



**దమ్మపేట, ఏప్రిల్ 5(నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణి చేస్తున్న ఘనత కేంద్ర ప్రభుత్వానికే దక్కుతుందని బిజెపి మండలం యువ మోర్చా అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వరావు అన్నారు. ఈ సందర్భంగా శనివారం మండల కేంద్రంలోని రేషన్ షాప్ వద్ద సన్న బియ్యం పంపిణీ కార్యక్ర మంలో స్థానిక మండల నాయకులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం ప్రధాని మోదీ చిత్రప టానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సొమ్ము కేంద్రానిది సోకు రాష్ట్రానికి అన్నట్టు పేదలకు ఇస్తున్న ఆరు కిలోల సన్న బియ్యం లో కేంద్ర ప్రభుత్వం ఐదు కిలోలు ఇస్తుండగా, రాష్ట్ర ప్రభుత్వం కేవలం ఒక కిలో ఇస్తూ మొత్తం తామే ఇస్తున్నట్లు తృప్పచారం చేస్తూ మోసం చేస్తున్నారని తీవ్రంగా ఖండిం చారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జిల్లా మాజీ అధ్యక్షులు గూడా ముత్యాలరావు, బజ్జూరి శ్రీనివాసరావు, పూచి ప్రసాదు, పసుపులేటి నాగరాజు, నాగుల చందు పాల్గొన్నారు.

## పంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించండి

### రాష్ట్ర కార్యదర్శి పాలడుగు సుధాకర్



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, ఏప్రిల్05,(నినాదం న్యూస్):** తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా గత నాలుగు రోజులుగా గ్రామపంచాయతీ కార్మికుల 5 నెలల వేతనాలను చెల్లించాలని జిల్లావ్యాప్తంగా ఆందో ళన కార్యక్రమాలతో పాటు జిల్లా వ్యాప్తంగా సమ స్యల పరిష్కారానికి నిరవధిక సమ్మె కొనసాగ ుతున్నది. ఈ నేపథ్యంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని మేడ్చల్, షామీర్పేట్ మూడు చిం తలపల్లి, మండలాల పరిధిలో పనిచేస్తున్న కార్మికుల సమ్మెకు సంఘీభావంగా శనివారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సిఐటియు కమిటీ ఆధ్వర్యంలో సమ్మెకు మద్దతును తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పాలడుగు సుధాకర్ జిల్లా యూనియన్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ జిల్లాలో సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఉద్దమర్రి, మూడు చింతలపల్లి, జగన్ కూడా ఆలియాబాద్ తదితర గ్రామపంచాయతీలలో సమస్యల పరిష్కారానికి పోరాడుతున్న కార్మికులను స్వయంగా కలిసి మద్దతును తెలియజేయడం జరిగింది. ఈ సం దర్భంగా యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పాలడుగు సుధాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ కార్మికుల ఆందోళన పోరాటాల ఫలి తంగా రాష్ట్ర ముఖ్యమంత్రి పంచాయతీ కార్మికుల సమస్యలకు శాశ్వత పరిష్కారాన్ని చూపెడుతూ కార్మికులకు ప్రభుత్వమే నేరుగా వేతనాలు చెల్లిస్తుందని ప్రకటించడం జరిగింది. ఈ నేపథ్యంలో 2025 మార్చి జనవరి, ఫిబ్రవరి రెండు నెలలకు సంబంధించిన వేతనాలను ప్రభుత్వం విడుదల చేసింది. అయినప్పటికీ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో మండలాల పరిధిలో పంచాయతీ కార్మికులకు వేతనాలు చెల్లించని పరిస్థితి ఏర్పడ్డది. ఇప్పటికే 2024 నవంబర్ డిసెంబర్ రెండు నెలల వేతనాలు పెండింగ్లో ఉన్నాయి. మరియు 2025 జనవరి నుంచి మార్చి వరకు మూడు నెలలు మొత్తం ఐదు నెలల నుండి వేతనాలు అందని పరిస్థితి ఈ జిల్లాలో ఏర్పడ్డది. ఈ సమస్యను పరిష్కరించాలని పంచాయతీ కార్యదర్శులకు ఎంపీఓలకు జిల్లా డిపిఓ కలెక్టర్ అదేవిధంగా పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ డిప్యూటీ కమిషనర్లకు సమస్యను విన్న వించినప్ప టికీ కూడా పరిష్కారం దొరకని పరి స్థితి ఉన్నది. తప్పని పరిస్థితుల్లో దిక్కుతోచని పంచాయతీ కార్మికులు తమకు వేతనాలు చెల్లిం చాలని ఐదు నెలలుగా వేతనాలు చెల్లించకపోతే ఎలా బతకాల్లో ప్రభుత్వం తెలియజేయాలని ఇప్ప టికైనా వేతనాల ను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ గత నాలుగు రోజులుగా సమ్మె చేస్తున్న కార్మికుల సమస్యను పరిష్కరించాలని నేపథ్యంలో ఈ సమ్మెకు సంపూర్ణ మద్దతును ప్రక టిస్తూ తక్షణమే ప్రభుత్వం వేతనాలను విడుదల చేయాలని ఎస్టీలలో నిలిచిపోయిన రెండు నెలల బకాయి వేతనాలను చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. .అందుకే గ్రామ కమిటీల తీర్మానం తోటి ఆమోదించుకున్న పాత వేతనాలనే చెల్లించాలని చెల్లించేంతవరకు ఈ సమ్మె కొనసాగుతుందని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.

ఈ సందర్భంగా సిఐటియు మేడ్చల్ జిల్లా గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా కార్యదర్శి గారు శ్రీనివాస్ మాట్లాడుతూ మేడ్చల్ జిల్లా పరిధిలో అనేక సంవత్సరాల నుంచి పంచాయ తీలలో పనిచేస్తూ ఈ పనులనే ఆధారంగా చేసు కుని జీవనం కొనసాగిస్తున్న పంచాయతీ కార్మికుల శ్రమను గుర్తించాలని, గ్రామ కమిటీల తీర్మానాన్ని గౌరవించి పాత పద్ధతిలో కార్మికులకు వేతనాలు చెల్లించే విధంగా ప్రభుత్వం ఇచ్చిన 9600 రూపాయలకు పంచాయతీల ఆదాయాల నుండి పెంచిన వేతనాన్ని కలిపి యధావిధిగా పాత జీతాలను కొనసాగించాలని పాత పద్ధతిలో జీతాలు ఇచ్చేంతవరకు మూడు చింతలపల్లి శామీర్పేట్ మేడ్చల్ మండలాలలో కొనసాగుతున్న ఈ సమ్మెను పరిష్కారం అయ్యేంతవరకు కార్మికులకు అండగా నిలబడి కొనసాగిస్తామని ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు.

## రేజర్ల గ్రామంలో కృతజ్ఞతా సభ



**సత్తుపల్లి, ఏప్రిల్ 4 (నినాదం న్యూస్):** సత్తుపల్లి మండలం రేజర్ల గ్రామంలో సీనియర్ నాయకులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి కృతజ్ఞతా సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సత్తుపల్లి నియోజకవర్గ శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాఘవయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, ఖమ్మం జిల్లా డీసీసీ అధ్యక్షులు పువళ్ళ దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు. రేజర్ల గ్రామ ప్రజలు భారీ ర్యాలీ తో ఘన స్వాగతం పలికారు. ఎన్నికలకు ముందు రేజర్ల గ్రామ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం సింగరేణి భూ బాధితుల సమస్యలు పరిష్కరించి వారికి నష్టపరిహారం కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా ఇప్పించినందుకు, రేజర్ల గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేసినందుకు కృతజ్ఞతా సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగమయి మాట్లాడుతూ గ్రామంలో ప్రతి సమస్యను తీర్చడానికి తమ సిద్ధంగా ఉన్నామని, మీ గ్రామ నాయకులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి గ్రామంలో చిన్న, చిన్న రైతుల సింగరేణి భూ సమస్యలు తెలుసుకుని వారికి నష్టపరిహారం వచ్చేవరకు ఎంతో కృషి చేశారని కొనియాడారు. అదేవిధంగా రాబోయే అన్ని స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన అభ్యర్థులను గెలిపించుకొని మీ గ్రామంలో సమస్యలు లేకుండా చూసుకోవాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యంతో సహబంతి భోజనం



**సత్తుపల్లి, ఏప్రియల్ 5 (నినాదం న్యూస్):** రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ దంపతులు సత్తుపల్లి మండలం సత్యంపేట గ్రామంలో రేషన్ షాపుల ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న సన్న బియ్యంతో కోయజాతి కుటుంబాలతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా సత్యంపేట గ్రామస్తులు మాట్లాడుతూ ఇన్ని సంవత్సరాల రాజకీయ చరిత్రలో మా జాతి దగ్గరకు వచ్చి మా ఇళ్లల్లో కూర్చొని మేము వండిన వంటను మాతో కలిసి తినటం మా జీవితంలో మరచిపోలేమని తెలిపారు. ఎమ్మెల్యే రాగమయి మాట్లాడుతూ గత బి.ఆర్.ఎస్ పార్టీ పాలనలో రేషన్ షాప్ లో ఇచ్చిన బియ్యం తినటం దేవుడు ఎరుగు, ఆ బియ్యన్ని అటునుంచి అటే అమ్ముకునేవారు. కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో సన్న బియ్యం ఇవ్వటంతో పేద, మధ్యతరగతి కుటుంబాల్లో ఆనందం చూస్తున్నామని తెలిపారు. సత్యంపేట గ్రామస్తులతో కలిసి భోజనం చేయడం మా రాజకీయ జీవితంలో మధురానుభూతి సంఘటన అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు గురించి గ్రామస్తులును అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు అన్ని ప్రజలకు అందుతాయి అని, త్వరలో ఇందిరమ్మ ఇల్లు కూడా నిర్మాణం చేసుకుందాం అని గ్రామ ప్రజలకు మాట యిచ్చారు. సత్తుపల్లి నియోజకవర్గంలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ నేరుగా ప్రజలు వద్దకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకుంటున్నందుకు మట్టా దంపతులకు గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా స్కూల్ గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్స్



**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్) :** ఆర్మూర్ పట్టణంలోని నారాయణ ఒలంపియాడ్ స్కూల్ గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్స్ ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జూనియర్ సివిల్ జడ్జి దీప్తి వేముల హాజరయ్యారు. అనం తరం జూనియర్ సివిల్ జడ్జి దీప్తి వేముల, పాఠశాల ఏజీఎం శివాజీ, ప్రిన్సిపాల్ రజనీ కుమారిలు విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి దీప్తి వేముల మాట్లాడుతూ విద్యార్థులపై విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఇప్పటినుంచే విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. ఏజీఎం శివాజీ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని, రాబోయే రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని అన్నారు. విద్యార్థులు చేసిన నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. నారాయణ విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుంటారని జీఎం గోపాల్ రెడ్డి, డీజీఎం రమణ రెడ్డిలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కో-ఆర్డినేటర్స్ అజీమా, కల్పనా, ఏవో నవీన్, వీపీఎస్ శైలజ రాణి, స్రవంతి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**వైరా ఏప్రిల్ 5 (నినాదం న్యూస్):** వైరా మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ 118 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వారి చిత్రపటానికి ఘన నివాళి అర్పించడం జరిగింది ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు సంఘసంస్కర్త రాజకీయ వేత్త పార్లమెంట్లో 40 ఏళ్ల పాటు వివిధ మంత్రి పదవులు చేపట్టిన గొప్ప నాయకత్వం కలిగిన నాయకుడని ఈ సందర్భంగా కొని యాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సేలం వెంకట నర్సిరెడ్డి, పాలేటి నరసింహారావు, మాజీ మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, పొదిల హరినాథ్, బోళ్ళ గంగారావు, పమ్మి అశోక్, ధర్నా రాజశేఖర్, చప్పిడి వెంకటేశ్వరరావు, కన్నెగంటి నాగేశ్వరరావు, గుగులోతు రాము, వీరంశెట్టి సీతారాములు, బొర్రా గోవిందారావు, పమ్మి వెంకయ్య, నారాపోగు రవి,మెరుగు వెంకటి,వేముల కుమార్, కంభంపాటి సత్యనారా యణ, మరికంటి గోపి,షేక్ పండు,గుడిపూడి రామకృష్ణ,మాడపాటి కిషోర్, బండారు తిరుపతిరావు, ఉబ్బనపల్లి నాగరాజు, వాంకుడోత్ బీక్యా, గుగులోతు రాము, పాల్గొన్నారు.

## ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 05( నినాదం న్యూస్):** డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 జయంతి వేడుకలను శనివారం నల్గొండ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక ,రైల్వే శాఖ మంత్రిగా ఆయన దేశానికి చేసిన సేవలు మరువలేనివని అన్నారు. దేశంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం పోరాడిన గొప్ప సంఘ సంస్కర్త జగ్ జీవన్ రామ్ అని కొని యాడారు. ఈ కార్యక్రమంలో బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు వంగూరు నారాయణ యాదవ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర కార్యదర్శి కూరెళ్ళ విజయ్, జెర్రి పోతుల రమేష్ గౌడ్ ,పుట్ట వెంకన్న గౌడ్ ,శ్రీనివాస్, సతీష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# మనం ఆశించే మార్పు మన ఇంటి నుంచే ప్రారంభించాలి: కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### -స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహించిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్





**ఖమ్మం, ఏప్రిల్ 05,( నినాదం న్యూస్ ):** మనం ఆశించే మార్పు మన ఇంటి నుంచే ప్రారంభించాలనే సూక్తిని బాబు జగ్జీవన్ రామ్ పాటించారని, తన కుమార్తెను ఉన్నత విద్య చదివించారని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శనివారం స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి ఉత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు లతో కలిసి పాల్గొని, జ్యోతి ప్రజ్వలన చేసి జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మహనీయుల జీవితాల నుంచి మనం స్ఫూర్తి పొందేందుకు జయంతి వేడుకలను ప్రభుత్వం నిర్వహిస్తుందని అన్నారు. ప్రస్తుతం మనకు విద్య, ఇతర రంగాలలో అవకాశాలు లభిస్తున్నాయంటే దానికి గతంలో మన పూర్వీకులు చేసిన శ్రమ ఎంతో ఉందని అన్నారు. 80 సంవత్సరాల క్రితం మనకు విద్య అవసరం లేదు, పరిపాలన చేత కాదు వంటి కారణాలు చెబుతూ అనేక రకాలుగా విభజించేందుకు ప్రయత్నం చేశారని అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ వంటి అనేక మంది మహనీయులు, పెద్దలు బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాటం చేశారని, కుటుంబాల గురించి ఆలోచించకుండా దేశం బాగు కోసమే పని చేశారని అన్నారు. ఎటువంటి పరిస్థితు లలో జన్మించినా విద్య ఉంటే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని మహనీయులు నిరూపించారని కలెక్టర్ తెలిపారు. విద్యతో మంచి ఉపాధిని సం పాదించి ఆర్థికంగా బలోపేతం అవుతూ సమాజంలో మరో నలుగురికి సహాయం చేస్తూ కూడా అన్యాయం ఎదిరించవచ్చని, శాంతి మార్గంలో కూడా వివక్షతను పారద్రోలవచ్చని మన దేశం నిరూపించిందని అన్నారు. మనం ఆశిస్తున్న మార్పు మన ఇంటి నుంచే ప్రారంభం కావాలని కలెక్టర్ సూచించారు. బయట చెప్పే సూక్తులను ఇంట్లో పాటిస్తూ ఆనాటి రోజులలో కూతురిని చదివించిన మహనీయులు బాబు జగ్జీవన్ రామ్ అని కలెక్టర్ తెలిపారు. ఆడపిల్లలకు చదువు ఎందుకు అనే రోజులలో తన కుమార్తెను సివిల్ సర్వీస్ వరకు చదివించారని అన్నారు.

అంతకుముందు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ స్థానిక ఎన్టీఆర్ సర్కిల్ లోనీ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ, ఈడి ఎస్సీ కార్పొరేషన్ నవీన్ బాబు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. కళావతి బాయి, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతోత్సవ కమిటీ అధ్యక్షులు కొర్లపాటి చిరంజీవి, గౌరవ అధ్యక్షులు ముడుసు జాకబ్ ప్రతాప్, ఇటికల లత, కో కన్వీనర్ లు, గౌరవ సలహాదారులు, కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు, అన్ని వర్గాల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ గొప్ప సంఘసంస్కర్త



**చేవెళ్ల ఏప్రిల్ 05( నినాదం న్యూస్):** గొప్ప సంఘసంస్కర్త స్వతంత్ర సమరయోధుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని బి జె ఆర్ కళాశాల ప్రిన్సిపల్ నర్సింగరావు అన్నారు. ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాల్సిన అవసరం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో చేవెళ్ల మార్కెట్ కమిటీ డైరెక్టర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వాడ వాడల బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు




**అల్వాల్, ఏప్రిల్5 (నినాదం న్యూస్):** అల్వాల్ సర్కిల్ వెంకటాపురం డివిజన్ సుభాష్ నగర్ అశోక్ నగర్‌లో వార్డ్ ఆఫీస్ ముందు బాబు జగ్జీవన్ రామ్ బాబాసాహెబ్ అంబేద్కర్ గార్లకు పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అల్వాల్ సర్కిల్ అధ్యక్షులు నిమ్మ అశోక్ రెడ్డి, డి సి సి జనరల్ సెక్రెటరీ జి కృష్ణ గౌడ్, ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన బస్తీ పెద్దలు సురేందర్ ప్రభాకర్ కేబుల్ శేఖర్ శివశంకర్ రఘునాథ్ సదానందం భగవాన్, నరేష్, వెంకట్, మధుసూదన్ గౌడ్, శ్రీను, జగదీష్, శ్యామ్, రాజు దశరథ, యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ సమతా వాది సంస్కరణవాది



**జవహర్ నగర్ ఏప్రిల్ 5 (నినాదం న్యూస్):** భారత రాజ్యాంగంలో పొందుపరిచిన సమానత్వం అంటరానితనం జమీందారీ వ్యవస్థ రద్దు వంటి మౌలిక విషయాలను స్వాతంత్రానికి ముందే ప్రజలకు పరిచయం చేసిన సమతా వాది బాబు జగ్జీవన్ రామ్ అని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ అంబేద్కర్ నగర్ బాబు జగ్జీవన్ రామ్ సభ్యులు అన్నారు. విద్యార్థి దశ నుండి సాంస్కృతిక పునర్జీవానికి పాటుపడ్డారు. అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోనాయకులు కల్లెపెల్లి సదానంద్. కొంపల్లి వెంకట నరసయ్య. అధ్యక్షులు. న్యాలపల్లి నరేందర్ ప్రధాన కార్యదర్శి బొట్ల అరుణ్ కుమార్. ఎర్ర రాము సునీల్, గోపాల్, గోపి రాజేష్ మహంకాళి భిక్షు, మహిళలు లక్ష్మీ పాల్గొన్నారు.

## జగ్జీవన్ రామ్ సేవలు మరువలేనివి



**కొడంగల్, ఏప్రిల్ 05 (నినాదం న్యూస్):** భారతదేశ మాజీ ఉపప్రధాని డా"జగ్జీవన్ రాం సేవలు మరువలేనివని మాజీ ఎంపిపి ముద్దప్ప దేశ్ ముఖ్, అంబేద్కర్ సంఘాల నియోజకవర్గ అధ్యక్షుడు యు.రమేష్ బాబు, యూత్ కాంగ్రెస్ నేషనల్ కో-ఆర్డినేటర్ ఎం. కృష్ణంరాజులు అన్నారు. జగ్జీవన్ రాం జయంతి సందర్భంగా కొడంగల్ పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ,పీడిత జన వర్గాల అభ్యున్నతికి ఆయన ఎంతో శ్రమించారనీ,అతిచిన్న వయస్సు లో రాజకియ ప్రవేశం చేసి, అంచెలంచెలుగా ఎదిగి కేంద్ర మంత్రి గా, ఉప ప్రధానిగా ఈదేశానికి ఎన్నో సేవలు అందించారని ఆయన సేవలను కొనియాడారు. సంఘసంస్కర్తగా, స్వాతంత్ర్య సమర యోధుడిగా,కేంద్ర మంత్రిగా, ఉపప్రధానిగా సమాజంలో అనేక రకాల మార్పులు తీసుకువచ్చి, ప్రజల మదిలో మరుపు రాని నేతగా ఎదిగారనీ,నేటి యువతకు సంఘసంస్కర్తగా, రాజ కీయ నేతగా ఆయన జీవితం స్ఫూర్తి దాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో బాబు జగజీవన్ రామ్ యువజన సంఘం అధ్య క్షులు జూనియర్ కృష్ణంరాజు,కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు నందారం ప్రశాంత్,అంబేద్కర్ సంఘం పట్టణ అధ్యక్షుడు శేఖర్, డివిఎంసి మెంబర్ దస్తప్ప,శివకుమార్ గుప్తా, ఆసిఫ్ ఖాన్,టి పి సి సి మెంబర్ మహమ్మద్ యూసుఫ్,కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు గౌసన్,బీసీ సంఘం అధ్యక్షులు భీమ్ రాజ్,మాల మహానాడు అధ్యక్షుడు వెంకటేష్,కాంగ్రెస్ నాయకులు మిఠాయి రాజు, జగన్మోహన్,సాయిలు,మాజీ సర్పంచ్ లు రమేష్ బాబు, కాశప్ప, తదితరులు వారు పాల్గొన్నారు.

## ఘనంగా మల్లేష్ ఎడ్యుకేషనల్ సొసైటీ వార్షికోత్సవం వేడుకలు



**నవ తెలంగాణ కోడంగల్ :** మల్లేష్ ఎడ్యుకేషనల్ సొసైటీ వార్షికోత్సవ వేడుకలు కొడంగల్ పట్టణంలోని కెవిఎస్ వి ఫంక్షన్ హాల్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. మల్లేష్ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకుడు మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సిఐ శ్రీధర్ రెడ్డి, ఎస్సై జివి సత్యనారాయణ, మాజీ ఎంపిపి ముద్దప్ప దేశ్ ముఖ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్ ,పిఏసిఎస్ ఛైర్మన్ శివకుమార్ గుప్త, యూత్ కాంగ్రెస్ నేషనల్ కోఆర్డినేటర్ ఎం.కృష్ణంరాజు లు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మల్లేష్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న న్యూజనరేషన్, నేతాజీ, లాహోటీ లతోపాటు పలు పాఠశాలల విద్యార్థులు సాంస్కృతిక నృత్యాలు పలువురిని అబ్బురిచాయి.ఈకార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులు మాట్లాడుతూ, విద్యావ్యవస్థ లో ప్రాథమిక విద్య కీలకమైందనీ, ప్రాథమిక దశలో విద్యార్థులను కంటికి రెప్పలా చూసుకోవడం చాలా గొప్ప విషయమనీ,ఇందులో ఉపాధ్యాయుల ఓర్పు నేర్పు వెలకట్టలేనిదనీ అన్నారు.మల్లేష్ ఎడ్యుకేషనల్ సొసైటీ అంచెలంచెలుగా విస్తరించడం గొప్ప విషయమని అభినందించారు. విద్యార్థులకు చదువు కేవలం మార్కులు,ర్యాంకులకు మాత్రమే పరిమితం చేయరాదని, సంస్కారవంతమైన, విలువలతో కూడిన విద్యనందించాలనీ సూచించారు. పాఠశాలల ప్రిన్సిపాల్‌లు, ఉపాధ్యా

## సన్న బియ్యం పంపిణీతో పేదవాడి ఇండ్లలో ఆనందం



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్):** ప్రభుత్వ ప్రజా పంపిణీ వ్యవస్థ( రేషన్ దుకాణాల) ద్వారా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ తో పేదవాడి ఇళ్లలో ఆనందం వెల్లువిరుస్తుందని టీపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సొంటి రెడ్డి పున్నారెడ్డి తెలిపారు.కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం 125 డివిజన్ జయశంకర్ నగర్ లో రేషన్ దుకాణం ద్వారా సన్న బియ్యం పొందిన లబ్ధిదారుని ఇంట్లో లబ్ధిదారులతో కలిసి శనివారం సొంటి రెడ్డి పున్నారెడ్డి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే తొలిసారిగా రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం అందించిన ఘనత తెలంగాణ రాష్ట్రానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి, సంబంధిత శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి తక్కిందని పేర్కొన్నారు. సన్న బియ్యం పంపిణీతో లబ్ధిదారులు ప్రజా పంపిణీ వ్యవస్థ రేషన్ దుకాణాల ద్వారా పొందే సన్నబియ్యంను అన్ని కుటుంబాల సభ్యులు ఆనందంగా భుజిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రషీద్ బేగ్, లాల్ మహమ్మద్ , 129 డివిజన్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మండవ శివ , మంలింగ , పవన్ , మహేష్ గౌడ్ , వెంకటరామిరెడ్డి, కాంగ్రెస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

### ఘనంగా మహనీయుల ఆశయాల అమృత ధారగా మారాలి
### ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**మహేశ్వరం, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్):** బాబూ జగ్జీవన్ రామ్ వంటి మహనీయుల ఆశయాలు, చాటించిన మార్గదర్శకత్వం నేటి సమాజానికి అతి ముఖ్యమైన మార్గదర్శనం" అని మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే, మాజీ విద్యాశాఖ మంత్రి శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. శనివారం మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి, దీవెనలు కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ..

"సమాజంలో అన్యాయానికి, అసమానతలకు ఎదురుగా నిలబడి, సామాజిక న్యాయం సాధనకు జీవితాంతం పోరాడిన బాబూ జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం. మనం ఆయన ఆశయాలకోసం కృషి చేయాలి. అందరికి సమాన హక్కులు, అవకాశాలు కలిగే సమాజం నెలకొల్పడమే ఆయనకు నిజమైన నివాళి" అన్నారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లకు చెందిన పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వారి ఉత్సాహం, భాగస్వామ్యం వేడుకకు మరింత వైభవాన్ని అందించింది.

## తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో బాబు జగ్జీవన్ రామ్ కుటుంబం పాత్ర ఎంతో ఉంది

### వ్యవసాయ వర్సిటీ ఉపకులపతి జానయ్య



**మహేశ్వరం ఏప్రిల్ 5 (నినాదం న్యూస్):** బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతిని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. రాజేంద్రనగర్ లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిపాలన భవనంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి పుష్పాంజలి ఘటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో బాబు జగ్జీవన్ రావు కూతురైన మీరా కుమార్ పార్లమెంటులో తెలంగాణ రాష్ట్ర చట్ట సవరణ బిల్లు ఆమోదం పొందేలా చేయడంలో ఆమె చేసిన కృషి ఎంతో ఉందని ఆయన అన్నారు. లోక్సభ స్పీకర్ గా వ్యవహరించిన ఆమె తెలంగాణ చట్ట సవరణ బిల్లు పై చర్చ జరిగి ఆమోదం పొందడంలో అందరిని సమన్వయ పరచి సమయస్ఫూర్తితో వ్యవహరించారని అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ కేంద్రంలో 32 ఏళ్ల పాటు, ఉప ప్రధానిగా, రక్షణ, వ్యవసాయం, న్యాయశాఖ వంటి అనేక కీలక మంత్రి పదవులు నిర్వహించిన ఏకైక వ్యక్తిగా చరిత్ర సృష్టించారు. అలాగే, ప్రొఫెసర్ ఎన్జీరంగా తర్వాత, 50 ఏళ్ల పాటు పార్లమెంటేరియన్ గా కొనసాగిన నాయకుడు అన్నారు. రిజిస్ట్రార్ డాక్టర్. జి. ఇ. సిహెచ్. విద్యా సాగర్‌తో పాటు విశ్వవిద్యాలయం ఉన్నతా ధికారులు, బోధన - బోధనేతర సిబ్బంది, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.

## డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ సంఘసంస్కర్త, రాజకీయవేత్త.



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం లోని డాక్టర్ జగ్జీవన్ రామ్ భవన్ లో దళిత సంఘాల ఐక్య వేదిక కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల ఐక్యవేదిక కమిటీ చైర్మన్ డాక్టర్ అవిజ జేమ్స్,130 డివిజన్ అధ్యక్షులు సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, 129 డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్య నారాయణ , 130 డివిజన్ మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, దళిత సంఘాల ఐక్యవేదిక సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

## సుబ్బండ వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్

### చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య



**చేవెళ్ల ఏప్రిల్ 05(నినాదం న్యూస్):** సబ్బండ వర్గాల ఆశాజ్యోతి గొప్ప సంఘసంస్కర్త, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని,వారి ఆశయాసాధన కోసం ప్రతిఒక్కరు కృషి చేయాలని అని శాసనసభ్యులు కాలే యాదయ్య అన్నారు. శనివారం చేవెళ్ల మున్సిపల్ పట్టణ కేంద్రంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతి పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాల లు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డిసిసి మాజీ ఉపాధ్యక్షులు ఆగిరెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ బేగరి రాములు సీనియర్ నాయకులు మర్పల్లి కృష్ణారెడ్డి, మంగళ యాదగిరి గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు యాదవ్ టిపిసిసి సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, గిరిధర్ రెడ్డి పెంటనోళ్ల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## పరిశ్రమ యాజమాన్యం వేధింపులకు సూపర్‌వైజర్ ఆత్మహత్య

**చౌటుప్పల్, ఏప్రిల్5(నినాదం న్యూస్):** పరిశ్రమ యాజమాన్యం వేదిం పులను భరించలేక సూపర్‌వైజర్ ఆత్మహత్య చేసుకున్నట్లు సీఐ మన్మధకుమార్ తెలిపారు. సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం పసునూరు గ్రామానికి చెందినషేఖ్ సయ్యద్ (40) జీవనోపాధి కోసం వచ్చి చౌటుప్పల్ మండలంలోని ఎల్లంబావి గ్రామంలో కుటుంబ సభ్యులతో నివసిస్తు న్నాడు. పోచంపల్లి మండలం అంతమ్మ గూడెంలోని వర్ష బయోటిక్ పరిశ్రమలో షేఖ్ సయ్యద్ సూపర్‌వైజర్‌గా పనిచేస్తు న్నాడు. గత మార్చి లో కంపెనీ యాజ మాన్యం అన్ని కా ర్మికు ఓలకు ఇంక్రిమెంట్లు పెంచినప్పుడు, సయ్యద్‌కు ఇతరులతో పోలిస్తే తక్కువ ఇంక్రిమెంట్ ఇచ్చారు. 20 సంవత్సరాల క్రితం కంపెనీ ప్రారంభమైన ప్పటి నుండి తాను అక్కడే పనిచేస్తున్నానని, తరువాత చేరిన ఉద్యోగులకు ఎక్కువ ఇంక్రి మెంట్లు వచ్చాయని కంపెనీ యజమాన్యాన్ని షేఖ్ సయ్యద్ ప్రశ్నించాడు. ఒక కాగితంపై, 'అతని మరణానికి కారణం శేఖర్ ఫోన్ నం బర్లు 9948912544, 9866912574' అని రాసి ఉంది. కంపెనీ యాజమాన్యం వేదింపులతో తన భర్త ఆత్మహత్యకు పాల్పడినట్లు షేక్ జాన్‌బి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. వర్ష బయోటిక్ యాజమాన్యం, శేఖర్ పై చర్యలు తీసుకోవాలని కోరారు.

## మాజీ మంత్రులు హరీష్ రావు, సబితా ఇంద్రారెడ్డిలకు కృతజ్ఞతలు



**మహేశ్వరం ఏప్రిల్ 5 (నినాదం న్యూస్) :** ఈ నెల 3న తమ ఆహ్వానం మేరకు కడ్తాల్ మండలంలోని ముద్విన్, చరికొండ గ్రామపంచాయతీలలో పర్యటించి బోయిన్ గుట్ట తండాలో నిర్వహించిన సభను విజయవంతం చేసిన మాజీ మంత్రి సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు తో పాటు మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా రెడ్డిని కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ మర్యాదపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు. శనివారం వారి నివాసాల్లో కలిసి పుష్పగుచ్ఛం అందజేస్తూ శాలువాతో ఘనంగా సన్మానించారు. వారి రాకతో కడ్తాల్ బీఆర్ఎస్ కార్యకర్తల్లో నూతన ఉత్సాహం వచ్చిందని త్వరలోనే జరిగే స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ సత్తా ఏమిటో చాటుతామని తెలిపారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ ను వారు అభినందించారు సభను విజయవంతంగా నడిపించినందుకు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్సీ ఎస్టీ కమిషనర్ రాంపాల్ నాయక్ మాజీ సర్పంచ్ లాల్కోట నర్సింహా గౌడ్ నాయకులు అంజి నాయక్ ఈశ్వర్ నాయక్ శ్రీను నాయక్ ప్రశాంత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వీర హనుమాన్ శోభాయాత్ర వాల్ పోస్టర్ విడుదల



**చేవెళ్ల ఏప్రిల్ 05(నినాదం న్యూస్):** హనుమాన్ జన్మోత్సవం పురస్కరించుకొని చేవెళ్ల పట్టణంలో నిర్వహించే వీర హనుమాన్ విజయోత్సవ శోభాయాత్ర వాల్ పోస్టర్ ను శనివారం చేవెళ్ల పట్టణంలోని ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ నాయకులు చిలుకూరి శ్రీనివాస్, గోంగుపల్లి రాఘవేందర్ మాట్లాడుతూ చేవెళ్ల నగరంలోని హనుమాన్ మందిర్ నుంచి నిర్వహించే వీర హనుమాన్ విజయ యాత్ర ఈసారి కూడా రెట్టింపు స్థాయిలో, అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ప్రతి హిందువు తనకు తాను సొంతంగా ఆలోచించి వాస్తవాలను తెలుసుకోవాలని.. సంఘటితమైతేనే సంక్షేమంగా ఉంటామని విషయం గ్రహించాలన్నారు. కులాలకు అతీతంగా అందరం జాగ్రత్తమైతేనే హిందువుల మనుగడ సాధ్యమవుతుందని తెలిపారు. రాజకీయాలు, కులాలకు అతీతంగా హిందూ శక్తి ప్రదర్శన కోసం ప్రతి ఇంటి నుంచి ఒక హిందూ కార్యకర్త తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ నాయకులు వెంకటేష్, చంద్రశేఖర్, రాఘవేందర్ చారి, నక్క మహేష్, మందుమూల శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, గందు రవీందర్, న్యాయవాది మల్లేష్, మద్దెల విట్టలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకరానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే




**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం సత్యగౌరి ఫంక్షన్ హాల్లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ హాజరై నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి.. అమ్మవారి చిత్రపటానికి పూలమాల వేసి నమస్కరించారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఆర్యవైశ్య సంఘానికి 200 గజాల స్థలం ఇచ్చాను. ఆలయ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశానని గుర్తుచేశారు.నియోజకవర్గంలో అన్ని కులాలు, సంక్షేమ సంఘాల వలే ఆర్యవైశ్య సంఘానికి వారి సంక్షేమానికి దోహదపడతానన్నారు. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షులు పవన్ కుమార్ గుప్త, ప్రధాన కార్యదర్శి జగదీష్ గుప్త, వర్కింగ్ ప్రెసిడెంట్ శేఖర్ గుప్త, వైస్ ప్రెసిడెంట్ వంశీ గుప్త, కార్యవర్గ సభ్యులు,ఆర్యవైశ్య కుటుంబ సభ్యులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కాస్పియన్ సీడ్స్ సిఆర్ఎస్- 936తో అధిక దిగుబడులు



**చౌటుప్పల్, ఏప్రిల్ 5(నినాదం న్యూస్):** కాస్పియన్ సీడ్స్ అయిన సిఆర్ఎస్ -936తో అధిక దిగుబడులు పొందవచ్చునని కాస్పియన్ సీడ్స్ సేల్స్ ఆఫీసర్ కె. సతీష్ కుమార్, మామిడి శ్రీకాంత్ గౌడ్‌లు అన్నారు. శనివారం స్వాములవారి లింగోటం గ్రామంలో రైతు ఉప్పు వెంకటేష్ వాడిన సిఆర్ఎస్- 936 వ్యవసాయ క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈసందర్భంగా ఇక్కడకు వచ్చిన రైతులకు వారు అవగాహన కల్పించారు. హరిణి సిడ్స్, చౌటుప్పల్ ప్రొపైటర్ మామిడి శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో సింగిల్ వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు బీమిడి ప్రదీప్ జీ, దేవాలయ కమిటీ చైర్మన్ కుర్నాల వెంకటేశం మాజీ ఉపసర్పంచ్ గంగాపురం గంగాధర్ గౌడ్,గ్రామ శాఖ అధ్యక్షుడు చెవెళ్లి శివకృష్ణ,ఢిల్లీ జనార్దన్ రెడ్డి,ఎర్ర విక్రమ్ గౌడ్, జన్ రెడ్డి, ఆకుల కృష్ణమూర్తి, గరిడే మల్లయ్య,బాతరాజు నాగయ్య, ఢిల్లీ జగన్ రెడ్డి, ఉప్పు కృష్ణ, ఉప్పు నరసింహ,పల్చం శ్రీను,చెన్నగోని శంకరయ్య,రూపని వెంకటేష్, ఆకుల శ్రీను,గోదా వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని కలిసిన జ్యోతి బీమ్ భరత్



**చేవెళ్ల ఏప్రిల్ 05(నినాదం న్యూస్):** కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని శనివారం రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రెసిడెంట్ జ్యోతిభీమ్ భరత్ ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీజ్యోతి మాట్లాడుతూ జిల్లా పరిధిలో కాంగ్రెస్ విభాగాన్ని మరింత బలోపేతం చేయాలని ఎమ్మెల్యే సూచించినట్టు పేర్కొన్నారు. అందరినీ సమన్వయం చేసుకుంటూ మహిళల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని శ్రీజ్యోతి అన్నారు. అనంతరం ఎమ్మెల్యే, మహిళ ప్రెసిడెంట్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య ఉద్యమకారుడు భరతమాత ముద్దుబిడ్డ జగ్జీవన్ రామ్

**జవహర్ నగర్ ఏప్రిల్ 5 (నినాదం న్యూస్):** పేరందిన స్వాతంత్ర సమరయోధుడు సంఘసంస్కర్త రాజకీయవేత్త బీహార్ లోని వెనుకబడిన వర్గాల నుంచి వచ్చిన బాబుజీగా ప్రసిద్ధుడు భారత పార్లమెంటులో 40, సంవత్సరాల పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉప ప్రధానిగా వ్యవహరించిన వారు బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా ఆ మహానుభావునికి నివాళులర్పిస్తూ. బాబు జగ్జీవన్ రావ్ 1908 ఏప్రిల్ 5వ తేదీన బీహార్ రాష్ట్రం భోజపురి జిల్లా అర్ర పట్నం సమీపంలో ఉన్న చంద్వా గ్రామంలో శోభిరామ్ శ్రీమతి వసంతి దేవి పుణ్య దంపతులకు జన్మించారు. ఈయన బాల్యంలో ఎంతో చురుగ్గా ఉంటూ విద్యాభ్యాసంలో మంచి ప్రతిభ కనబరిచిన విద్యా సూర్యుడు. చిన్నతనంలోనే సమాజంలోని పాఠశాలలోనూ అంటరానితనాన్ని కుల వివక్షతను ఎదుర్కొని పోరాడిన ధైర్యవంతుడు బాబు జగ్జీవన్ రామ్ షెడ్యూల్ కులాల వంటి అనగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన ప్రముఖ భారతీయ కార్యకర్త రాజకీయ నాయకుడు ఈయన బీహార్లు అంటరాని వారిగా పరిగణించబడే కులంలో జన్మించారు. సైన్స్ లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన



తర్వాత సామాజిక కార్యకలాపాలు ఆయనను నేతాజీ సుభాష్ చంద్రబోస్ దృష్టికి తీసుకువచ్చాయి. ఆ తర్వాత ఆయన 1936 నుండి పార్లమెంటేరియన్ అయ్యాడు. 1935లో అంటరాని వారిగా పరిగణించబడే సమాజానికి సమానత్వం సాధించడానికి కట్టుబడి ఉన్న" ఆల్ ఇండియా డిప్రెసుడ్ క్లాసెస్ లీగ్ "స్థాపించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. జవహర్లాల్ నెహ్రూ తాత్కాలిక ప్రభుత్వం యొక్క మొదటి మంత్రివర్గంలో సభ్యుడు. రాజ్యాంగ సభలో సభ్యుడిగా పని చేశారు. అతిపిన్న వయసు కూడా అయిన మంత్రిగా కూడా ఆయన 1970 నుంచి 1974 వరకు రక్షణ మంత్రిగా ఉన్నారు. 1971 రెండో పాక్ యుద్ధం జరిగిన సమయంలో భారత రక్షణ మంత్రిగా ఉన్నాడు. ఫలితంగా బంగ్లాదేశ్ ఏర్పాటుకు సుగమనం ఏర్పడింది. భారతదేశంలో హరిత విప్లవం భారత వ్యవసాయాన్ని ఆధునికరించడంలో అతడు అందించిన సహకారం కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా తన పదవి కాలంలో 1974 కరువు సమయంలో ఆహార సంక్షోభాన్ని నివారించడానికి ప్రత్యేకంగా అదనపు మంత్రిత్వ శాఖ నిర్వహించి తమని కోరినప్పుడు అంగీకారం కూడా తెలిపాడు. భారత అత్యవసర పరిస్థితి సమయంలో 1975-77 ప్రధాని ఇందిరాగాంధీకి మద్దతు ఇచ్చినప్పటికీ 1977లో కాంగ్రెస్ ను విడిచిపెట్టి జనతా పార్టీ కూటమిలో చేరాడు. ఆ తర్వాత కాంగ్రెస్ ఫర్ డెమోక్రసీ పార్టీతో పాటు అతను భారత ఉప ప్రధానమంత్రిగా పనిచేశాడు. 72 నుంచి 79 వరకు భారత జాతీయ కాంగ్రెస్ ( జే) స్థాపించాడు. తర్వాత 1977 నుంచి 1979 వరకు ఉప ప్రధానమంత్రిగా పనిచేశాడు. ప్రజలందరూ ముద్దుగా బాబుజి అని పిలుచుకునేవారు. విద్యార్థి దశ నుండే సమాజంలోని అసమాన తలను దాటుకుంటూ అంచె లంచలుగా ఎదిగిన ధీరుడు ఉన్నత చదువులు పూర్తి చేసిన వెంటనే భారతదేశ స్వాతంత్రం కోసం పోరాడిన స్వాతంత్ర సమరయోధుడు. మరోవైపు సామాజిక సమాత్వం కోసం ఉద్యమాలు చేసిన ఉద్యమకారుడు. అంటరానితనం పై ఎన్నో ఉద్యమాలు దీక్షలు చేసి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి చేసిన కృషివలు ఈయన భారతదేశానికి రక్షణ శాఖ కమ్యూనికేషన్ శాఖ రవాణా శాఖ కార్మిక శాఖ రైల్వే శాఖ వ్యవసాయ శాఖ మొదలైన కేంద్ర మంత్రి పదవులను అలంకరించిన ఆ పదవులకు ఇవన్నీ తెచ్చిన ప్రతిభావంతుడు 1952 నుండి 1968 వరకు అంటే చనిపోయే వరకు 40 సంవత్సరాలు సుదీర్ఘకాలం పాటు భారత దేశ పార్లమెంటు సభ్యునిగా పనిచేసిన రాజకీయ దురంధరుడు భారతదేశానికి రెండేళ్ల కాలం పాటు ఉప ప్రధానిగా పనిచేసిన దళిత జాతి ముద్దుబిడ్డ మన బాబు జగ్జీవన్ రామ్ ఎంతో ఘనుడు. ఈయన 1986 జులై ఆరవ తేదీన అమరుడై భారత దేశ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన చిరస్మరణీయుడు.

## అణగారిన జాతుల ఆరాధ్యుడు బాబు జగ్జీవన్ రామ్

- హెచ్‌బీ కాలనీలో ఘనంగా జయంతి వేడుకలు
- నివాళులు అర్పించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్):** బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోని ఇందిరానగర్ ప్రధాన కూడలిలో గల ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేసిన మహోన్నతుడు, మాజీ ఉపప్రధాని బాబూ జగ్జీవన్ రామ్. బాబు జగ్జీవన్ రామ్ దళితుల కోసం మాత్రమే కాకుండా ఇతర వర్గాల కోసం పార్లమెంట్ లో ఎనలేని కృషి చేసి చరిత్రలో నిలిచి పోయిన మహా నాయకుడని అన్నారు. ఆయన దేశ వ్యాప్తంగా నాయకులకు ప్రజలందరికీ ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వంజరి ప్రవీణ్ కరిపే, గుమ్మడి జంపాల్ రెడ్డి, శ్రీనివాస్, మల్లేష్ గౌడ్, నవీన్ గౌడ్, పూస రమేష్, రామకృష్ణ, దేవేందర్ కుమార్, భూపతి అశోక్, రాంచర్ల బాల నరసింహ, కొయ్యడ జయపాల్, కిరణ్, కుమార్, తిరుపతి, అజయ్, సలీం, నిసార్ అహ్మద్ గోరి, దండెం నరేందర్, మహిళా నాయకులు భాగ్యమ్మ, జ్యోతి, భారతి తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శప్రాయుడు బాబు జగ్జీవన్ రామ్

### -ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**జిన్నారం/పటాన్ చెరు ఏప్రిల్ 5 (నినాదం న్యూస్):** దార్శనికుడు, దేశంలో సమ సమాజ స్థాపనకు కృషి చేసిన స్వాతంత్ర సమరయోధుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ నేటి తరానికి ఆదర్శప్రాయుడని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతిని పురస్కరించుకొని శనివారం పటాన్ చెరు పట్టణంలోని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ కాంస్య విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ... ప్రజలందరూ బాపూజీ అని ప్రేమగా పిలుచుకునే బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర సంగ్రామం తో పాటు, తదనంతరం ఏర్పడిన ప్రభుత్వాలలో మంత్రిగా పనిచేసి ఉత్తమ పరిపాలనదక్షుడిగా ప్రజల మన్ననలు పొందారని తెలిపారు. ప్రధానంగా దేశంలోని షెడ్యూలు కులాలు, అనగారిన బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. నేటితరం యువతరానికి, ప్రజాప్రతినిధులకు జగ్జీవన్ రామ్ ఆదర్శప్రాయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు కొమరగూడెం వెంకటేష్, రుద్రారం శంకర్, అఫ్జల్, దళిత సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.


## మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా జగ్జీవన్ రామ్ వేడుకలు



**జవహర్ నగర్ ఏప్రిల్ 5 (నినాదం న్యూస్):** బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలను జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ఎన్. వసంత ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పేద ప్రజల ఆశాజ్యోతి భారత ఉప ప్రధాని జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను మున్సిపల్ కార్పొరేషన్ లో నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. అనంతరం మున్సిపల్ ఆఫీస్ పక్కన ఉన్నటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశ స్వాతంత్ర సామాజిక సమానత్వం కోసం పోరాడిన గొప్ప పోరాట యోధుడని దార్శనికుడు అని సమాజంలో అనేక రుగ్మతలపై పోరాడిన ధీరుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి ఈఈ మాధవాచారి, మున్సిపల్ మేనేజర్ నాగేష్, జూనియర్ అసిస్టెంట్, జూనియర్ అకౌంటెంట్లు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆరోగ్యం ఆహ్లాదం ఆనందం అందిస్తున్న పార్కులు

### -వెంకటేశ్వర కాలనీ పార్కు ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, ఏప్రిల్ 05,(నినాదం న్యూస్):** ఉప్పల్ నియోజకవర్గం మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధి వెంకటేశ్వర నగర్ మున్సిపల్ పార్కు సుందరీకరణ పనులు పూర్తికావడంతో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సాయంకాల సమయంలో ఆహ్లాదంగా వినోదం కోసం కుటుంబ సభ్యులందరు కలిసి జిహెచ్ఎంసి పార్కులను ఎక్కువగా సందర్శిస్తూ మనోవుల్లాసాన్ని పొందుతారని, ఈ యొక్క పార్కుల అభివృద్ధి డివిజన్ ప్రజలకు ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తుందని అన్నారు. కార్యక్రమం అనంతరం వెంకటేశ్వర నగర్ కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యే వివిధ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం నాయకులు శ్రీపతి, వీరభద్రరావు, బీఆర్ఎస్ నాయకులు వంజరి ప్రవీణ్ కరిపే, గుమ్మడి జంపాల్ రెడ్డి, శ్రీనివాస్, మల్లేష్ గౌడ్, నవీన్ గౌడ్, పూస రమేష్, రామకృష్ణ, దేవేందర్ కుమార్, భూపతి అశోక్, రాంచర్ల బాల నరసింహ, కొయ్యడ జయపాల్, కిరణ్, కుమార్, తిరుపతి, అజయ్, సలీం, నిసార్ అహ్మద్ గోరి, దండెం నరేందర్ మరియు మహిళా నాయకులు భాగ్యమ్మ, జ్యోతి, భారతి కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, ఏప్రిల్05, (నినాదం న్యూస్):** రామంతాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీ నగర్ కాలని లో 33 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన మొదటి అంతస్తు కమ్యూనిటీ హాల్ నీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్ రావు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ప్రభాకర్ రెడ్డి ,గంధం నాగేశ్వర్ రావు , సీనియర్ నాయకులు బోసాని పవన్ జహాగీర్, కాలని అధ్యక్షుడు సంతోష్ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా అభివృద్ధే ధ్యేయం : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, సంఘ సభ్యులు, తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ను కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. ఏప్రిల్ 6 ఆదివారం జరగనున్న శ్రీ రామ నవమి పండుగ సందర్భంగా వేడుకల్లో పాల్గొనాలని ఆహ్వాన పత్రికలను రాజుకు అందజేశారు.

## ఘనంగా స్వతంత్ర సమర యోధుడు జగ్జీవన్ రామ్‌కి నివాళి





**హైదరాబాద్ :** సికింద్రాబాద్ నియోజకవర్గం పరిధిలోనీ తార్నాక డివిజన్ శాంతి నగర మరియు ఇసుక బావి లో ఉన్న బాబు జగ్జీవన్ రామ్ విగ్రహనికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ శ్రీమతి మోతే శ్రీలత శోభన్ రెడ్డి గారు ,టీ టీ యు సీ రాష్ట్ర అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డి ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ గారు మాట్లాడుతూ ఒకవైపు దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడుతూనే, మరోవైపు సామాజిక సమానత్వం కోసం, అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరగని సమరం సాగించిన రాజకీయ, సామాజిక విప్లవ యోధుడు బాబూ జగ్జీవన్ రామ్ గారు. అతిచిన్న వయసులోనే తొలిప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ ప్రభుత్వంలో కీలక శాఖల బాధ్యతలను నిర్వహించారు. తరువాత కాలంలో భారత ఉపప్రధానిగా దేశానికి అద్వితీయమైన సేవలను అందించారు.దళితులకు రాజ్యాంగం ద్వారా డాక్టర్ శ్రీ. బాబా సాహెబ్ అంబేద్కర్ హక్కులను ప్రసాదిస్తే, వాటిని చట్టరూపంలో అభ్యున్నతిక అమలు చేసేందుకు శ్రీ. జగ్జీవన్ రామ్ గారు చేసిన హక్కులను రాజ్యాంగంలో అంబేద్కర్ పొందుపరిస్తే జయంతి వాటిని చట్ట రూపంలో అమలు చేయడానికి జగ్జీవన్రామ్ గారు చేసిన కృషి చేశారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## జగజ్జీవన్ రామ్ జీవిత సందేశాలు తరతరాలకు స్ఫూర్తి

- రవికుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** బాబు జగజ్జీవన్ రామ్ జీవిత సందేశాలు తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంటాయని, అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం పోరాడారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్ అన్నారు. శనివారం బాబు జగజ్జీవన్ రామ్ 117 వ జయంతి సందర్భంగా మసీద్ బండ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి నియోజకవర్గ బీజేపీ నాయకులతో కలిసి బాబు జగజ్జీవన్ రామ్ కు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దళితుల హక్కుల కోసం పోరాటం చేసిన యోధుడు, గొప్ప సంఘ సంస్కర్త, రాజకీయవేత్త అని కొనియాడారు. భారతదేశ రాజకీయాలలో అత్యంత ప్రభావవంతమైన నాయకులలో ఒకరిగా గుర్తింపు పొందిన నాయకుడని అన్నారు. భారతదేశ ఉప ప్రధానిగా, జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ ప్రభుత్వాలలో వ్యవసాయ, రక్షణ మంత్రిగా పనిచేసి దేశ క్షేమం కోసం ఎన్నో కీలక నిర్ణయాలు తీసుకొస్తున్నారని గుర్తు చేసారు. సామాజిక న్యాయం కోసం పోరాడుతూ అంటరానితనాన్ని రూపుమాపుతూ, వ్యవసాయ రంగంలో హరిత విప్లవం కోసం కీలక పాత్ర పోషించిన నాయకుడని అన్నారు. ఆయన చేసిన సేవలు, పోరాటం నేటికీ స్ఫూర్తిదాయకంగా ఉన్నాయన్నారు. ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని తెలియజేసారు. జిల్లా ఉపాధ్యక్షులు రామరాజు, కేశవులు, నాగుల్ గౌడ్, మణి భూషణ్, నర్సింగ్ యాదవ్, రాధాకృష్ణ యాదవ్, వెంకటస్వామి రెడ్డి, నరసింహ చారి, కుమార్ యాదవ్, మనోహర్ గౌడ్, మహేష్ యాదవ్, ఆంజనేయులు సాగర్, నర్సింగ్ రావు, ఎత్తరి రమేష్, మాణిక్ రావు, శ్రీనివాస్ యాదవ్, కిషోర్ ముదిరాజ్, లక్ష్మణ్ ముదిరాజ్, అరవింద్, గణేష్ ముదిరాజ్, విజేందర్, పృధ్వీ గౌడ్, రాయల్ ఆంజనేయులు యాదవ్, పట్టాభిరామ్, ప్రభాకర్, శివారెడ్డి, ఎస్ కె చాంద్, సురేష్, మల్లారెడ్డి, రాజు, సురేష్, చందు, రాము, మహిళా నాయకులు రెడ్డమ్మ, కోమలి, మీనా, జ్యోతి, స్వప్న, కల్పనా, రాణి, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.


## కుల రహిత సమాజ స్థాపనలో బాబు జగ్జీవన్ రామ్ సేవలు ఆదర్శనీయం

- మహనీయుల స్ఫూర్తితో మహోద్యమమై యువత ముందుకు సాగాలి
- మహనీయుల ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మండల సురేందర్



**జవహర్ నగర్ ఏప్రిల్ 5 (నినాదం న్యూస్):** కుల రహిత సమాజ స్థాపనకు దళితుల అభివృద్ధికి భారతదేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలు ఆదర్శనీయమని యువత మహనీయుల స్ఫూర్తితో మహా ఉద్యమమై ముందుకు సాగాలని మహనీయుల ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మండల సురేందర్ పిలుపునిచ్చారు. జగ్జీవన్ రామ్118వ జయంతిని పురస్కరించుకొని మహనీయుల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శనివారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రధాన చౌరస్తాలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల సురేందర్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర సామాజిక సమానత్వం కోసం పోరాడిన గొప్ప దార్శనికగత నేత అని సమాజంలో అనేక రుగ్మత లపై యువతరం పోరాటం చేయాలని అన్నారు. జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా తెలంగాణలో పాలన జరగాలని కోరారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ మేయర్లు మేకల కావ్య, శాంతి కోటేష్ గౌడ్, మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు, మాజీ కోఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు వినయ్ కుమార్, బి ఆర్ఎస్ జవహర్ నగర్ అధ్యక్షుడు కొండల ముదిరాజ్, నాయకులు భాస్కర్ పటేల్, మాట్ల శ్రీనివాస్, తూటి శ్రీనివాస్, యాదగిరి యాదవ్, మిట్టు యాదవ్, సదానంద్, రాజు యాదవ్, మహిళలు ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అర్హులందరూ సీఎంఆర్ఎఫ్ సద్వినియోగం చేసుకోవాలి



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 5(నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో అరకురైన పేదలందరూ ముఖ్య మంత్రి సహాయనిధి పథకమును సద్వినియోగం చేసుకోవాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి తెలిపారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు అర్హులైన పేదలకు ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా మంజురైన ముఖ్యమంత్రి సహాయనిధి పథకం మంజూరు పత్రాలను అందజేశారు. బాధితులకు రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం మంజూరైన బాచుపల్లి వాసు లు కసి బాల రాజు కు - రూ 60వేలు, నిజాంపేట్ ము న్సిపల్ కార్పొరేషన్ వాసులు శనిగల కొమ రమ్మా యాదవ్, రూ60వేలు, రమేశ్వరపు వెంకట సూర్య కుమారికి రూ60 వేలు, టేకుముడి శాంతి ప్రియకు - రూ60వేలు, గాజుల రా మారం డివిజన్ వాసులు సంభోజు మురళి చారి కి రూ -60వేలు, రాముని విజయకు రూ. 40వేలు, నర్సింహా రెడ్డి కి రూ47,500/-, జగద్గిరి గుట్ట డివిజన్ వాసులు దుక్కిపాటి కరుణాకర్ రావు కు రూ . 60వేలు, రంగారెడ్డి నగర్ డివిజన్ వాసు లు నమ మంజులకు రూ23,500/-, తదితరులకు పంపిణీ చేశారు.

## ఘనంగా సిపిఐ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి

### -సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే రామస్వామి



**చేవెళ్ల ఏప్రిల్ 05(నినాదం న్యూస్):** చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు మండల పార్టీ కార్యదర్శి ఏం సత్తి రెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కే రామస్వామి హాజరై బాబు జగ్జీవన్ రావు గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1908లో బీహార్ రాష్ట్రంలో షాబాద్ జిల్లాలో దళిత చర్మకారుల కుటుంబంలో జన్మించారని తెలిపారు చిన్నప్పటి నుంచి కుల వివక్ష త అంటరానితనం వ్యతిరేకంగా అనేక పోరాటాలు నడిపారు చర్మకారుల కుటుంబాలపై జరుగుతున్న అన్యాయాలపై అక్రమాలపై1935లొ పెద్ద ఎత్తున పోరాటం చేసిన మహోన్నత నేత బాబు జగజీవన్ రాం అని కొనియాడారు రాజనీతి శాస్త్రంలో పీహెచ్ డి చేసిన బాబు జగజీవన్ రామ్ స్టూడెంట్ గా ఉన్నప్పుడే విద్యార్థుల సమస్యలపై పోరాటం నడిపారని వారు తెలిపారు. ఒకవైపు పోరాటాలు చేస్తూనే స్వసంత్రం పోరాటంలో కూడా గాంధీ నాయకత్వన పాల్గొని పెద్ద ఎత్తున పోరాడిన వ్యక్తి బాబు జగజీవన్ రామ్ అన్నారు స్వతంత్రం వచ్చిన తర్వాత నెహ్రూ ప్రధానమంత్రి ఉప ప్రధానిగా బాబు జగజీవన్ రామ్ కావడం అనేది గొప్ప విశేషమని అన్నారు ఇలాంటి మహోన్నత వ్యక్తి ప్రధానమంత్రి అయ్యే అవకాశాలు ఉన్న అప్పటి అగ్రవర్ణ రాజకీయ వేత్తలు కుట్రలు పని కాకుండా చేశారని వారు తెలిపారు భారత రాజ్యాంగ లోని చట్టాలను అమలుపరచడం అంటే రచించింది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అయితే పార్లమెంటులో ఫైటర్గా వ్యవహరించి అమలుకు పునాదులు వేసింది బాబు జగజీవన్ రాం అని వారి సేవలను ప్రతి ఒక్కరూ ప్రస్తుతరాలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని అన్నారు ఈ కార్యక్రమంల బి కే యం యు జిల్లా అధ్యక్షుడు జే అంజయ్య ఎన్ ఎఫ్ డబ్ల్యూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల వినోద తదితరులు పాల్గొన్నారు

## బాబు జగ్జీవన్ రాం సంఘసంస్కర్త రాజకీయవేత్త

### -ఘనంగా నివాళులర్పించన డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి



**చేవెళ్ల ఏప్రిల్ 05(నినాదం న్యూస్):-** దేశానికి బాబు జగ్జీవన్ రామ్ అందించిన సేవలు చాలా గొప్పవని డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి దేశమొల్ల ఆంజనేయులు బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ అన్నారు.భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలో గల బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి, డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి దేశమల్ల ఆంజనేయులు పెద్దోళ్ల ప్రభాకర్ స్థానిక నాయకులతో కలిసి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశానికి బాబు జగ్జీవన్ రామ్ ఎన్నో సేవలందించారనిఅన్నారు. బడుగు బలగిన వర్గాల అభివృద్ధి కోసం, వారి హక్కుల కోసం కృషి చేసిన మహానేత అని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్లన చందు,దండు సత్యం, బ్యాగరి నర్సింలు, అబ్దుల్ గని,చాకలి కృష్ణ,సుదర్శన్ యాదవ్, మాధవ్ గౌడ్, ప్రవీణ్, మల్లేష్, బాయ్కడి యాదయ్య, నర్సింలు,తదితరులు పాల్గొన్నారు.



# ఐజేయూతోనే జర్నలిస్టుల సమస్యల పరిష్కారం

## • టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెల్లి మధు



**వరంగల్ బ్యూరో (నినాదం న్యూస్):** ఐజేయూ అనుబంధ టియుడబ్ల్యూజే తోనే జర్నలిస్టుల సమస్యల పరిష్కారం సాధ్యమని టీయూడబ్ల్యూజే,ఐజేయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెల్లి మధు అన్నారు. శనివారం హనుమకొండ బాలసముద్రంలోని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో టీయూడబ్ల్యూజే హనుమకొండ జిల్లా యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జర్నలిస్టుల సంక్షేమానికి ముందుండి పోరాటం సాగిస్తున్న సంఘం టియుడబ్ల్యూజే,ఐజేయూ మాత్రమేనని అన్నారు. రాష్ట్రంలో జర్నలిస్టులకు అక్రిడిటేషన్ లు, హెల్త్ కార్డులు, ఇండ్ల స్థలాలు సాధించి పెట్టిన ఘనత ఈ సంఘానికే ఉందన్నారు. రానున్న రోజుల్లో వరంగల్ నగరంతో సహా మండల కేంద్రాలలో జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు,ఇండ్లు సాధించేందుకు పోరాడుతామన్నారు. రాష్ట్రంలో వివిధ కారణాలతో మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలను ఆదుకునేందుకు కృషి చేయడం జరుగుతుందని చెప్పారు. భవిష్యత్తులో కూడా జర్నలిస్టుల సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ సమస్యల సాధనకై జర్నలిస్టులకు అండగా టీయూడబ్ల్యూజే నిలుస్తుందని, అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డుల జారి, ఇతర సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకుపోయి అమలుపరిచేలా కృషి చేస్తామని తెలిపారు. ఆరు దశాబ్దాల చరిత్ర ఉన్న యూనియన్ పై జర్నలిస్టులకు ఎంతో విశ్వాసం ఉందని, ప్రతి జర్నలిస్టు ఐజేయూ లో సభ్యత్వం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్, జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ పొడిశెట్టి విష్ణు వర్ధన్, ఎంఏ. నయీం, సీనియర్ నాయకులు షఫీ ఉర్ రహమాన్,బి. శ్రీహరి రాజు, నామని శ్రీ కిషన్, దామోదర్, వంగ రమేష్, గజ్జి రమేష్, సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు



**మల్హర్, ఏప్రిల్ 05 (నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మలహార్ రావు మండలం తాడిచెర్లలో దేశ తొలి ఉప ప్రధాని స్వాతంత్ర సమరయోధులు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బాబు జగ్జీవన్ రామ్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల కోసం చేసిన కృషి మరువలేనిదని, ఆయన జీవిత చరిత్ర ప్రతి ఒక్కరూ చదవాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కేసారపు నరేష్ మాదిగ, మండల ప్రధాన కార్యదర్శి తాండ్ర దినేష్ మాదిగ, నారమళ్ళ రాజయ్య మాదిగ, కేసారపు అరుణ్ మాదిగ, ఇందారపు హేమంత్ మాదిగ, ఇందారపు చరణ్ మాదిగ, ఇందారపు రాహుల్ మాదిగ, జంగం అనిల్ మాదిగ, ఇందారపు రోజన్ మాదిగ, ఇందారపు హరిచంద్ర మాదిగ, ఎండి హితాబ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన ఆర్మీ జవాన్ రమేష్‌కు ఘన సన్మానం



**వరంగల్, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్):** వరంగల్ జిల్లా ఖానాపురం మండలం రాగంపేటకు చెందిన ఆర్మీ జవాన్ కుందేనపెల్లి రమేష్ ఇండియన్ ఆర్మీలో 24 సంవత్సరాలు విజయవంతంగా సేవలు అందించి పదవి విరమణ పొందిన ఆర్మీ జవాన్ కుందేనపెల్లి రమేష్ - సంధ్యారాణి దంపతులకు గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. వరంగల్ జిల్లాకు చెందిన ఖానాపురం మండలం రాగంపేటకు చెందిన కుందేనపెల్లి బిక్షమయ్య - రాధమ్మ దంపతులకు ముగ్గురు కుమారులు ఉన్నారు. వీరిలో పెద్ద కుమారుడు కుందేనపెల్లి రమేష్. భారతదేశానికి సేవ చేయడం కోసం మొదటి ప్రయత్నంలోనే ఇండియన్ ఆర్మీ రిక్రూట్మెంట్ లో 2001 మార్చి 20న ఆర్మీలో చేరారు. 2001 - 2025 ( 9 రాపిడ్ ఇంజనీర్ రెజిమెంట్ ) బెంగళూరు కర్ణాటక రాష్ట్రంలో 2001- 2003, జమ్మూ కాశ్మీర్ 2003- 2006, అరుణాచల్ ప్రదేశ్ 2006- 2009, మణిపూర్ 2009- 2012, అలహాబాద్ ఉత్తరప్రదేశ్ 2012- 2017 , బెంగళూర్ కర్ణాటక 2017- 2021, మీరట్ ఉత్తరప్రదేశ్ 2021- 2025, హెడ్ క్వార్టర్స్ మద్రాస్ ఇంజనీరింగ్ గ్రూప్ అండ్ సెంటర్ బెంగళూర్, కర్ణాటక రాష్ట్రంలో తేదీ 2025 మార్చి 31 రోజున రిటైర్డ్ అవ్వడం జరిగింది. 24 సంవత్సరాలు ఇండియన్ ఆర్మీలో వివిధ హోదాలలో సేవ చేసి పదవి విరమణ పొంది తన సొంత గ్రామమైన రాగంపేట గ్రామ యువత రిటైర్డ్ ఇండియన్ ఆర్మీ జవాన్ కుందేనపెల్లి రమేష్ - సంధ్యారాణి దంపతులను ఘనంగా సన్మానించడం జరిగింది. కుందేనపెల్లి రమేష్ - సంధ్యారాణి దంపతులకు ఇద్దరు కుమారులు జయఆనంద్, రవీంద్ర ఉన్నారు. రాగంపేట గ్రామ పెద్ద సిరిపోతుల వీరస్వామి మాట్లాడుతూ రాగంపేట గ్రామంలో దేశం కోసం ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ఇండియన్ ఆర్మీలో చేరి 24 సంవత్సరాల సేవ చేయడం అభినందనీయం అన్నారు. భైరబోయిన ఐలేష్ మాట్లాడుతూ రాగంపేట గ్రామంలో మొట్ట మొదటి సారీ ఇండియన్ ఆర్మీలో చేరిన వ్యక్తి, గ్రామ యువత ఆదర్శంగా తీసుకొని ఎంత మంది పోలీస్ శాఖలో చేరడం జరిగింది. రిటైర్డ్ ఇండియన్ ఆర్మీ జవాన్ కుందేనపెల్లి రమేష్ మాట్లాడుతూ ఆర్మీ అగ్నివీర్, పోలీస్ రిక్రూట్మెంట్ కోసం ప్రిపేర్ అవుతున్న యువతకు సలహాలు సూచనలు అందిస్తాను అని తెలియడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాగంపేట గ్రామస్తులు సిరిపోతుల వీరస్వామి , భైరబోయిన ఐలేష్ , కందిమల్ల బిక్షపతి , కన్నె నరేష్ , గడ్డం అనిల్ , భూక్య దేవేందర్ , వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు) తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

### • ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్



**వరంగల్ ఏప్రిల్ 5 ( నినాదం న్యూస్):** అకాల వర్షాలతో పంటలు కోల్పోయిన రైతులకు ఎకరానికి 50 వేల రూపాయల పరిహారం అందించి ప్రభుత్వం ఆదుకోవాలని ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రభుత్వాలు తక్షణమే స్పందించకపోవడం సిగ్గుచేటు అన్నారు. శనివారం నర్సంపేట ఓంకార్ భవన్ లో జరిగిన అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ రైతాంగం అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి ఆరుగాలం కష్టపడి పంటలు పండిస్తే తీరా చేతికి పంటలు వచ్చే దశలో అకాల వర్షాలు తీరని నష్టాన్ని చేకూర్చాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మొక్కజొన్న వరి మిర్చి మామిడి అరటి తదితర పంటలు నేలమట్టమై 10 లక్షల ఎకరాలలో తీవ్రమైన నష్టం వాటిల్లిందని దాంతో రైతాంగం తీరని ఆవేదనతో ఆందోళనలో ఉన్నారన్నారు. ఇలాంటి పరిస్థితులలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకునేందుకు క్షేత్రస్థాయిలో పంట చేనులను పరిశీలించి బాధిత రైతాంగానికి భరోసా కల్పించి ఎకరాకు కనీసం 50వేల రూపాయల పరిహారాన్ని అందించాలని డిమాండ్ చేశారు. మొక్కజొన్నలను వరి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను తక్షణమే ఏర్పాటు చేసి కుంటి సాకులు లేకుండా భేషరత్తుగా కొనుగోలు చేయాలని కోరారు. ఈ క్రమంలో రైతు సంఘం కార్యకర్తలు ఎక్కడికి అక్కడ రైతులకు అండగా కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. జాతీయస్థాయిలో రైతాంగ ఉద్యమాలను మరింత బలోపేతం చేయడానికి అఖిలభారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) జాతీయ సమావేశాలు ఈనెల 7 8 తేదీలలో పంజాబ్ రాష్ట్రంలోని జలంధర్ లో జరగనున్నాయని తెలిపారు. ఈ సమావేశాలకు తెలంగాణ రాష్ట్రం నుంచి ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పెద్దారపు రమేష్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వల్లెపు ఉపేందర్ రెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వరికుప్పల వెంకన్న గిరిజన రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ వి తుకారాం నాయక్ హాజరవుతారని తెలిపారు.

## కేసీఆర్‌తో సమావేశమైన మాజీ ఎమ్మెల్యే బొల్లం



**కోదాడ,ఏప్రిల్ 5 (నినాదం న్యూస్):** బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ, రజతోత్సవ మహాసభ నేపథ్యంలో శనివారం ఉమ్మడి ఖమ్మం, మహబూబ్ నగర్, నల్గొండ జిల్లాల ముఖ్య నేతలతో పార్టీ అధినేత కే.చంద్రశేఖర్ రావు అధ్యక్షతన ఎర్రవెల్లిలో సన్నాహక సమావేశం నిర్వహించారు. అధినేత కేసీఆర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో ఉమ్మడి నల్గొండ జిల్లా నుంచి నేతలతో కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు రాజకీయ అంశాలను మల్ల యాదవ్ కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్లారు.

# అణగారిన ప్రజల హక్కుల కోసం.. పోరాడిన యోధుడు జగ్జీవన్ రామ్



**నర్సంపేట, ఏప్రిల్ 5(నినాదం):** డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఉప ప్రధానిగా, దళిత వర్గాలు, అనగారిన ప్రజల హక్కుల కోసం పోరాడిన వ్యక్తి అని కళ్లెపెల్లి ప్రణయ్ దీప్ మాదిగ అన్నారు. జగ్జీవన్ రాం 118 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన దళిత ప్రజా సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలో స్థానిక పాత ఎమ్మార్వో కార్యాలయంలో శనివారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా దళిత రత్న కళ్ళే పెల్లి ప్రణయ్ దీప్, దళిత ప్రజా సంఘాల కో కన్వీనర్ వహించగా ముఖ్య అతిథులుగా అసిస్టెంట్ ప్రొఫెసర్ గద్ద వెంకటేశ్వర్లు, దళిత ప్రజా సంఘాల జేఏసీ కన్వీనర్ జనగాం కుమార్,ప్రజాసంఘాల నాయకులు అందె రవి, దళిత ప్రజా సంఘాల జేఏసీ కో కన్వీనర్ దళిత రత్న గుంటి వీర ప్రకాష్, దళిత ప్రజాసంఘాల జేఏసీ కో కన్వీనర్ తడుగుల విజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జయంతి ఉత్సవాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ భారత మాజీ ఉప ప్రధాని,దళిత వర్గాల ఆశాజ్యోతి,డాక్టర్ బాబు జగజీవన్ రామ్ అంటరాని వారి శ్రేయస్ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన దళిత నేత అని అన్నారు.బీహార్ లో ఒక సామాన్య రైతు కుటుంబంలో 1908 ఏప్రిల్ 5న జగ్జీవన్ రామ్ జన్మించారన్నారు.ఆయన జన్మదినాన్ని భారతదేశమంతటా సమత దివాస్ గా జరుపుకుంటారని పేర్కొన్నారు.ఒక వర్గంపై జరుగుతున్న సామాజిక బహిష్కరణకు వ్యతిరేకంగా నిరసనగా,అనగారిన ప్రజల హక్కుల కోసం పోరాటాన్ని కొనసాగించారన్నారు. బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో జగ్జీవన్ రావు ఉత్సాహంగా పాల్గొన్నారన్నారు. దేశానికి తొలి కార్మిక శాఖ మంత్రిగా,రైల్వే రవాణా ఆహార వ్యవసాయ రక్షణ వంటి కీలక శాఖలో కేంద్ర మంత్రిగా కొనసాగారన్నారు. జనతా పార్టీ ప్రభుత్వం లో 1977 నుంచి 1979 వరకు భారతదేశ ఉప ప్రధానిగా పనిచేశారన్నారు.సత్యాగ్రహం. ఇండియా వంటి ఉద్యమాలలో. గాంధీజీ వెంట నడిచారు తన 78 వేట కన్నుమూశారని వివరించారు. ఆయన అనుసరించిన ఆదర్శాలు, జీవితం నేటి యువతకు ఆదర్శంగా తీసుకొని యువత ప్రయాణించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బోయిని నారాయణ,ఉపాధ్యాయ సంఘ నాయకులు సాంబయ్య, ప్రభుత్వ ఉపాధ్యాయులు గిరిగాని శ్రీనివాస్,కుల పెద్దలు మాదాసి సదానందం,కరుణాకర్,నవీన్ రాజు,మాల మహానాడు నాయకులు అశోక్ పాల్గొన్నారు.

# తీదేడు గ్రామంలో సన్నబియ్యం పంపిణీ



**చింతపల్లి, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్):** ప్రజాపాలనలో పేదలకు సన్నబియ్యం పంపిణీ ఒక వరం లాంటిదని తీదేడు గ్రామ మాజీ సర్పంచ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు,కాయితి జితేందర్ రెడ్డి అన్నారు. గ్రామంలోని రేషన్ షాపుల ద్వారా లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం శనివారం ఆయన మాల్ మార్కెట్ డైరెక్టర్ రామవత్ హనుమ నాయక్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజలు కూడా సన్న బియ్యం వినియోగించాలన్న ఒక మంచి లక్ష్యంతో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారని అన్నారు. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పేద ప్రజలు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ దాసరి శ్రీనివాస్ యాదవ్,మాజీ సర్పంచ్ రావు వెంకటనసింహా రావు,కొరివి యాదగిరి,,ధరణిపతి రమణ రావు,సోనగంటి గోవర్ధనా చారి, గ్రామ శాఖ అధ్యక్షులు శివర్ల శంకర్ యాదవ్,యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చింతకుంట్ల రాకేష్,సందే లక్ష్మయ్య, సందే కిరణ్,మల్లిగారి యాదయ్య,గునమోని శ్రీనివాస్, దాసరి ముత్తయ్య,పల్లెటి నర్సింహ,కాయితి శ్రీనివాస్ రెడ్డి, సోనగంటి కృష్ణామా చారి,డీలర్లు,బొడ్డు యాదగిరి,ముద్దం వెంకటయ్య,సందే యేసు,సందే బిక్షం,పల్లగుట్ట రాములు,బొడ్డు తిరుపతి,బొడ్డు లాలయ్య, వెంకటయ్య, శివర్ల శ్రీను,సందే వెంకట్,గ్రామ మహిళలు, ప్రజలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జగ్జీవన్ రామ్



**కోదాడ,ఏప్రిల్ 5 (నినాదం న్యూస్):** బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహనీయుడు, భారతదేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు,వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ ,సుధీర్ లు అన్నారు. శనివారం జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా దళిత సంఘాల ఆధ్వర్యంలో అన్ని పార్టీల నాయకులతో కలిసి కోదాడ పట్టణంలోని ప్రధాన రహదారిపై ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ఉప ప్రధానిగా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కొరకు అనేక సంస్కరణలు ప్రవేశపెట్టి దేశం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహనీయుడు అని ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు. జగ్జీవన్ రామ్ ఆశయాల సాధన కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు.ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిది ఏపూరి రాజు మాదిగ సభాధ్యక్షత వహించిన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమాదేవి, ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చింతాబాబు మాదిగ, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కంభంపాటి శ్రీనివాస్ మాదిగ, ఎం ఈ ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి కత్తి వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు షేక్ నయీమ్, మాజీ కౌన్సిలర్ గంధం యాదగిరి, గంధం పాండు, గంధం బంగారు, పంది తిరపయ్య, కర్ల కాంతారావు, గుండెపంగు రమేష్, చీమ శ్రీనివాస్, గంధం రంగయ్య, నందిగామ ఆనంద్, కర్ల విజయరావు, ఏపూరి సత్యరాజు, ఎస్ కే బాజన్, బచ్చలకూరి నాగరాజు, భూక్య రవి నాయక్ పాల్గొన్నారు.

# బీసీల ఎదుగుదలకు లోపాలపై ఆలోచించాలి



**చింతపల్లి, ఏప్రిల్ 5(నినాదం న్యూస్):** సమాజంలో బీసీలు సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా ఎందుకు ఎదగలేక పోతున్నారోనని ప్రతి ఒక్కరు ఆలోచించి, అందుకు గల లోపాలను వెలికి తీయాల్సిన అవసరం ఉందని మన ఆలోచన సాధన సమితి (మాస్) వ్యవస్థాపకులు కటకం నర్సింగ్ రావు అన్నారు. మండల కేంద్రంలో శనివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ మన ఆలోచన సంస్థ ద్వారా గత 9 నెలల నుంచి బీసీలు సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా, సంస్కృతిక పరంగా, ఎందుకు అభివృద్ధిచెందలేక పోయారనే విషయాలపై అనేకసార్లు చర్చలు, సమావేశాలు, శిక్షణా శిబిరాలను నిర్వహించడం జరిగిందని అన్నారు. గ్రామస్థాయి నుంచి కులవృత్తులు చేసుకునే వాళ్లను చైతన్యపరిచి, బీసీ భావజాలాన్ని వ్యాప్తి చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఇందుకోసం ఈనెల 15వ తేదీన నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్లో మాస్ ఆవిర్భావ సభను ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. హైదరాబాదులోని ఎగ్జిబిషన్ గ్రౌండ్లో ఈనెల 15న జరగనున్న ఈ సభకు బీసీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తున్న మెపా

### • రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్



**వరంగల్ బ్యూరో (నినాదం న్యూస్):** ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ హనుమకొండ జిల్లా కమిటీని శనివారం ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం మెపా రాష్ట్ర నాయకుడు పులి ప్రభాకర్ ముదిరాజ్ అధ్యక్షతన హనుమకొండలో నిర్వహించిన సమావేశంలో కమిటీ అధ్యక్ష కార్యదర్శులతో పాటు కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ హాజరై మాట్లాడుతూ.. వివిధ సామాజిక కార్యక్రమాలతో మెపా రాష్ట్రవ్యాప్తంగా దూసుకెళుతుందని పులి దేవేందర్ ముదిరాజ్ అన్నారు. ముదిరాజ్ కుల బంధువులందరికీ పరస్పర సహకారమే పరమావధిగా మెపా ముందుకు వెళ్తుందని అన్నారు. పార్టీలకు సంఘాలకు అతీతంగా ప్రతి ఒక్క ముదిరాజ్ బిడ్డ మెపా లో సభ్యులేనని ఈ సందర్భంగా దేవేందర్ పేర్కొన్నారు. అనంతరం పులి ప్రభాకర్ ముదిరాజ్, బైరి సోమయ్య ముదిరాజ్ మాట్లాడుతూ.. ముదిరాజులు ఐక్యంగా హక్కులు సాధించుకోవాలని అన్నారు. ముదిరాజ్ బిడ్డల కోసం పనిచేస్తున్న మెపాతో అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా ముదిరాజ్ విద్యార్థులకు తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని, గ్రామీణ ప్రాంతాల్లోని ముదిరాజ్ యువత ఉద్యోగ ఉపాధి అవకాశాలను అందించుకొని జీవితంలో స్థిరపడాలని అన్నారు.

**నూతన కమిటీ ఎన్నిక**

హనుమకొండ జిల్లా అధ్యక్షులుగా పులి రాజేష్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి అమ్మగారి శ్యామ్ సుందర్, గౌరవ అధ్యక్షులు పులి సదానందం, ఉపాధ్యక్షులు సిద్ద సుమన్, గోనెలా విజేందర్, మట్టెపల్లి సాంబయ్య, కార్యదర్శులు వాసు శ్రీను, రోకుల సందీప్, కేశబోయిన కోటేశ్వరరావు,కోశాధికారి మట్టేపల్లి రణధీర్,కార్యవర్గ సభ్యులు కట్ల విజయ్, ఉడుతబోయిన క్రాంతికుమార్ ముదిరాజ్ లని ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీ బాధ్యులకు పులి దేవేందర్ ముదిరాజ్ రాష్ట్ర కమిటీ చేతుల మీదుగా.. నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మెపా రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు, రాష్ట్ర కార్యదర్శులు సింగారపు రామకృష్ణ, నీరటి రాజు, బోనాల రమేష్, బరిగేల భాస్కర్, వరంగల్ జిల్లా అధ్యక్షులు తాళ్ల రవీందర్, టిఎన్జీవో రాష్ట్ర ఉపాధ్యక్షులు పులి ప్రభాకర్, హనుమకొండ జిల్లా టిఎన్జీవో ప్రధాన కార్యదర్శి బైరి సోమయ్య, ఈరబోయిన వినోద్, బోడ రంజిత్, పులి మహేష్, సంతోష్ కుమార్, భాను ప్రకాష్, ఐలయ్య, దుర్గేష్, పులి శ్రీనివాస్, అనిల్ కుమార్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి



**మహాదేవపూర్ ఏప్రిల్ 5 (నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో శనివారం బాబు జగ్జీవన్ రావ్ జయంతి ని ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆస్పత్రి సూపరిండెంట్ చంద్రశేఖర్ చేతుల మీదుగా కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలలో పిఎసిఎస్ చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు, మాజీ ఎంపీపీ రాణి బాయి, పి ఆర్ టి యు మండల అధ్యక్షుడు శరత్, ప్రధాన కార్యదర్శి పసుల శంకర్, ఎమ్మార్పీఎస్ నాయకులు నల్లబుగ ధర్మయ్య, సమ్మయ్య, జక్కయ్య, భాస్కర్, మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షుడు సాగర్ల రాజు, ముస్లిం హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షుడు, ముజాహిద్ ఖాన్ తో పాటు పలు సంఘాల నాయకులు పలు పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘన నివాళులు



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 5(నినాదం న్యూస్):** పట్టణంలోని 22వ వార్డు బిజెపి నాయకుడు జల్లి గణేష్ తండ్రి జల్లి సత్యనారాయణ మృతి చెందడంతో శనివారం మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్ ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## దేవరకొండ నుంచి శిరసనగండ్ల జాతరకు ప్రత్యేకబస్సులు

**చింతపల్లి, ఏప్రిల్ 5 ( నినాదం న్యూస్):** దేవరకొండ ఆర్టీసీ డిపో నుంచి శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా నాగర్ కర్నూలు జిల్లా చారగొండ మండలం శిరసనగండ్ల జాతరకు ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు ఇంచార్జ్ డీఎం రామ్మోహన్ రెడ్డి శనివారం తెలిపారు. ఈనెల 6, 9,10 తేదీల్లో ప్రత్యేక బస్సులు నడుస్తాయని చెప్పారు. దేవరకొండ నుంచి రూ.60, డిండి బస్ స్టేషన్ నుంచి రూ.70 చార్జీలు వర్తిస్తాయని తెలిపారు. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా బస్సులు నడపనున్నట్లు పేర్కొన్నారు. దేవరకొండ ప్రాంత భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## రేషన్ షాప్ వద్ద భాజపా, కాంగ్రెస్ వార్



**చెన్నూర్ ఏప్రిల్ 5 ( నినాదం న్యూస్) :** పేదలకు కడుపునిండా అన్నం పెట్టేందుకు సన్న బియ్యం పథకం అమలు చేస్తున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతోంది కానీ ప్రభుత్వం తీసుకొచ్చిన సన్న బియ్యం పథకంపై అప్పుడే క్రెడిట్ వార్ మొదలైంది. ఈ పథకంలో ఎక్కువ శాతం నిధులు కేంద్ర ప్రభుత్వమే ఇస్తుందని బిజెపి నాయకులు చెప్పుకొస్తున్నారు దీంతో కాంగ్రెస్ బిజెపి నాయకుల మధ్య కోల్డ్ వార్ నడుస్తుంది.సన్నం బియ్యం కార్యక్రమం ప్రారంభోత్సవంకు చెన్నూరు మండలంలోని కిష్టంపేట గ్రామంలో శనివారం రేషన్ షాప్ వద్ద సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం సందర్భంగా చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి జిల్లా కలెక్టర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే కలెక్టర్ వెళ్ళిపోయిన తర్వాత భాజపా మరియు కాంగ్రెస్ పార్టీ నాయకుల మధ్య ఫ్లెక్సీ వార్ జరిగింది కేంద్రం నిధులతోనే సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం జరుగుతుందని అందుకు ప్రతి రేషన్ షాప్ వద్ద నరేంద్ర మోడీ చిత్రపటాన్ని ఏర్పాటు చేయాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు రేషన్ షాప్ వద్ద నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసే క్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రేషన్ షాపు వద్ద ఉండడంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది కాంగ్రెస్ వర్సెస్ బిజెపి తోపులాటలో నరేంద్ర మోడీ ఫ్లెక్సీలు క్రింద పడవేయడంతో భాజపా కాంగ్రెస్ నాయకుల మధ్య తోపులాట జరిగి ఉద్రిక్తత పరిస్థితి ఏర్పడింది విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఇరువర్గాలను చెదరగొట్టి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి



**చెన్నూర్ ఏప్రిల్ 5 ( నినాదం న్యూస్ ):** కోటపల్లి మండల కేంద్రం లో పలు సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అనంతరం మల్లంపేట్ నక్కల పల్లి గ్రామాల్లో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు.తర్వాత పైలెట్ ప్రాజెక్టుగా గుర్తించిన బొప్పారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేశారు.చెన్నూరు లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చెన్నూరు నియోజకవర్గ మండల అధ్యక్షులతో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ మీటింగులో పాల్గొని ప్రభుత్వ పథకాలు ప్రజలందరికీ తెలియజేయాలని కాంగ్రెస్ నాయకులకు పిలుపునిచ్చారు ప్రభుత్వం పై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను తిప్పి కొట్టాలని పలు సూచనలు చేశారు.

## ఉచితంగా పాలిటెక్నిక్ కోచింగ్

**8ఇంక్లైన్ కాలనీ, 05 ఏప్రిల్, నినాదం న్యూస్:** సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో అన్ని సింగరేణి పాఠశాలల్లో 10వ తరగతి పూర్తిచేసుకున్న విద్యార్థులకు ఉచితంగా పాలిటెక్నిక్ కోచింగ్ ఇవ్వనున్నట్లు ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ జి శ్రీనివాస్ డిజిఎం (పర్సనల్)అధికార ప్రతినిధి పాఠశాల కరెస్పాండెంట్ ఎస్.అనిల్ కుమార్ తెలిపారు. ఏరియా జనరల్ మేనేజర్ బి.వెంకటయ్య సూచనల మేరకు స్థానికంగా సింగరేణి ఉన్నత పాఠశాల, సెక్టార్ -3, యందు ఏప్రిల్ 10 నుండి ఉచిత పాలీసెట్ శిక్షణ తరగతులు ప్రారంభిస్తున్నామని, ఇట్టి సువర్ణ అవకాశాన్ని 8వ కాలనీ మరియు చుట్టుపక్కల ప్రాంత విద్యార్థులు వినియోగించుకోవాలని, పాలిటెక్నిక్ ద్వారా అపారమైన ఉద్యోగ అవకాశాలు ఉంటాయని మరియు బీటెక్ లో లేటరల్ ఎంట్రీ ద్వారా అవకాశం సులభం అవుతుందని వారు తెలిపారు. . పూర్తి వివరాలకొరకు పాఠశాల హెడమాస్టర్ ఎన్ సుందర్ రావుని సంప్రదించాలని పాఠశాల కరెస్పాండంట్ ఏరియా అధికార ప్రతినిధి అనిల్ కుమార్ ప్రకటన ద్వారా తెలపడం జరిగింది.

## సర్వే చైన్ మెన్ టెస్ట్

**8 ఇంక్లైన్ కాలనీ,ఏప్రిల్ 05, నినాదం న్యూస్:** ఆర్జీ2 ఏరియా ఏంవీటిసి నందు సర్వే విభాగం అసిస్టెంట్ చైన్ మెన్ మరియు హెడ్ చైన్ మెన్ పోస్టుల భర్తీకై అర్హత గల అభ్యర్థు లకు పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అఫిషియేటింగ్ జనరల్ మేనేజర్ ఏం.రాముడు ముఖ్య అతిథిగా హాజరైనారు. 5 అసిస్టెంట్ చైన్ మెన్ పోస్టులు మరియు 2 హెడ్ చైన్ మెన్ పోస్టుల భర్తీకై పరీక్షలు నిర్వహించగా 6 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరైనారు,ఈ పరీక్షలను పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని అఫిషియేటింగ్ జనరల్ మేనేజర్ ఏం.రాముడు తెలిపారు. ఈ కార్యక్రమములో డిజిఎం (పర్సనల్)అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, ఏరియా సర్వే అధికారి బుక్య దేశాయి, ఏంవిటిసి మేనేజర్ మురళీకృష్ణ, ఏరియా సెక్యూరిటి అధికారి షరీఫ్ మహమ్మద్ మరియు సర్వే అధికారి ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వసంత నవరాత్రి ఉత్సవాలు



**అల్వాల్, ఏప్రిల్ 5 (నినాదం న్యూస్):** అల్వాల్ పట్టణంలోని టెంపుల్ అల్వాల్ లో వెలిసిన హరిదాసు మండపంలో శ్రీ సీతారామ నామ సంకీర్ణ సంఘం ఆధ్వర్యంలో 74వ శ్రీ సీతారామ వసంతి నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. శ్రీరామ గాయత్రి వాహనం శ్రీ సీతాష్టర శతనామ కుంకుమార్చన వైభవంగా నిర్వహించుకోవడం జరిగిందని సంఘం ప్రధాన కార్యదర్శి పరంకుశ మాధవ్ తెలిపారు. తదుపరి సాయంత్రం హరిదాసు మంటపంలో శ్రీ కళాభారతి శిష్య బృందం చేత నిర్వహించిన భారత నాట్య ప్రదర్శన అత్యంతర సందర్శకులను ఆకట్టుకున్నాయి. నాగమణి, సంతోష్, రాజేశ్వర్ రెడ్డి, ఆధ్వర్యంలో ఈ ప్రదర్శన నిర్వహించారు, అ నంతారం అనంతరం పార్వతి కళ్యాణానికి సంబంధించి చూడమని బిరుదాంకితులు పి విజయలక్ష్మి భార్గవ తారని వారి చేత హరికథ కార్యక్రమం కొనసాగిందని మాధవ్ తెలిపారు, ఇట్టి పూజలు భక్తులు ప్రజలు స్థానికులు పాల్గొన్నారు.

## సీతారాముల కళ్యాణం చూద్దాం రారండి

### -8వ కళ్యాణ మహోత్సవం, రెండు రోజుల ముందు నుంచి ఏర్పాట్లు



**జిన్నారం/పటాన్ చెరు ఏప్రిల్ 5 (నినాదం న్యూస్):** శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించు కొని జిన్నారం మండలంలోని పలు గ్రామాల తో పాటు గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని మాదారం గ్రామంలో శ్రీ సీత సమేత శ్రీ కోదండ రామయ్య నేడు జరిగే కళ్యాణ వేడుకలకు ముస్తాబయ్యది. హిందువుల ఆరాధ్య దైవమైన శ్రీరాముడి కళ్యాణ మహోత్సవం, ఘనంగా నిర్వహించేందుకు ఆలయ ప్రాంగణాం ముసాబుచేశారు. ఎండ వేడిమిని తట్టుకునేలా చలువ సీలింగ్ పందిళ్ళు, మామిడి తోరణాలు కట్టి సర్వాంగసుందరంగా తీర్చిదిద్దారు. వేదపండితుల ఆధ్వర్యంలో దేవతా మూర్తు లకు కళ్యాణ వేడుకలు జరిపించేందుకు ప్రత్యేక వేదికను ఏర్పాటు చేశారు. సీతారాముల కళ్యాణోత్సవం అనంతరం గ్రామ పెద్దల ఆధ్వర్యంలో భక్తుల కు తీర్థప్రసాదాలు,అన్నదాన కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. కళ్యాణ వేడుకలు అనంతరం సాయంత్రం సమయంలో శ్రీ శ్రీ సీతా సమేత రామచంద్రుస్వామి వారిని ప్రత్యేక వాహనంపై అలంకరింప చేసి గ్రామంలో పలు వీధుల్లో మేళతాళాల నడుమ ఊరేగింపు నిర్వహించనున్నారు. ఈ కళ్యాణ మహోత్సవాన్ని గ్రామస్తులు అందరు పాల్గొని విజయవంతం చేయాలని గ్రామ పెద్దలు కోరారు. బద్రి నారాయణ ఆలయ అర్చకులు చేతుల మీదుగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు.

# బాబు జగ్జీవన్ రామ్ జీవితం ఆదర్శం

### -కలెక్టర్ కుమార్‌దీపక్




**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 5(నినాదం న్యూస్):** బహుజన వర్గాల ఆశాజ్యోతి డా. బాబు జగ్జీవన్ రామ్ జీవితం అందరికీ ఆదర్శనీయమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో నిర్వహించిన డా. బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలకు మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి పోటు రవీందర్ రెడ్డి, షెడ్యూల్డ్ కులాల కార్పొరేషన్ ఈ. డి. దుర్గాప్రసాద్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి కుల సంఘాల నాయకులతో కలిసి హాజరై జగ్జీవన్ రామ్ చిత్రపటం వద్ద జ్యోతిని వెలిగించి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు, దళితుల సంక్షేమం కోసం నిర్విరామంగా కృషి చేసిన మహనీయుడు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డా. బాబు జగ్జీవన్ రామ్ జీవితం అందరికీ ఆదర్శనీయమని అన్నారు. దేశానికి స్వాతంత్రం రాకముందే భారత మంత్రివర్గంలో కార్మిక శాఖ మంత్రిగా పని చేశారని, స్వాతంత్రం అనంతరం కేంద్ర మంత్రిగా, పార్లమెంట్ సభ్యుడిగా, భారత ఉప ప్రధానిగా వివిధ ఉన్నత పదవులలో దేశ అభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేశారని తెలిపారు. వినూత్న సంస్కరణలతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ దళిత, బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి విశిష్ట కృషి చేశారని తెలిపారు. ప్రజా సంక్షేమంలో ఆదర్శాలను ఆచరణలో చూపి స్ఫూర్తిగా నిలిచిన మహనీయుల చరిత్ర యువతకు, భావితరాలకు అందించాలని, వారి ఆశయాలను కొనసాగించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, వివిధ సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## అర్హత గల ప్రతి లబ్ధిదారుడికి సన్న బియ్యం పంపిణీ



**చెన్నూర్ ఏప్రిల్ 5 (నినాదం న్యూస్):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా తెల్ల రేషన్ కార్డు కలిగిన అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని చెన్నూరు మండలం కిష్టంపేట గ్రామంలో గల 21 నంబర్ల గల చౌక ధరల దుకాణాన్ని చెన్నూర్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వివేకానంద, మండల తహసిల్దార్ మల్లికార్జున్ లతో కలిసి సందర్శించి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పేదవారి కడుపు నిండా అన్నం పెట్టాలని ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని జిల్లాలో సమర్థవంతంగా అమలు చేస్తుందని తెలిపారు. రేషన్ కార్డు కలిగిన ప్రతి లబ్ధిదారుడికి సన్నబియ్యం చేరాలన్న చారిత్రాత్మక పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు. ప్రభుత్వం రైతుల నుండి సన్న బియ్యం కొనుగోలు చేసి కనీస మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ అదనంగా అందించిందని, రేషన్ కార్డుదారులకు పంపిణీ చేసేందుకు సరిపడా సన్న బియ్యం అందుబాటులో అవుతున్నాయని తెలిపారు. లబ్ధిదారులు ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యంను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. చౌక ధరల దుకాణాల వద్ద ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్రాగునీరు, నీడ సౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలిపారు. అధికారుల సమన్వయంతో ప్రతి లబ్ధిదారుడికి సన్న బియ్యం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.అనంతరం రేషన్ కార్డు లబ్ధిదారుడు మేడ తిరుపతిరెడ్డి ఇంట్లో చెన్నూరు నియోజకవర్గం శాసనసభ్యులు, మండల తహసిల్దార్, లబ్ధిదారులతో కలిసి ప్రభుత్వం ఉచితంగా అందించిన సన్నబియ్యంతో తయారు చేసిన భోజనం చేశారు. లబ్ధిదారుడు మాట్లాడుతూ ప్రభుత్వం ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేయడం, జిల్లా కలెక్టర్, శాసనసభ్యులు తన ఇంట్లో భోజనం చేయడం సంతోషంగా ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో చౌక ధరల దుకాణాల నిర్వాహకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ఆదర్శప్రాయుడు బాబు జగ్జీవన్ రామ్



**జిన్నారం/ పటాన్ చెరు ఏప్రిల్ 5 (నినాదం న్యూస్):** దార్శనికుడు, దేశంలో సమసమాజ స్థాపనకు కృషి చేసిన స్వాతంత్ర సమరయోధుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ నేటి తరానికి ఆదర్శప్రాయుడని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతిని పురస్కరించుకొని శనివారం పటాన్ చెరు పట్టణంలోని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ కాంస్య విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ... ప్రజలందరూ బాపూజీ అని ప్రేమగా పిలుచుకునే బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర సంగ్రామం తో పాటు, తదనంతరం ఏర్పడిన ప్రభుత్వాలలో మంత్రిగా పనిచేసి ఉత్తమ పరిపాలనదక్షుడిగా ప్రజల మన్ననలు పొందారని తెలిపారు. ప్రధానంగా దేశంలోని షెడ్యూలు కులాలు, అనగారిన బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. నేటితరం యువతరానికి, ప్రజాప్రతినిధులకు జగ్జీవన్ రామ్ ఆదర్శప్రాయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు కొమరగూడెం వెంకటేష్, రుద్రారం శంకర్, అఫ్జల్, దళిత సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అధ్వాన్నంగా మౌలాలీ రోడ్లు

- ధర్నాకు దిగిన కార్పొరేటర్
- మద్దతు చెప్పిన ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి
- అధికారులు వివక్షత చూపుతున్నారని ఆరోపణలు




**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి,ఏప్రిల్05,(నినాదం న్యూస్):** మల్కాజిగిరి సర్కిల్ మౌలాలి డివిజన్ పరిధి మారుతి నగరం మెయిన్ రోడ్ లో కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ కాలనీవాసులతో కలిసి ధర్నా నిర్వహించారు. మారుతి నగర్ మెయిన్ రోడ్డు, జెబిఆర్ స్కూల్ రోడ్డు, సంతోష్ మా నగర్ డిఏవి స్కూల్ రోడ్డు, ఎమ్ జే కాలనీ మెయిన్ రోడ్డు , ద్వారకామయి కాలనీ మెయిన్ రోడ్ల పరిస్థితి చాలా ఘోరంగా ఉన్నాయి. ఏ డివిజన్ ముఖచిత్రమైన వాటి మెయిన్ రోడ్లను బట్టి ఉంటది అని, మెయిన్ రోడ్ల వెంట రోజు వేలమంది ప్రయాణం చేస్తుంటారని, బస్సులు వాహనాలు అన్ని మెయిన్ రోడ్ల వెంట తిరుగుతాయని, ఆఫీస్ స్కూళ్లకు వెళ్లే పిల్లలు ఇదే రోడ్లను ఉపయోగిస్తారని చెప్పారు.కాబట్టి మూడు సంవత్సరాలుగా మెయిన్ రోడ్లను బాగు చేయండి అని అడుగుతున్నా వాటికి శాంక్షన్ ఇవ్వకుండా, నిధులు కేటాయించకుండా చాలా సంవత్సరాల నుంచి మౌలాలి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న అధికారులను ఆమె తీవ్రంగా విమర్శించారు. పన్నులు కట్టేది ఒకరు, పనులు అయ్యేది ఒకరికా అన్నారు. మంచిగా ఉన్న రోడ్లకు సాంక్షనులు, నిధులు కేటాయించి మళ్లీ వాటిని తవ్వి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని, నడవడానికి కూడా వీలు లేనటువంటి మౌలాలి మెయిన్ రోడ్లకు మాత్రం నిధులు కేటాయించడం లేదు ఎందుకో మరి అలాగే విమర్శించారు. నిధులు కేటాయించకపోవడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. ఇందులో అధికారులు ఎందుకు పావులుగా అయ్యారో అర్థం కావడం లేదని మౌలాలి కార్పొరేటర్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మెయిన్ రోడ్లు చాలా దుర్భరమైన పరిస్థితిలో ఉన్నాయని, రోజు ఆక్సిడెంట్ల వార్తలు వింటున్నామని చెప్పారు.అటుగా వెళుతున్న స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కారును ఆపి ధర్నాలో పాల్గొనడం కోసమెరుపు కాలనీ ప్రెసిడెంట్ ఆంజనేయులు, సెక్రటరీ శ్రీనివాసరావు సాంబిరెడ్డి క్రియేటివ్ నగర్ ప్రెసిడెంట్ లోకనాథ, నెహ్రూ నగర్ ప్రెసిడెంట్ మల్లికార్జున రావు, సుధాకర్ ,ఎంజే కాలనీ ప్రసాద్ చౌదరి ,డివిజన్ అధ్యక్షుడు శివ గౌడ్, మల్కాజిగిరి సీనియర్ నాయకుడు గున్నాల చంద్రశేఖర్ యాదవ్, పూలపల్లి భరత్ భూషణ్ యాదవ్ ,వెంకటేష్ నేత, లింగారావు, వంశీ రెడ్డి, పృథ్వి, అఖిల్ , నటరాజ్, అభిషేక్, రేఖా, రమణ కాలనీవాసులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు కు ఘన నివాళులు



**మల్లాపూర్, ఏప్రిల్ 05 (నినాదం న్యూస్):** స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు రెండవ వర్ధంతి సందర్భంగా మల్లాపూర్ మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ మల్లాపూర్ మండలం మాజీ అధ్యక్షులు జావిడి రాజారెడ్డి ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయినీ హన్మాండ్లు మాట్లాడుతూ స్వర్గీయ శ్రీ కొమిరెడ్డి రాములు ఆశయాలను కొనసాగిద్దామని బడుగు బలహీనుల కోసం ఎంతగానో కృషి చేశారని నక్సల్ సిద్ధం నమ్మిన వ్యక్తి గా ఎన్నో పోరాటాలు చేశారని అన్నారు. అని బడుగు బలహీనులకు భూ పంపిణీ చేశారని, దమ్మున్న లీడర్ నియోజకవర్గంలో ఒక రాజకీయ ఫ్యాక్టరీ తెరిచినట్లుగా ప్రతి ఒక్కరిని రాజకీయంగా తీర్చిదిద్దిన ఘనత ఆయనకే చెందుతుందని అన్నారు. ఆయన అనుచరులు ఎక్కడ ఉన్న గుండె ధైర్యంతో బతుకుతారని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు కటకం గంగారెడ్డి, మల్లాపూర్ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు భైరవేణి శశి గౌడ్, కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకులు పుప్పాల వినోద్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొత్తూరు మారుతి, కుక్కదూగా నర్సయ్య, కుక్కదుర్గ సాయిలు, అరిగడ్డి సురేష్, గంగుల శ్రీనివాస్, మాదాసు రణధీర్, నరేష్, సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు పాల్గొన్నారు


## మహోన్నత ప్రజా పాలకుడు సీతారామచంద్రుడు : పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ




**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** సామాజిక విలువను తుచ తప్పకుండా ఆచరించి, ధర్మాన్ని విలువలను కాపాడేందుకు తన జీవితాన్నే త్యాగం చేసిన మహోన్నత ప్రజా పాలకుడు సీతారామ చంద్రుడు అని, లోక కళ్యాణం కోసం ఎన్నో త్యాగాలకోర్చిన సీతారాముల పవిత్ర భార్యా భర్తలబంధం అజరామరమైనదని, భవిషత్ తరాలకు ఆదర్శనీయమైనదని పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. నేడు శ్రీరామనవమి శుభ సందర్భంగా పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ శేరిలింగంపల్లి నియోజకవర్గ సమస్త ప్రజలకు, కార్పొరేటర్లకు, ప్రజాప్రతినిధులకు, నాయకులకు, కార్యకర్తలకు, శ్రేయభిలాషులకు, పాత్రికేయ మిత్రులకు, అభిమానులకు శ్రీరామ నవమి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ శ్రీరామ నవమి పర్వదినాన ప్రజలు అందరూ సుఖశాంతులతో గడపాలని ఆకాంక్షించారు. అదేవిధంగా శ్రీరామ నవమి, సీతా రామ కళ్యాణం ఎలా జరగాలో నేర్పి చూపించిన అవతారము శ్రీ రామ అవతారమని అన్నారు. రామనామ వైభవము మాత్రము అలా ఉండిపోయిందని, వశిష్ఠుడు ఇచ్చిన రామనామము ఎంతగొప్పదని అన్నారు. ఎంత కాలము రామనామము చెప్పబడుతుందో, రామాయణము ఎంత కాలము చదవబడుతుందో, ఎంతకాలము రామచంద్రమూర్తిని మనము అనువర్తిస్తామో, రాముడిని ఆదర్శముగా తీసుకుని బతుకుతామో అంతకాలము శ్రీరామ రాజ్యము విలసిల్లుతుందని తెలిపారు.

## నేడు రాములోరి కళ్యాణానికి సర్వం సిద్ధం

- ముస్తాబైన శిరసనగండ్ల ఆలయం
- మూడు జిల్లాల నుండి వేలాదిగా భక్తుల రాక
- భక్తులను కనువిందు చేస్తున్న శిరసనగండ్ల గుట్ట
- హాజరు కానున్న ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎంపీ డాక్టర్ మల్లు రవి,





**వంగూరు, (నినాదం న్యూస్):** నాగర్ కర్నూల్ జిల్లా చారకొండ మండలం లో రెండవ భద్రాద్రిగా పేరు గాంచిన శిరసనగండ్ల గుట్టపై కొలువుతీరిన శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 6 నుండి 11 వరకు అంగరంగ వైభవంగా జరగనున్నాయి. ఉత్సవాలను పురస్కరించుకొని ఆలయ కమిటీ చైర్మన్ రామ శర్మ ముమ్మర ఏర్పాట్లు చేశారు. ఉత్సవాలకు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాతో పాటు రంగారెడ్డి, నల్లగొండ నుండి వేలాదిగా భక్తులు తరలి రానున్నారు.ఈ నేప థ్యంలో భక్తులకు ఎక్కడ అసౌకర్యం కలగకుండా పగ డ్బందీ చర్యలు చేపట్టినట్లు రామశర్మ తెలిపారు.గుట్టపై దాదాపు 200వాహనాలను నిలిపేందుకు పార్కింగ్ ఏర్పా టు చేయడం జరిగిందని అన్నారు.అచ్చంపేట కల్వ కుర్తి, ఎమ్మెల్యేలు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ,కసిరెడ్డి నారాయణరెడ్డి, సహకారం తో ఆలయాన్ని మరింత అభి వృద్ధి చేస్తున్నట్లు రామశర్మ పేర్కొన్నారు.కాగా ఈ నెల 6 న ఉదయం స్వామివారికి అభిషేకం, అర్చ నలు, వేద పారాయణం నిర్వహిస్తారు. అనంతరం మధ్యాహ్నం 12 గంట లకు సీతారాముల కళ్యాణోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ రామ శర్మ వెల్లడించారు. 7న స్వామి వారికి అభిషేకం, అర్చనలు వేద పారాయణం కుంకుమార్చన,రాత్రి ప్రదోష రాజు ప్రచారములు చిన్న రథం పూలతేరు ఉంటుంది. 8 న ఏకాదశి అభిషేకం అర్చనలు శివ దత్తాత్రేయ పరిష రామ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక అర్చనాదాలు రాత్రికి ప్రదోష రాజు పరిచయములు గరుడసేవ పెద్దతేరు నిర్వహించడం జరుగుతుంది. 9,న రాత్రికి పెద్ద రథం బ్రహ్మోత్సవాలు గజసేవ, దోపోత్సవం 10 న పల్లకి సేవ, అభిషేకం అర్చనాదాలు నాగబలి పూర్ణభృతి గజసేవ దోపోత్సవం చక్రతీర్థం ఏకాంత సేవ 12 న అభిషేకము అర్చనలు శివ దత్తాత్రేయ పరుశరామ పోచమ్మ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక అర్చనలు రాత్రికి పల్లకి సేవ చక్రతీర్థం ఏకాంతసేవ ఆరాధన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని చైర్మన్ పేర్కొన్నారు.వచ్చి పోయే భక్తులకు శిరి సనగండ్ల గుట్ట ఎంతో కనువిందు చేయనుంది. అక్కడి పరిసరాలు సైతం ఎంతగానో ఆకట్టుకుంటాయి.

## జగ్జీవన్ రామ్ సేవలు మరువలేనివి

### -కాంగ్రెస్ మహిళా ఉపాధ్యక్షురాలు లావణ్య



**గోదావరిఖని ఏప్రిల్ 05 (నినాదం న్యూస్):** భారత స్వతంత్ర సమరయోధులు బాబు జగ్జీవన్ రాం జయంతి నీ ఘనంగా నిర్వహించిన పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య. పూజ్య జగ్జీవన్ రాం ఆశయాలు కొనసాగాలి, భావి భారతావనికి ఆయన చేసిన సేవలే స్ఫూర్తిదాయకం అని లావణ్య అన్నారు. దళిత నాయకునిగా కేంద్రంలో ఉన్నత పదవులు నిర్వీరామంగా అలంకరించిన మహోన్నత వ్యక్తిత్వం బాబు జగ్జీవన్ రాం కే సాధ్యం- అని లావణ్య అన్నారు. 118 వ పూజ్య బాబు జగ్జీవన్ రాం జయంతి వేడుకలను పురస్కరించుకొని మాట్లాడుతూ భారత ఉప ప్రధానిగా పూజ్య బాబు జగ్జీవన్ రాయ్ ఆదర్శవంతమైన సంస్కరణలు తీసుకువచ్చారని అంటరాని తనానికి సమానత్వం కల్పించడం కోసం అహర్నిశలు పనిచేశారని, భారతదేశ పార్లమెంటుకు అత్యధిక సార్లు నిర్వీరామంగా విజయం సాధించిన తొలి అభ్యర్థిగా మహనీయులు జగ్జీవన్ రాం చరిత్ర లో నిలిచిపోతారని అన్నారు. ఆయన చేసిన నాటి సంస్కరణలే నేటి భావి భారత తరానికి ఆదర్శవంతంగా నిలుస్తున్నాయని లావణ్య అన్నారు.

## సామాజిక సమానత్వం కోసం పోరాడిన సంఘసంస్కర్త బాబూ జగ్జీవన్‌రాం

### -మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నియాజ్



**సుల్తానాబాద్,ఏప్రిల్ 05 (నినాదం న్యూస్):** సామాజిక సమానత్వం కోసం పోరాడిన సంఘ సంస్కర్త బాబూ జగ్జీవన్రామ్ అని సుల్తానాబాద్ మున్సిపల్ కమిషన ర్ మహమ్మద్ నియాజ్ కొని యడారు. బాబూజగ్జీవన్ రాం జయంతిని పురస్కరించుకొని సుల్తానాబాద్ మండల కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో ఆయనచిత్రపటానికి పూ లమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూదేశ స్వాతంత్ర్యం కోసం పోరా డిన స్వాతంత్ర్య సమరయోధుడు, సామాజిక స మానత్వం కోసం పోరాడిన సంఘ సంస్కర్త, భార త దేశ మాజీ ఉప ప్రధాని డా. బాబూ జగ్జీవన్రామ్ సేవలు గొప్ప యని అయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సన్నబియ్యం పంపిణీని ప్రారంభించిన ఎమ్మెల్యే మక్కాన్ సింగ్



**8ఇంక్లైన్ కాలనీ, ఏప్రిల్ 05, నినాదం న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ చేతుల మీదుగా తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం 8వ కాలనీ లోని పలు డివిజన్ లలో నిర్వహించడం జరిగింది. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం అందించిన సన్న బియ్యం భోజనాన్ని 18వ డివిజన్ లోని (మహారాజులు) కాలనీ రాజన్నల వారితో కలిసి ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ భోజనం చేశారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మారెల్లి రాజిరెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండేటి రాజేష్, డివిజన్ అధ్యక్షులు మార్క రాజు,డివిజన్ ఇంచార్జ్ దేవనపల్లి చక్రపాణి, డివిజన్ ల కార్పొరేటర్లు శంకర్ నాయక్, సాగంటి శంకర్, ధీరజ్ గౌడ్ , అప్సర్, కుమార్, ఇరికి మహేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలి

### -డివిజన్ కార్యదర్శి అశోక్




**8 ఇంక్లైన్ కాలనీ, ఏప్రిల్ 05, నినాదం న్యూస్:** సిపిఐ (ఎం-ఎల్) న్యూడె మోక్రసీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా పార్టీ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో 8వ కాలని ఐ ఎఫ్ టీ యు కార్యాలయం వద్ద "చత్తీస్ ఘడ్" లో ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలని ఏప్రిల్ 8న హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద జరిగే ప్రజాధర్నాను విజయవంతం చేయాలని "వాల్ పోస్టర్లను" ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా.. లిసిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ మంథని డివిజన్ కార్యదర్శి బి. అశోక్‌లి మాట్లాడుతూ.. ఆపరేషన్ కగార్ పేరిట ఆదివాసి జాతి హననానికి బిజెపి పార్టీ కి చెందిన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎడతెగని విధంగా హత్యాకాండకు తెగబడుతున్నాయని, చత్తీస్గడ్ రాష్ట్రంలో పసి పిల్లల నుండి పండు ముసలి వాళ్ళ వరకు వందలాది మందిని ఎన్కౌంటర్ల పేరిట హత్య గావిస్తున్నారని విమర్శించారు. ఈ హత్యకాండను ప్రత్యేకించి, ఆదాని, అంబానీ లాంటి స్వదేశీ, విదేశీ కార్పొరేట్ కంపెనీలకు అడవులను, అపారమైన కనిజ సంపదను కట్టబెట్టడం కోసం, నక్సలైట్ల ఏరివేత పేరుతో, అమాయక ఆదివాసి గిరిజనులను హతమారుస్తున్నారిని దుయ్యబట్టారు, ఈ విధానాన్ని దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు ప్రజాసంఘాలు, విద్యార్థి, యువత, మేధావులు, ఆలోచనపరులు తీవ్రంగా వ్యతిరేకించి ఖండించాలని, అదేవిధంగా ఈనెల 8న హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే "ప్రజాధర్నా"లో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎమ్-ఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ నాయకురాలు బండ పద్మ, ఎం కాంతయ్య,వీ రాజనర్సు , కుందారపు శారద, ఐ ఎఫ్ టీ యు నాయకులు దుర్గం పోచయ్య, సీ హెచ్ శంకర్, ఎస్ కె రంజాన్,మల్కల లింగయ్య, దుర్గం చంద్రయ్య పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ దేశంలోనే తెలంగాణలో చారిత్రాత్మకం

### -జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్య క్షుడు అంతటి అన్నయ్య గౌడ్



**సుల్తానాబాద్, ఎప్రిల్ 05 (నినాదం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టి న రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ దేశంలో నే తెలం గాణలో చారిత్రాత్మక మని పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ జిల్లా అధ్యక్షుడు అంతటి అన్న య్య గౌడ్ స్పష్టం చేశారు. శనివారం సుల్తానా బాద్ మున్సిపల్ కేంద్రంలోని స్థానిక జవహర్ నగర్ లో ని భారతి,రమేష్, సుగ్లాంపల్లి లోని రేషన్ డీలర్ షాపులలో లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ కార్య క్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయ న మాట్లాడుతూ, మాట ఇచ్చిన ప్రకారం సన్న బి య్యాన్ని సీఎం రేవంత్ రెడ్డి రేషన్ షాపులలో అం దిస్తున్నారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి నెరవేరుస్తుంటే బిఆర్ఎస్ ఓర్వలేకపోతుందనితప్పుడు ప్రచారాలు చేస్తుందని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అన్నింటిని నెర వేరుస్తామని అన్నారు. ఇప్పటికే ఎ న్నికల ముందు ఇచ్చిన హామీలను సీఎం రేవంత్ రెడ్డి నెరవేరుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రా వు,సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, మున్సిప ల్ కమిషనర్ మహమ్మద్ నియాజ్, సీనియర్అసి స్టెంట్లు వినయ్, సుకుమార్,కాంగ్రెస్ శ్రేణులు సా యిరి మహేందర్,దుగ్యాల సంతోష్ రావు, దున్న పోతుల రాజయ్య, అమిరి శెట్టి రాజలింగు తదిత రులు పాల్గొన్నారు.

# మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలి

- ప్రభుత్వ పథకాలను సంపూర్ణంగా వినియోగించుకోవాలి
- ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి ఉత్సవాలు
- కలెక్టర్ కోయ శ్రీ.హర్ష




**పెద్దపల్లి, ఏప్రిల్05(నినాదం న్యూస్):** మహనీయుల ఆశయాలను మనమంతా ముందుకు తీసుకె ళ్లాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష అన్నారు. శనివారం షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బస్టాండ్ సమీపంలో నిర్వహించిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ. హర్ష అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి పాల్గొన్నారు. స్థానిక బస్టాండ్ సమీపంలో గల డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి,సభ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన జగ్జీవన్ రామ్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్,అదనపు కలెక్టర్, ఉన్నత జిల్లా అధికారులు, వివిధ సంఘాల ప్రతినిధులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ. హర్ష మాట్లాడుతూ,ఆయన జీవితంలో అంటరానితనం పరిస్థితుల నుంచి ఉప ప్రధాని పదవి వరకు అనేక అంశాలను చూశారని కలెక్టర్ తెలిపారు. చిన్నత నంలో పాఠశాలలో అంటరానితనం సమస్యతో అనేక బాధలు అనుభవించారని, 29 ఏళ్ళ వయస్సులో శాసన మండలి సభ్యునిగా,1937 లో ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చి బీహార్ అసెంబ్లీకి ఎన్నికయ్యారని తెలిపారు. 1946లో తాత్కాలిక ప్రభుత్వంలో మంత్రిగా పని చేశారని, స్వాతంత్ర్య వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వంలో 30 సంవత్సరాల పాటు వివిధ మంత్రిత్వ శాఖలలో పని చేశారని తెలిపారు. కార్మిక శాఖ మంత్రిగా పని చేసే సమయంలో కనీస వేతనం చట్టం తీసుకొని వచ్చారని,ఆహార సంక్షోభ సమయంలో వ్యవసాయ శాఖ మంత్రిగా బాధ్యత తీసుకొని హరిత విప్లవం తీసుకుని వచ్చారని,రైల్వే శాఖ మంత్రిగా అత్యధిక కిలో మీటర్లు రైల్వే లైన్ వేసారని,1971 లో ఇందిరా గాంధీ నాయకత్వంలో రక్షణ శాఖ మంత్రిగా బంగ్లా దేశ్ ఏర్పాటు లో కీలకపాత్ర పోషించారని అన్నారు. దళితుల అభ్యున్నతి కోసం చిన్నతనం నుంచే ఆయన కృషి చేశారని,అనేక ఒడిదుడుకులలో కూడా తట్టుకొని నిలబడి ఉద్యమాన్ని కొనసాగించారని అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ లాంటి మహనీయుల జీవితాలు నుండి మనమంతా స్ఫూర్తి పొంది మంచి సమాజం రూపోందించే దిశలో ప్రయాణం సాగిం చాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 1946లో తాత్కాలిక ప్రభుత్వంలో మంత్రిగా పని చేశారని, అతి చిన్నవారైనందున బేబీ మినిస్టర్ గా పిలవబడే వారని, రాజకీయాల్లో అత్యుత్తమ పార్లమెంటేరియన్ గా, సుదీర్ఘ కాలం రాజకీయ జీవితాన్ని గడిపిన వ్యక్తి అని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో, రాజకీయ రంగంలో, సామాజిక వేత్త గా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ప్రత్యేక ముద్ర వేశారని అన్నారు. చిన్న వయస్సు నుంచి విద్య పై శ్రద్ధ వహించి ఆ కాలంలో బీఎస్సీ పట్టా సాధించా రని, 30 సంవత్సరాల పాటు వివిధ శాఖల మంత్రి గా కృషి చేసి దేశానికి సేవ చేశారని కొనియాడా రు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ నిరుపేదల ఆకలి తీర్చేందుకు వ్యవసాయ శాఖ మంత్రిగా హరిత విప్లవాన్ని ప్రోత్సహించా రని , అన్ని వర్గాల అభ్యున్నతికి ఆయన కృషి చేశారని తెలిపారు. రాజ్యాంగ సవరణ లో అణగారిన వర్గాలకు న్యాయం చేస్తూ అనేక మార్పులను జగ్జీవన్ రావ్ తీసుకొని వచ్చారని ఆయన తెలిపారు. జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో మనమంతా సమాజానికి సేవ చేస్తూ మంచి పేరు తీసుకుని రావాలని, కాలం, ప్రాణం పోతే మళ్ళీ తిరిగి రావని, వీటిని సద్వినియోగం చేసుకుంటే దారిద్రంలో ఉన్నవారు సైతం ధనవంతులుగా ఆవిర్భవించే అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ స్వరూప,రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్, టి.ఎన్.జి.ఓ. అధ్యక్షులు బోంకూరి శంకర్, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి వినోద్ కుమార్, ఎస్సీ,బీసీ,ఎస్టీ సంఘ,వివిధ సంఘాల నాయకులు,ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు,జిల్లా అధికారులు,ఉద్యోగులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



**సుల్తానాబాద్, ఎప్రిల్ 05 (నినాదం న్యూస్):** ఇటీవల కురిసిన అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని పెద్దపల్లి బిజెపి జిల్లా అ ధ్యక్షుడు కర్రే సంజీవ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నష్ట పరిహారం చెల్లించని యెడల బీజేపీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి ఎమ్మెల్యే ఇల్లు ము ట్టడిస్తామని హెచ్చరించారు. శనివారం పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండల కేంద్రంలో బీజేపీ జిల్లా ఉ పాధ్యక్షులు అమరగాని ప్రదీప్ కుమార్ నివాసం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆ యన మాట్లాడుతూ, రైతు ప్రభుత్వం అని చెప్పు కుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం అకాల వర్షాలతో తీ వ్రంగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డి మాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే రైతులను పరా మర్శించి మొసలి కన్నీరు కార్చి, సాను భూతిచూ పిస్తున్నారని ప్రభుత్వం నుండి ఎకరాకు 50 వేల చొప్పున నష్టపరిహారం అందించి, రైతుల పట్ల త న చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని అన్నారు. రై తులకు అన్యాయం జరిగితే బిజెపి చూస్తూ ఊరు కోదని రైతులకు న్యాయం చేయకపోతే కాంగ్రెస్ ఎ మ్మెల్యేలను గ్రామాల్లో తిరగనివ్వమని రైతులతో కలిసి ఎక్కడికక్కడ అడ్డుకుంటామని హెచ్చరిం చారు. ఏప్రిల్ 6న బిజెపి ఆవిర్భావ దినోత్సవ వే డుకలు, ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి సంద ర్భంగా జిల్లా వ్యాప్తంగా వేడుకలు ఘనంగా నిర్వ హిస్తున్నామని చెప్పారు. రాజ్యాంగ నిర్మాత అంబే ద్కర్ సేవలకు సరైన గుర్తింపు తగిన గౌరవం బిజె పి మాత్రమే కల్పించిందని, పార్లమెంట్ కు పోటీ చేసిన అంబేద్కర్ ని ఓడించిన చరిత్ర కాంగ్రెస్ పా ర్టీదని విమర్శించారు. 2 సీట్లతో మొదలైన బిజెపి ప్రస్థానం నేడు అఖండ విజయాలు నమోదు చే స్తూ దేశాన్ని ఏలుతుందని ప్రపంచంలోనే భారతదే శానికి నరేంద్ర మోడీ నాయకత్వంలో గొప్ప గుర్తిం పు లభించేలా పాలన అందిస్తోందని పేర్కొన్నారు. ఆయన వెంట బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు అమర గాని ప్రదీప్ కుమార్, జిల్లా కార్యదర్శి కంకణాల జ్యోతిబస్,కార్యవర్గ సభ్యులు పెద్దల్ల ఐలయ్య, నాయకులు తీగల అశోక్ గౌడ్, దొడ్ల రాజిరెడ్డి, వే ల్పుల ఓదెలు, గుమ్మడి శ్రీను తదితరులు పాల్గొ న్నారు.

## మహనీయులకు పార్టీలుండవని చాటి చెప్పాం

- దళితుల ఆకలి తీర్చిన మహనీయుడు జగ్జీవన్‌రాం
- మహనీయుల విగ్రహాలను అపహాస్యం చేస్తున్న ఎమ్మెల్యే
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



**మంథని ఏప్రిల్ 5 (నినాదం న్యూస్):** దేశంలో తెలంగాణా రాష్ట్రంలో మహనీయులకు కులాలు మతాలు పార్టీలు ఉండవనేది నియోజకవర్గంలో 2014లో తాను ఎమ్మెల్యే అయిన తర్వాత చేసి చూపించిన చరిత్ర తనకే దక్కిందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. దేశ మాజీ ఉపప్రధాని స్వర్గీయ బాబు జగ్జీవన్‌రాం జయంతిని పురస్కరించుకుని మంథని పట్టణంలోని జగ్జీవన్‌రాం విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్నా దళితుల ఆకలి తీర్చిన మహనీయుడిగా చూసి విగ్రహం ఏర్పాటు చేశామన్నారు. డాక్టర్ బీఆర్ఎస్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని వునికి పుచ్చుకుని రాజ్యాంగాన్ని అనుసరించి దళితుల ఆకలి తీర్చాడని ఆయన గుర్తు చేశారు. అలాగే మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నర్సింహరావు విగ్రహాన్ని సైతం ప్రతిష్టించామని తెలిపారు. అయితే ఈనాటికి మహనీయుల విగ్రహాలను మంథని ఎమ్మెల్యే అపహాస్యం చేస్తున్నాడని, పుట్ట మధు పెట్టించిన విగ్రహాలను ఎవరూ ముట్టుకోవద్దని, తాకద్దని ఆదేశాలిస్తున్నాడని ఆయన ఆరోపించారు. గత ఏడాది ఎన్నికల సమయంలో ఓట్ల కోసం తాము పెట్టిన విగ్రహం వద్దే టెంట్ వేయించి కాంగ్రెస్ పార్టీలోని దళిత బిడ్డలతో గొడవ పెట్టించాడని ఆయన గుర్తు చేశారు. పవిత్రమైన ఓటు తీసుకుని మన కోసం ఒక్క శాతం కూడా ఆలోచన చేయడంలేదన్నారు. కేవలం ఒక పథకం, ఒక అభివృద్ధి పని చేసి వాటిని చూసి బతకమంటున్నారని ఆయన అన్నారు. 1800ఏండ్ల క్రితమే మన చదువుల గురించి ఆలోచన చేసిన మహనీయుడు జ్యోతిరావుపూలే అని, ప్రతి మనిషికి ఓటు హక్కు ఉండాలని, రాజ్యాంగం ద్వారా మనకు ఓటు హక్కు కల్పించిన మహనీయుడు అంబేద్కర్ అని ఆయన వివరించారు. ఇలాంటి మహనీయుల చరిత్రను తెలుసుకోకపోవడం మూలంగానే నేటి వరకు వంగి వంగి దండాలు పెడుతున్నామని ఆయన ఎద్దేవా చేశారు. పార్టీలు, కులాలు, మతాలతో సంబంధం లేదని, మన కోసం తమ జీవితాలు త్యాగం చేసిన మహనీయుల గురించి చర్చ జరుగాలన్నారు. మన ఓట్లతో ఒక్క కుటుంబం బాగుపడుతాందని, 78ఏండ్లుగా మన గురించి ఆలోచన చేయని ఆ కుటుంబం గురించి ఆలోచన చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ మాసం మహనీయుల మాసమని, గత ఏడాది మహనీయుల దీక్ష తీసుకోవడం జరిగిందని, ఈసారి కూడా ఈ నెల 11న మహాత్మా జ్యోతిరావుపూలే జయంతి సందర్భంగా అంబేద్కర్ జయంతి వరకు దీక్ష తీసుకోవడం జరుగుతుందని, బహుజనులు డ్రెస్‌కోడ్‌తో దీక్షలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. మహనీయుల చరిత్రను తెలుపాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని, ముఖ్యంగా బలహీనవర్గాలపై ఉందన్నారు. తనపై ఎన్ని కుట్రలు చేసినా మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వంలో నియోజకవర్గంలో చైతన్యం కోసం, ప్రజాస్వామ్యం కాపాడటం కోసం పోరాటం కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం : ఎమ్మెల్యే





**ధర్మారం మార్చి 5 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ పథకం కార్యక్రమంలో భాగంగా శనివారం రోజున ధర్మారం మండల కేంద్రం మరియు పత్తిపాక, నర్సింగాపూర్ గ్రామ రేషన్ దుకాణాల్లో ఏర్పాటు చేసిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సన్నబియ్యాన్ని పంపిణీ చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ....తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ పథకం కార్యక్రమంలో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందని. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి కీ ధన్యవాదాలు తెలియజేస్తున్నమని,అర్హులైన ప్రతి పేదవారికి కొత్త రేషన్ కార్డులను కూడా త్వరితగతిన అందజేస్తామని,పది సంవత్సరాలు అధికారంలో ఉన్న గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వ పాలకులు అర్హులైన పేద ప్రజలకు రేషన్ కార్డులను పంపిణీ చేయాలన్న ఆలోచన అన్న చేశారా అని,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 500లకు గ్యాస్ సిలిండర్,200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్,మహిళలకు ఉచిత %=ుజ% బస్సు ప్రయాణం వంటి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని,పెద వారికి పంపిణీ చేసే సన్న బియ్యం పంపిణీ విషయంలో అధికారులు ఎక్కడ అలసత్వం పాటించారదని ఈ సందర్భంగా తెలిపారు. అధికారులు మండల తాసిల్దార్ వకీల్, ఆర్ ఐ వరలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ రూపుల నాయక్, వైస్ చైర్మన్ లింగయ్య, పత్తిపాక నర్సింగాపూర్ ఎంపీటీసీ బద్దం అజయ్ పాల్ రెడ్డి, కొత్త నరసింహులు, ఏదుల అంజయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, బద్దం గంగారెడ్డి గంధం మహిపాల్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బద్దం నరసింహారెడ్డి కనకయ్య, భూమేష్ కోల శ్రీనివాస్, రేషన్ డీలర్ల మండల అధ్యక్షుడు తొనికన తిరుపతి గౌడ్ బద్దం మోహన్ రెడ్డి సంజీవరెడ్డి జంబుల రమేష్, నోముల గంగారెడ్డి సౌదా కాంతయ్య, బద్దం ఎల్లారెడ్డి పాల్గొన్నారు.


## లక్ష కిలోమీటర్ల మా భూమి రథయాత్ర పోస్టర్ ఆవిష్కరణ

### -ధర్మ సమాజ్ పార్టీ నాయకులు



**సుల్తానాబాద్,ఎప్రిల్ 05 (నినాదం న్యూస్):** ధర్మ సమాజ్ పార్టీ వ్యవస్థా పక అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహారాజ్ ఆధ్వర్యంలో ఈ నెల 14 అంబేద్కర్ జయంతి సందర్భంగా అదిలాబాద్ జి ల్లా నుండి ప్రారంభమయ్యే లక్ష కిలోమీటర్ల మా భూమి రథయాత్ర కార్యక్రమపోస్టర్ను పార్టీ ఆదే శాల మేరకు రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ మహారాజ్ ఆధ్వర్యం లో స్థానిక విశ్రాంతి భవనంలో ఆవిష్క రించారు. ఈ సందర్భంగా జరిగిన సమీక్ష సమావే శంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ మహారాజ్ మాట్లా డుతూ లక్ష కిలోమీటర్ల రథయాత్ర ప్రారంభ సభ కోసం ఏడవ తేదీన జరగబోయే బైక్ ర్యాలీని విజ యవంతం చేయుట కొరకై పార్టీ నాయకులు కార్య కర్తలు సన్నద్ధం కావాలని శ్రీకాంత్ మహారాజ్ పిలు పునిచ్చారు. అంతేకాకుండా మాభూమి రథయా త్ర కార్యక్రమంలో ధర్మసమాజ్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులుఅధిక సంఖ్యలో పాల్గొ ని విజయవంతం చేయాలని శ్రీకాంత్ మహారాజ్ సూచించారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పా ర్టీ పెద్దపల్లి జిల్లా నాయకులు మాతంగి రేవంత్ మ హారాజ్,కుక్క అవినాష్ మహారాజ్, ఎదుల్ల శంకర్ మహారాజ్, మీకేష్ మహారాజ్, క్యాధాసి రమేష్ మ హారాజ్, ఆరేపల్లి జయకర్ మహారాజ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం



**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 5(నినాదం న్యూస్ ):** నస్పూర్ పట్టణంలో శనివారం భారతదేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ నస్పూర్ పట్టణ అధ్యక్షులు అక్కూరి సుబ్బయ్య ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన స్వాతంత్ర సమరయోధుడు, మాజీ ఉప ప్రధానీ బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. యువత వారిని ఆదర్శంగా తీసుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమం లో పట్టణ కార్యదర్శి మేరుగు పవన్ కుమార్, ఎస్ సి సెల్ అధ్యక్షులు గరిసే రామస్వామి, మాజీ కౌన్సిలర్ వంగ తిరుపతి, మాజీ ఎంపీటీసీ మేడం తిరుపతి,సీనియర్ నాయకులు ఆకునూరి సంపత్,పి. జనార్దన్, వడ్లకొండ రవి గౌడ్,వీర్ల తిరుమల్ రావు,సాగి ఉపేందర్ రావు,పెద్దపల్లి రామన్న,సుధాకరన్న, మాల్గోజు తిరుపతి పాల్గొన్నారు.

## జగ్జీవన్ రామ్ జయంతి

**సుల్తానాబాద్, ఎప్రిల్ 05 (నినాదం న్యూస్):** జగ్జీవన్ రామ్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటు పడాలని అంబేద్కర్ జయంతి ఉత్సవ క మిటీ అధ్యక్షులు కల్వల శ్రీనివాస్, ప్రధాన కార్య దర్శి న్యాతరి శ్రీనివాస్, ముఖ్య సలహాదారులు న్యాతరి ప్రభాకర్, సంకనపల్లి లక్ష్మణ్, తిప్పారపు దయాకర్, అన్నారు. శనివారం బాబు జగ్జీవన్ రా మ్ 118 వ జయంతోత్సవ కార్యక్రమం స్థానిక అం బేద్కర్ విగ్రహం వద్ద జగజీవన్రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బా బు జగజీవ న్ రామ్ భారత ప్రధానిగా రక్షణ శాఖ మంత్రిగా పనిచేసే సాహసోపేత నిర్ణయాలు తీసు కున్న ఘనత దక్కిందన్నారు. అంతేకాకుండా అం బేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని అమలు చేయడం లో అస్పృశ్యతను రూపుమాపడం లో అట్టడుగు వర్గాలు రాజకీయ రంగంలో అభివృద్ధి చెందేందు కు కృషి చేశారని వారు కొనియాడారు.

# పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

- అమాయక రైతులని అలసత్వం వహించొద్దు
- జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యుడు హుస్సేన్ నాయక్



ములుగు ప్రతినిధి, (నినాదం): పలు రకాల కంపెనీల మొక్కజొన్న విత్తనాలు వేసి నష్టపోయిన గిరిజన రైతులకు తక్షణమే నష్టపరిహారం చెల్లించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ అన్నారు. నకిలీ విత్తనాలు పంపిణీ చేసిన కంపెనీలపై రానున్న రోజులలో కేసులు వేస్తామని ఆయన హెచ్చరించారు. శనివారం ఆయన వెంకటాపురం మండలంలో మొక్కజొన్న పంట వేసి నష్టపోయిన రైతులను పరామర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్, ఐటీడీఏ పిఓ చిత్ర మిశ్రా, డీఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్లతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమాయక గిరిజనులను ఆసరుగా చేసుకొని కొన్ని కంపెనీల యజమానులు నకిలీ విత్తనాలు సరఫరా చేసి అన్ని విధాలుగా నష్టం చేశారని, విత్తనాలను పంపిణీ చేసిన కంపెనీ యాజమాన్యాలు నకిలీ విత్తనాలను పంపిణీ చేసింది వాస్తవమేనని ఒప్పుకొని నేటి వరకు నష్టపరిహారం చెల్లించుకపోవడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. గత కొద్ది రోజుల క్రితం పంట నష్టపోయిన రైతుల వివరాలు సేకరించిన అధికారులు ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకున్నారని, ఆదివాసి గిరిజనులు నష్టపోతున్న క్రమంలో జిల్లా యంత్రాంగం ఏ చర్యలు తీసుకుందని ప్రశ్నించారు. ఇప్పటికైనా జిల్లా వ్యాప్తంగా నష్టపోయిన రైతులను వివరాలను సేకరించి తక్షణమే నష్టపరియం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నామమాత్రంగా నష్టపరిహారం చెల్లించకుండా పూర్తిస్థాయిలో నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కలెక్టర్ దివాకర్ టిఎస్ మాట్లాడుతూ వెంకటాపురం మండలంలో మొక్కజొన్న పంట వేసి నష్టపోయిన రైతుల వివరాలను సేకరించడం జరిగిందని, విత్తనాలను పంపిణీ చేసిన కంపెనీ యజమానియాలతో పలు దఫాలుగా చర్చలు జరిపి నష్టపరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. పంట నష్టపోయిన రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని పూర్తిస్థాయిలో నష్ట పరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, ఎమ్మార్వో లక్ష్మీ రాజనర్సు , జిల్లా సివిల్ సప్లై అధికారి ఫైజల్ హుస్సేన్, విద్యుత్ శాఖ అధికారి నాగేశ్వరరావు, వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్, రైతులు, ఆయా సంబందిత అధికారులు పాల్గొన్నారు.




# హిందూ బంధువులందరికీ శ్రీరామ నవమి శుభాకాంక్షలు

- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



కరీంనగర్, ఏప్రిల్ 5(నినాదం న్యూస్) : శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కరీంనగర్ పార్లమెంట్ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. మహౌత్సవ పర్వదినమైన శ్రీరామ నవమిని ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని కోరారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాజ్యపాలన చేసిన శ్రీరాముడు ఆదర్శ పరిపాలకుడని పేర్కొన్నారు. ధర్మబద్ధ పాలనను కొనసాగించడమే కాకుండా కష్టనష్టాలు ఎదురైనా మనసావాచా జీవిత పర్యంతం ధర్మాన్ని ఆచరించి భావితరాలకు తన జీవితాన్ని ఆదర్శప్రాయం చేసిన దైవ స్వరూపుడు శ్రీరాముడు అని కొనియాడారు. సీతారామచంద్రస్వామి ఆశీస్సులతో ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్రమోదీ భారతదేశంలో సుస్థిర పాలనను కొనసాగిస్తూ ప్రపంచ ఆర్థిక ప్రగతిలో అగ్రస్థానానికి తీసుకెళ్లేందుకు, అవినీతిరహిత పాలనను కొనసాగించేందుకు అహర్నిశలు క్రుషి చేస్తున్నారని తెలిపారు. అయోధ్య రామ మందిర నిర్మాణం కోట్లాది ప్రజల ఆరాధ్యదైవమని, అందులో భాగంగా భవ్యమైన దివ్యమైన రామ మందిరాన్ని నిర్మించిన ఆకాంక్షలను నెరవేర్చిన ఘనత కూడా నరేంద్రమోదీ ప్రభుత్వానిదేనన్నారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



వరంగల్ బ్యూరో (నినాదం న్యూస్) : ప్రజా ప్రభుత్వంలో ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఎన్నికల ముందు పశ్చిమ నియోజకవర్గంలోని ప్రతి డివిజన్లో పాదయాత్ర చేపట్టి చేపట్టి ప్రజల సమస్యలు తెలుకోవడం జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక డివిజన్ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇయ్యడం జరిగింది. అందులో భాగంగానే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పశ్చిమ నియోజకవర్గ సమస్యలు పరిష్కరిస్తూ వస్తున్నాని తెలిపారు. శనివారం పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి చేసేందుకు 31వ డివిజన్ 49వ డివిజన్ లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేపట్టారు.అనంతరం కాలనీ వాసులు ఎమ్మెల్యే నాయిని కి పులా బొకే అందించి శాలువా తో సత్కరించారు.

**31వ డివిజన్లో సీసీ రోడ్డు, డ్రైనేజిలకు శంకుస్థాపన**

హన్మకొండ 31 వ డివిజన్ లో స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజు ఆధ్వర్యంలో వాసవి కాలని, దుర్గాదేవి కాలని, ప్రశాంత్ కాలనీలో 1 కోటి 20 లక్షల రూపాయలతో సిసి రోడ్డు, డ్రైనేజ్లకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి శంకుస్థాపన శిలాఫలకాన్ని ప్రారంభించారు.

**49వ డివిజన్లో 50 లక్షలతో సీసీ రోడ్ల కు శంకుస్థాపన**

హన్మకొండ సుబేదారి లోని విడో కాలనిలో 49వ డివిజన్ కార్పొరేటర్ ఆధ్వర్యంలో ఏనుగుల మనసా రాం ప్రసాద్ 50 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వమని చెప్పిన ప్రతి హామీ అమలు చేసే తీరుతామని అన్నారు. డివిజన్ లోని ప్రతి వార్డులో రోడ్ల నిర్మాణం, సైడ్ డ్రైన్ నిర్మాణం చేపడుతామని అన్నారు. అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వామ్యులు కావాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన పనులను నిర్ణీత సమయంలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలనీ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమం సమపలలో సాగుతుందని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందు వెళ్తుందని నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మామిండ్ల రాజు, మాజీ కార్పొరేటర్ వేల్పుల మోహన్ రావు, డివిజన్ అధ్యక్షుడు అన్నేశ్వరపు సురేందర్, కాలని వాసులు పాల్గొన్నారు.

# బడిబాట కరపత్రం ఆవిష్కరించిన జిల్లా విద్యాధికారి



మల్లాపూర్, ఏప్రిల్5 (నినాదం న్యూస్): ప్రాథమిక పాఠశాల రేగుంట ప్రధానోపాధ్యాయులు రూపొందించిన ముందస్తు బడిబాట కరపత్రాన్ని జిల్లా విద్యాధికారి రాము నాయక్ శనివారం ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థుల సంఖ్యను పెంచే ఉద్దేశంతో రేగుంట పాఠశాలకు చెందిన కరపత్రాన్ని తయారు చేయడం చాలా అభినందనీయమని అన్నారు. విద్యార్థుల సంఖ్యను పెంచి పాఠశాల అభివృద్ధికి, పిల్లల విద్యాభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి మల్లాపూర్ మండల విద్యాధికారి దామోదర్ రెడ్డి, మాజీ మండల విద్యాధికారి గంగాధర్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు భోగ రమేష్, రేగుంట పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి. శంకర్ బాబు, జిల్లా వివిధ సంఘాల నాయకులు, ఆనందరావు, రాంచందర్, అమర్నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

NINADAM CINEMA

# కూలీ వర్సెస్ వార్-2




ఆ రెండు బిగ్ సినిమాలకు మధ్య తీవ్ర పోటీ ఆగస్టులో రజనీ, ఎన్టీఆర్ సినిమాలు రిలీజ్ తలైవా రజనీకాంత్ ప్రస్తుతం లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో 'కూలీ' అనే చిత్రంలో నటిస్తున్న విషయం తెలిసిందే. సన్పిక్చర్స్ బ్యానర్పై కళానిధిమారన్ ఈ సినిమాను భారీ బడ్జెట్తో నిర్మిస్తుండగా.. తలైవ కెరీర్లో ఇది 171వ సినిమా ఇది. సౌత్ ఇండియన్ మ్యూజిక్ సెన్సేషన్ అనిరుధ్ ఈ చిత్రానికి సంగీతం అందించనున్నారు. అగ్ర నటులు నాగార్జున, ఉపేంద్ర, సత్యరాజ్, చౌబిన్ సాహీర్, శృతి హాసన్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. తమిళ చిత్రసీమలో ఉన్న టాప్ దర్శకుల్లో ఒకరైన లోకేష్ కనగరాజ్తో రజనీకాంత్ జోడీ కదుతుండడంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం నుంచి మేకర్స్ విడుదల తేదీని ప్రకటించారు. ఈ సినిమాను ఇండిపెండెన్స్ కానుకగా ఆగష్టు 14న విడుదల చేయబోతున్నట్లు ప్రకటించారు మేకర్స్. అయితే ఇదే రోజున బాలీవుడ్ నుంచి మరో అగ్ర సినిమా రాబోతుంది. హృతిక్ రోషన్, ఎన్టీఆర్ హీరోలుగా నటిస్తున్న చిత్రం వార్ 2. ఈ సినిమాకు అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తుండగా.. ఆదిత్య చోప్రా నిర్మిస్తున్నాడు. అయితే ఈ మూవీ కూడా ఆగష్టు 14నే విడుదల కాబోతుంది. రెండు పాన్ ఇండియా సినిమాలు అలాగే భారీ అంచనాలు కూడా ఈ రెండు సినిమాలకు ఉండడంతో బాక్సాఫీస్ వద్ద క్లాష్ అయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. కూలీ గ్యాంగ్స్టర్ బ్యాక్డ్రాప్లో రాబోతుండగా.. వార్ 2 దేశభక్తి నేపథ్యంలో రాబోతుంది.


# వాల్తేరు వీరయ్యతో పుష్పరాజ్

## - ఎడిట్ వీడియో మెగా ఫ్యామిలీకి కిక్




ఒకప్పుడు మెగా ఫ్యామిలీలో అల్లు ఫ్యామిలీ ఇమిడి ఉండేది. కాని ఇప్పుడు రెండు ఫ్యామిలీలు వేరు వేరు అని, అల్లు అర్జున్ మెగా హీరోగా కాకుండా అల్లు హీరోగానే చెప్పుకుంటున్నాడని ప్రచారాలు జరుగుతున్నాయి. గత కొద్ది రోజులుగా అల్లు వర్సెస్ మెగా రచ్చ గురించి నెట్టింట జోరుగా చర్చ నడుస్తూ ఉంది. ఏ చిన్న ఛాన్స్ దొరికిన సోషల్ మీడియాలో వీరిద్దరి మధ్య విబేధాలు వచ్చాయని దానికి సాక్షం ఫలానా అంటూ ఏవో ఫొటోలు, వీడియోలు చూపిస్తూ ఉంటారు. అయితే తాజాగా నెట్టింట చక్కర్లు కొడుతున్న వీడియో అటు కొణిదెల, ఇటు అల్లు ఫ్యాన్స్కి మాంచి కిక్ ఇస్తుంది. మెగాస్టార్ రీఎంట్రీ తర్వాత బిగ్గెస్ట్ హిట్గా నిలిచిన చిత్రం 'వాల్తేరు వీరయ్య'. బాబీ కొల్లి దర్శకత్వం వహించిన ఈ చిత్రం 2023 సంక్రాంతికి వచ్చింది. ప్రపంచ వ్యాప్తంగా రూ.200 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేయడంతో పాటు ఫ్యాన్స్ని ఎంతగానో అలరించింది. మరోవైపు అల్లు అర్జున్ పుష్ప, పుష్ప2 చిత్రాలతో తన క్రేజ్ని మరింత పెంచుకున్నాడు. బన్నీ క్రేజ్ ఇప్పుడు గ్లోబల్ స్థాయికి చేరింది. అయితే ఓ నెటిజన్ ఇప్పుడు వాల్తేరు వీరయ్య, పుష్ప రాజ్ పాత్రలను కలిపి క్రాస్ ఓవర్ వీడియో మాదిరిగా ఎడిట్ చేసాడు. ఈ వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతుంది. 'వాల్తేరు వీరయ్య', 'పుష్ప 2' సినిమాలలోని కొన్ని ఇంట్రెస్టింగ్ సీన్స్ తో ఈ వీడియో రూపొందించారు. 'పుష్ప 2' ఇంట్రడక్షన్ సన్నివేశంలో జపాన్ హార్బర్ లో అల్లు అర్జున్ ను వేలాడదీస్తారు. అక్కడికి వచ్చిన చిరంజీవి "వాల్తేరు వీరయ్యని నేనే.. మీరు వెతుకుతున్న గ్యాంగ్ లీడర్ ని నేనే.. మీ కథలోకి నేను రాలేదు. నా కథలోకే మీరందరూ వచ్చారు. నేను ఇక్కడికి అడుగెట్టిందే వీడి కోసం" అని డైలాగ్ చెబుతారు. సీఎం అవ్వడానికి 100 కోట్ల దాకా ఖర్చు అవుతుందని బన్నీతో రావు రమేష్ చెప్పే సన్నివేశం లోకి చిరు వచ్చినట్టుగా క్రియేట్ చేశారు. ఫోటో తీయమని అల్లు అర్జున్ అంటే.. చిరంజీవి కళ్లద్దాలు పెట్టుకోవడం బాగా సింక్ అయింది.ఇక పుష్ప-2 ఇంటర్వెల్ సీన్ లో షెకావత్ కి పుష్పరాజ్ సారీ చెప్పడానికి రెడీ అవుతుండగా.. మధ్యలోకి వచ్చిన వీరయ్య తెలుగులో నాకు నచ్చని పదం అంటూ డైలాగ్ చెబుతాడు. ఇలా సరదాగా వాల్తేరు వీరయ్య, పుష్ప రాజ్ పాత్రలతో ఎడిట్ చేసిన వీడియో ఫ్యాన్స్ని ఎంతగానో అలరిస్తుంది.

# వెకేషన్లో ఎంజాయ్ చేస్తున్న నేషనల్ క్రష్



అందాల ముద్దుగుమ్మ రష్మిక గురించి ఎంత చెప్పినా తక్కువే. ఛలో సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన ఈ బ్యూటీ తర్వాత వరస సినిమాలతో ఫుల్ బిజీ అయిపోయింది. గీతా గోవిందం సినిమాతో మంచి క్రేజ్ సంపాదించుకొని, వరసగా స్టార్ హీరోల సినిమాల్లో ఛాన్స్ కొట్టేసింది. ముఖ్యంగా పుష్ప సినిమాతో పాన్ ఇండియా లెవల్?లో మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. దీంతో ఈ అమ్మడుకు విపరీతంగా ఫ్యాన్ ఫాలోయింగ్ పెరిగిపోయింది. పుష్ప, పుష్ప 2, యానిమల్, ఛావా ఇలా ఈ అమ్మడు చేసిన సినిమాలన్నీ బ్లాక్ బస్టర్ హిట్స్ అవ్వడంతో లక్కీ హీరోయిన్ మారిపోయింది. కానీ రీసెంట్?గా విడుదలైన సికిందర్ మూవీ ఫ్లాప్ కావడంతో ఈ ముద్దుగుమ్మ కెరీర్?కు కాస్త బ్రేక్ పడినట్లు తెలుస్తోంది. ఇక కాస్త ఫ్రీ టైమ్ దొరకడంతో ఈ ముద్దుగుమ్మ వెకేషన్ కు వెళ్లి ఏంజాయ్ చేస్తుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. ఇందులో రష్మిక చాలా క్యూట్ గా కనిపిస్తుంది. ఇక నేడు ఈ బ్యూటీ పుట్టిన రోజు కావడంతో పలువురు సెలబ్రిటీలు ఈ ముద్దుగుమ్మకు బర్త్ డే విషెస్ తెలుపుతున్నారు.

# ఎన్టీఆర్ అంటే నాకు ఎంతో ఇష్టం : హృతిక్రోషన్



యంగ్ రెబల్ స్టార్ ఎన్టీఆర్ ఇటీవలే దేవర సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న సంగతి తెలిసిందే. డైరెక్టర్ కొరటాల శివ దర్శకత్వం వహించిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు రాబట్టింది. ఇందులో తారక్ సరసన బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ కథానాయికగా నటించింది. ఈ సినిమా తర్వాత తారక్ ప్రస్తుతం వార్ 2 చిత్రంలో నటిస్తున్నారు. డైరెక్టర్ అయాన్ ముఖర్జీ తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో ఎన్టీఆర్ తోపాటు బీటౌన్ హీరో హృతిక్ రోషన్ సైతం ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. కొన్ని నెలలుగా ఈ మూవీ షూటింగ్ వేగంగా జరుగుతుంది. ఇందులో తారక్ రా ఏజెంట్ పాత్రలో కనిపించనున్నారని టాక్. ఈ మూవీ అప్డేట్స్ కోసం తారక్ ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో ఎన్టీఆర్ గురించి బాలీవుడ్ స్టార్ హృతిక్ రోషన్ ఆసక్తికర కామెంట్స్ చేశారు. తాజాగా ఓ ఈవెంట్లో పాల్గొన్న హృతిక్ రోషన్ వార్ 2 సినిమా విషయాలను పంచుకున్నారు.

# అభిమానులకు గుడ్న్యూస్ చెప్పిన ఎన్టీఆర్



యంగ్ టైగర్ ఎన్టీఆర్ తాజాగా 'మ్యాడ్ స్క్వేర్' మూవీ సక్సెస్ మీట్ కు గెస్ట్ గా హాజరైన విషయం తెలిసిందే. ఈవెంట్లో ఎన్టీఆర్ చాలా హుషారుగా మాట్లాడారు. దేవర హిట్ చేసినందుకు కూడా కృతజ్ఞతలు తెలిపారు. దేవర మూవీని మీ భుజాలపై మోసి, ఆదరించినందుకు ప్రేక్షకులకు కృతజ్ఞతలు. మీకోసం నేను ఎప్పటికీ కష్టపడతాను అని అన్నారు. అలానే తన అప్ కమింగ్ చిత్రాలపై క్రేజీ అప్డేట్ ఇచ్చారు. ఇన్ని రోజులు ఎన్టీఆర్ లైనప్కి సంబంధించి అభిమానులలో అనేక డౌట్స్ ఉండగా, ఇప్పుడు వాటిపై ఆయన చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో ఫుల్ వైరల్ అయ్యాయి. మ్యాడ్ స్క్వేర్ మూవీ టీమ్ అందరి గురించి తొలుత మాట్లాడిన తారక్.. ఆ తర్వాత సెక్యూరిటీ రీజన్స్ వల్ల దేవర మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్ రద్దు అవ్వగా.. ఆ తర్వాత విజయోత్సవ వేడుక జరపాలన్నా కూడా కుదరలేదు అని అన్నారు. ఇక దేవర సీక్వెల్ గురించి మాట్లాడుతూ.. దేవర సీక్వెల్ క్యాన్సిల్ అయిందని అప్పట్లో టాక్ వచ్చింది. కాని కచ్చితంగా సీక్వెల్ ఉంటుందని తారక్ తెలిపారు. దేవర-2 లేదని అనుకున్న వారందరికీ చెబుతున్నా.. కచ్చితంగా సీక్వెల్ ఉంటుంది. ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ఓ మూవీ చేయాల్సి ఉన్న నేపథ్యంలో దేవర 2కి కాస్త గ్యాప్ ఇచ్చామని అన్నారు. అంటే కొరటాల శివతో దేవర-2, ప్రశాంత్ నీల్ తో ఒక సినిమా.. మొత్తం రెండు చేస్తున్నట్లు క్లారిటీ ఇచ్చారు.

# పృథ్వీరాజ్ సుకుమార్కు షాక్

## - నోటీసులు జారీచేసిన ఆదాయపు పన్ను శాఖ



ఎల్ 2 ఎంపురాన్ సినిమా పై వివాదం నడుస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే సీనియర్ హీరో మోహన్ లాల్ ఈ కాంట్రావర్సీపై క్షమాపణలు చెప్పారు. అలాగే నటుడు పృథ్వీరాజ్ సుకుమార్ తల్లి మల్లికా సుకుమారన్ సైతం ఈ విషయంపై రియాక్ట్ అయ్యారు. తాజాగా పృథ్వీరాజ్ కు ఆదాయపు పన్ను శాఖ నోటీసు జారీ చేసింది. మూడు చిత్రాలలో నటుడి పారితోషికం గురించి సమాచారం కోరుతూ ఆదాయపు పన్ను శాఖ నోటీసులు పంపించినట్లు తెలుస్తోంది. కడువ, జనగణమన, గోల్డ్ చిత్రాల పారితోషికానికి సంబంధించిన సమాచారం అందించాలని ఆ నోటీసులు పేర్కొంది. ఈ చిత్రాలకు నటుడు ఎటువంటి పారితోషికం తీసుకోలేదు. అయితే సహ నిర్మాతగా దాదాపు 40 కోట్లు సంపాదించాడని సమాచారం. ఈ పేరుతో వచ్చిన డబ్బుపై ఆదాయపు పన్ను శాఖ స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేసింది. ఇది సహజమైన ప్రక్రియ అని ఆదాయపు పన్ను శాఖ వివరించింది. గత నెల 29న పృథ్వీరాజ్ కు ఇమెయిల్ ద్వారా నోటీసు అందింది. ఈ నెల 29వ తేదీలోపు నోటీసుకు వివరణ ఇవ్వాలని వారికి తెలిపింది. ఇదిలా ఉండగా, ప్రముఖ పారిశ్రామికవేత్త గోకులం గోపాలన్ చెన్నై కార్యాలయం, నీలంకర నివాసంపై ఈడీ నిన్న దాడులు నిర్వహించింది. ఐదు ప్రదేశాలలో ఈ తనిఖీలు జరిగాయి.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741